<u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.17-05-2022 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, | సెక్రటరీ i/c,
విజయవాడ, తేది. 09-05-2022. | విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1- ది.19-02-2022 శనివారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను మరియు ది.19-03-2022 శనివారం నాడు జరిగిన సర్వ సభ్య ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానమును ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ మరియు 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు 46 యం.యల్.డి ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ గుణదల మరియు సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (సింగ్ నగర్ మరియు రామలింగేశ్వర నగర్) మరియు స్విమ్మింగ్ పూల్స్ (గాంధీ నగర్, కె.యల్. రావు నగర్ మరియు గురునానక్ కాలని) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతి నిత్యము అవసరమైయున్నది. ఒక సంవత్సర కాల నిర్వహణకు షుమారు 365 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమై యున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.72,58,000/- లు అవసరమైయున్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్న 365 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.72,58,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2022-23 జనరల్ బడ్జెట్ నందు చేపట్టుటకు కౌన్సిల్ వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ6-104933/2022)

4/4- విజయవాడ నగరపాలక సంస్థ హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ వాహనములు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, MoEF & CC నిధుల నుండి కొనుగోలు చేయుట జరిగినది. హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్&నిర్వహణ కొరకు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిదుల నుండి టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్ట్ కాలం ముగియుచున్నది. హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ వాహనములు ఉపయోగించి హైవే రోడ్, ప్రధాన రహదారులు మరియు చుట్టుపక్కల రహదారులను శుభ్రపరుచుట జరుగుచున్నది. శుభ్రమైన, చక్కని రహదారులను నిర్వహించడం కొరకు స్వీపింగ్ మెషీన్లు వాహనములు అవసరమున్నందున అధికారులు హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్&నిర్వహణ కొరకు టెండర్లు పిలువ వలసినదిగా ఆదేశాలు ఇచ్చినారు.

ఇందుమూలముగా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 5 నెలలు కాలానికి హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్&నిర్వహణ కొరకు మునుపటి, కుదుర్చుకున్న ఒప్పందంలో ఉన్న రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము |
|---|---|---|
| 1 | డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (కందెనలు, బ్రష్లు మొదలైనవి) డీజిల్, ఫిల్టర్స్, సక్షన్ హోస్ లతో సహా హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్&నిర్వహణ మరియు షిఫ్ట్ ప్రాతిపదికన సంబంధిత అధికారులు నిర్దేశించినట్లు ప్రతి షిఫ్ట్ కు = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం ఒక నెలకు పని దినములు 26 రోజులు / షిఫ్ట్లు మరియు 4 రోజులు వాహన నిర్వాహణ మరియు సర్వీసింగ్ కొరకు కేటాయించవలెను. డిపార్టుమెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను. పని రోజులు / షిఫ్ట్లు ప్రాతిపదికన మాత్రమే చెల్లింపు ఇవ్వబడుతుంది.<br>3వాహనాలు x 12 నెలలు x 26 రోజులు / షిఫ్ట్లు= 936 పని రోజులు / షిఫ్ట్ లు<br>936 పని రోజులు / షిఫ్ట్ లు x రూ.11,500.00 ఒక రోజు / షిఫ్ట్ కు = రూ.1,07,64,000/-<br>సేకరించిన దుమ్ముప్రదేశానికి వేసేపార చెత్తను/VMC అధికారులు నిర్దేశించిన విధంగా సమీపంలో పారవేయవలెను.<br>డిపార్టుమెంటల్ అధికారుల సమక్షంలో క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు బ్రష్లను మార్చడం, GPS సరిగ్గా నిర్వహించబడాలి మరియు ప్రతి షిఫ్టుకు కనీసం 40 కిలోమీటర్లు స్వీప్ చేయాలి. | **1,07,64,000.00** |
| | మొత్తము | **1,07,64,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 3 సెం.లు హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాలను 12 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.1,07,64,000/-పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ-ప్రొక్యూర్ మెంట్ పద్ధతిపై టెండర్లను పిలుచుటకు కౌన్సిల్ వారి ముందస్తు అనుమతిని కోరుతూ తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.V1-107708/2022)

5/5- స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ద్వారా స్వీపింగ్ మెషీన్లు వాహనాలను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించి సరఫరా చేశారు. స్వీపింగ్ యంత్రాలను ఉపయోగించి ప్రధాన రహదారులు మరియు చుట్టుపక్కల రహదారులను శుభ్రపరుచుట జరుగుచున్నది. స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్ట్ కాలం ఈ నెల అనగా మార్చి-2022కు ముగిసినది. నగరపాలక సంస్థ లోని సర్కిల్ - I, II & III ప్రాంతాలలో మరియు బందర్ రోడ్, ఏలూరు రోడ్లలో శుభ్రమైన, చక్కని రహదారులను నిర్వహించడం కొరకు స్వీపింగ్ మెషీన్ల వాహనములు అవసరమున్నందున అధికారులు స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలువవలసినదిగా ఆదేశాలు ఇచ్చినారు.

ఇందుమూలముగా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 12 నెలల కాలానికి 6 సెం. ల మినీ స్వీపింగ్ మెషీన్లు మరియు 2 సెం. ల రైడ్ ఆన్ టైపు స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు మునుపటి, కుదుర్చుకున్న ఒప్పందంలో ఉన్న రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము |
|---|---|---|
| 1 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (కందెనలు, బ్రష్లు మరియు ధూళి వడపోతలు మొదలైనవి) సహా హాప్పర్ 1 క్యూబిక్ సామర్థ్యం కలిగిన హెవీ డ్యూటీ కాంపాక్ట్ మినీ రోడ్ స్వీపింగ్ మెషీన్ యొక్క ఆపరేషన్ & నిర్వహణ (ఇటలీకి చెందిన డ్యూలేవో కంపెనీ).<br><br>ఎ) స్వీపింగ్ చేయవలసిన గంటలు: (ప్రతి షిఫ్ట్ = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం).<br><br>బి) డిపార్టుమెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను.<br><br>సి) అవసరమైతే యంత్రం 8 గంటలు మరియు సెలవులు కూడా పని చేయాలి.<br><br>డి) పని గంటల ప్రాతిపదికన మాత్రమే ఆపరేషన్&నిర్వహణ రుసుము చెల్లింపు ఇవ్వబడుతుంది.<br><br>ఇ) డిపార్టుమెంటల్ అధికారుల సమక్షములో ప్రతి 15 రోజులకు క్రమం తప్పకుండా బ్రష్లు మార్చవలెను.<br><br>ఎఫ్) GPS నిర్వహించబడాలి మరియు యంత్రాన్ని ప్రతి షిఫ్ట్ కు కనీసం 50 కి.మీ ఊడ్చవలెను.<br><br>6 వాహనాలు x 8గంటలు రోజుకు x 26రోజులు x 12 నెలలు x రూ.730/- లు ఒక గంటకు = రూ.1,09,32,480/- | 1,09,32,480.00 |
| 2 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (లూబ్రికేంట్స్, బ్రష్, ధూళి వడపోతలు మొదలైనవి) సహా హాప్పర్ రైడ్-ఆన్ టైప్ రోడ్ స్వీపింగ్ యంత్రాల ఆపరేషన్ & నిర్వహణ. (టి.పి.ఎస్. కంపెని)<br><br>ఎ) స్వీపింగ్ చేయవలసిన గంటలు: (ప్రతి షిఫ్ట్ = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం).<br><br>బి) డిపార్టుమెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను.<br><br>సి) అవసరమైతే యంత్రం 8 గంటలు తరువాత మరియు సెలవులలో కూడా పని చేయాలి.<br><br>d) పని గంటల ప్రాతిపదికన మాత్రమే ఆపరేషన్&నిర్వహణ రుసుము చెల్లింపు ఇవ్వబడుతుంది.<br><br>ఇ) డిపార్టుమెంటల్ అధికారుల సమక్షములో ప్రతి 15 రోజులకు క్రమం | 36,94,080.00 |

| | | |
|---|---|---|
| | తప్పకుండా బ్రష్‌లు మార్చవలెను.<br><br>ఎఫ్) GPS నిర్వహించబడాలి మరియు యంత్రాన్ని ప్రతి షిఫ్ట్ కు కనీసం 50 కి.మీ ఊడ్చవలెను.<br><br>సంబంధిత అధికారులు నిర్దేశించిన విధంగా స్వీపింగ్ మెషిన్ ద్వారా ధూళి / చెత్త సేకరణను నగరపాలక సంస్థ పరిధిలో నిర్దేశించిన పాయింట్‌లో పారవేయవలెను.<br><br>2 వాహనాలు x 8 గంటలు రోజుకు x 26 రోజులు x 12 నెలలు x రూ.740/- లు ఒక గంటకు = రూ.36,94,080.00. | |
| | మొత్తము | **1,46,26,560.00** |
| | **Or say** | **1,46,30,000.00** |

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో Circle-I, II & III ప్రాంతాలలో 6 నెం. ల మినీ స్వీపింగ్ మెషీన్లు మరియు 2 నెం. ల రైడ్ ఆన్ టైపు స్వీపింగ్ మెషీన్ వాహనాలను 12 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.1,46,30,000.00 పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ-ప్రొక్యుర్ మెంట్ పద్ధతిపై టెండర్లను పిలుచుటకు అనుమతిని కోరుతూ తయారు చేసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందస్తు ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.V1-106698/2022)

6/6- జక్కంపూడి హౌసింగ్ కాలనీ నిర్వహణ విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో నిర్వహించుట జరుగుచున్నది. వేసవి కాలం దృష్ట్యా ప్రస్తుతం వున్న 5HP బోర్ వెల్ సబ్ మెర్సిబుల్ పంప్ సెట్స్ ద్వారా చేయు నీటి సరఫరా సరిపోవటం లేదు మరియు అవి 10 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయుట జరిగినది. ఈ సమస్యకు తగు చర్యల నిమిత్తము జక్కంపూడి హౌసింగ్ కాలనీ నందు క్రొత్తగా 2 నెం.లు 200 యం.యం. డయా బోర్ వెల్ ను 5HP బోర్ వెల్ సబ్ మెర్సిబుల్ పంప్ సెట్స్ ను ఏర్పాటు చేయుట మరియు HDPE పైప్ మరియు వాటి విడిభాగాలతో నీటి సరఫరాను మెరుగుపరచుట అవసరమైయున్నది.

సదరు పనికి అనగా జక్కంపూడి హౌసింగ్ కాలనీ నందు క్రొత్తగా 2 నెం.లు 200 యం.యం. డయా బోర్ వెల్ ను 5HP బోర్ వెల్ సబ్ మెర్సిబుల్ పంప్ సెట్స్, HDPE పైప్ మరియు వాటి విడిభాగాలతో నీటి సరఫరాను మెరుగుపరచుట నిమిత్తము తయారుచేసిన అంచనా మొత్తము రూ.9.85 లక్షలు అవసరమైయున్నది.

కావున సదరు పనికి తయారు చేసిన అంచనా మొత్తము రూ.9.85 లక్షలు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చును 2022-23 విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నందు చేపట్టుటకు కౌన్సిల్ వారిని ఆమోదము కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది మరియు సదరు పని అత్యవసరముగా చేయవలెను కావున కౌన్సిల్ వారి అమోదమునకు లోబడి టెండర్లు పిలుచుటకు తీసుకొన్న చర్యను ర్యాటిపై చేయవలసినదిగా కోరడమైనది.
(ఆర్.సి. ఇ6-102782/2022)

**<u>శ్రీ మండేపూడి ఛటర్జీ , 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

7/7- 37వ డివిజన్ నందు పూజారి వారి వీధి, రెవెన్యూ వార్డు నెం.39 D.No: 11-47/1-9A, 11-47-40 Block No.39, Assessment No.1073166018, 1073026038, 1073213004, old Asst.No.420027, 62956, 1120053 నందు శ్రీ రామ్ దేవ్ బాబా సేవా మందిర ఆధ్వర్యంలో గుడి కట్టుకుని ఉన్నారు. దానిలో భజనలు, హొమాలు, పూజలు వంటి ఆధ్యాత్మిక కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఈ ప్రాంగణంలో గుడి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తప్ప ఎటువంటి వ్యాపార వాణిజ్య సముదాయాలు లేవు. కావున రాష్ట్ర ప్రభుత్వ Act ప్రకారం ఈ గుడికి మునిసిపల్ మరియు వాటర్ టాక్స్ మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

8/8- కార్పోరేషన్ కి ఆదాయం వచ్చే విధంగా మెడికల్ సెంటర్స్ నుండి వచ్చే Bio-medical waste ను నిర్వీర్యం చెయ్యడానికి BIO Medical Treatment Plant ను VMC నిర్వహిస్తే ఎంత ఆదాయం VMC కి వస్తుంది. గత 15 సంవత్సరాలకు పైగా ఒకే వ్యక్తికి లేదా ఒకే సంస్థ ఈ safe environ అనే పేరుతో నిర్వహించుచున్నది. దానివలన వారు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చుచున్నవి. ఇటువంటి పరిస్థితులలో VMC స్వంతంగా BIO Medical Plant నిర్మిస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు మరియు నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చును. కావున BIO Medical Plant ను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

9/9- విజయవాడ పట్టణంలో ఆక్రమణదారులు మరియు రోడ్లు వెడల్పు చేయు నిమిత్తం తొలగించిన గృహములకు బదులుగా పునరావాసం కల్పించడానికి JnNURM & BSUP పథకం ద్వారా 8 వేల యూనిట్ల నివాస గృహ సముదాయాలు నిర్మించడానికి మౌళిక వసతులు మరియు ఇతర అభివృద్ధి పనుల కొరకు 2011 సంవత్సరం నుండి 2017 సంవత్సరం వరకు రూ.218.95 కోట్లు విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా ఖర్చు చేయడం జరిగింది.

జక్కంపూడి గ్రామ పంచాయితీ వారు తీర్మానం నెం.74, తేది.18-11-2016న తీర్మానం ప్రకారం సదరు జక్కంపూడి పరిధిలోని శ్రీ Y.S.రాజశేఖర రెడ్డి కాలనీని విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనం చేయుచు తీర్మానం ఆమోదించి నగరపాలక సంస్థకు పంపడం జరిగింది.

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం నెం.75/75, తేది.16-05-2017 ప్రకారం జక్కంపూడి మరియు గొల్లపూడి పంచాయితీల లోని JnNURM & BSUP కాలనీలుగా ఉన్న శ్రీ Y.S. రాజశేఖర రెడ్డి కాలనీని విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనం చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కొరకు పంపడం జరిగింది.

2017 నుండి ఇప్పటివరకు సదరు శ్రీ Y.S. రాజశేఖర రెడ్డి కాలనీ నందు వివిధ అభివృద్ధి పనుల కొరకు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉన్నారు. అక్కడ నివసించు ప్రజలు అందరూ విజయవాడ నగరం నుండి పునరావాసం కల్పిస్తూ విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా తరలించబడి ఉన్న ఆ కాలనీ శ్రీ Y.S. రాజశేఖర రెడ్డి కాలనీగా రూపాంతరం చెందియున్నందున సదరు శ్రీ Y.S. రాజశేఖర రెడ్డి కాలనీని విజయవాడ నగరపాలక సంస్థలో విలీనం చేయుచూ తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

10/10- 2021 జనవరి 31న తెచ్చిన G.O.No.36ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

11/11- 13వ డివిజన్ JD నగర్ పార్కులో ప్రక్కన ఉన్న ఖాళీ స్థలములో శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయమును నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

12/12- 32వ డివిజన్ లోని అల్లూరి సీతారామరాజు పార్కులో ఒక రేకుల షెడ్డు (పూర్వం) నిర్మించి అందులో జిమ్ ఏర్పాటు చేసియున్నారు. సదరు రేకుల షెడ్డు ఇప్పుడు ఖాళీగా ఉండి, శిధిలావస్థకు చేరి పాము పుట్టలతో ఆకతాయిలకు అడ్డాగా మారుతోంది. మా డివిజన్ లో SC ST ప్రజలు ఎక్కువగా ఉన్నందున సదరు జిమ్ నిర్వహించిన రేకుల షెడ్డును SC ST కమ్యునిటీ హాలు కొరకు కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

అలాగే ఇంకొక చిన్న మహిళా “జిమ్” షెడ్డు కూడా ఖాళీగా ఉన్నది. సదరు ఆ షెడ్డును కూడా అయోధ్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

13/13- 49వ డివిజన్ లో ఉన్నటువంటి ముక్కా వెంకటేశ్వర హైమావతి కళ్యాణమండపం గతంలో 49వ డివిజన్ ప్రజలకి చిన్న చిన్న శుభకార్యాలు చేసుకొనుటకు ఉపయోగపడేది కాని ఇప్పుడు కళ్యాణమండపం స్థానంలో 166, 167, 168, 169 సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఆ బిల్డింగ్ పైన మరో అంతస్తు నిర్మించగలరని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

14/14- 32వ డివిజన్ లోని BT Nagar – Old Community Hall అంతకు ముందు Anganvadi నిర్వహించేవారు. అది శిధిలావస్థలో ఉన్నందున గత 4 - 5 years నుంచి మూసివేశారు. దానికి మరమత్తులు చేయించి ఒక అంతస్థు నిర్మించి, గ్రంధాలయానికీ మరియు డ్వాక్రా మీటింగ్స్ కీ ఏర్పాటు చెయ్యమని ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ మునుసూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:</u>

15/15- లెనిన్ సెంటరు CRDA Office ఎదురుగా రైవస్ కాలువ కట్ట మీద షుమారు 46 రెడీమేడ్ మరియు పాత బట్టలు అమ్ముకునే పేద వారి షాపులు ఉన్నాయి. సదరు షాపులకు ఎదురుగా ప్రకాష్ ఆర్ట్స్ వారు మూడు బస్ స్టాప్ లు ఏర్పాటు చేసినారు. ఈ బస్ స్టాపులకు వెనుక వైపున Advertisement Board ను పెట్టినారు. ఇందువలన ఈ బస్ స్టాప్ ల వెనుక ఉన్న షాపులు మొత్తం మూసుకొని పోయినవి.

ఈ బస్ స్టాపులు అనాలోచితంగా వారి వ్యాపారం కొరకు స్వార్ధంతో వేసుకున్నారు కానీ పేద వ్యాపారుల దుకాణాలు గురించి ఆలోచించలేదు. షుమారు ఒక సంవత్సర కాలం నుండి బస్ స్టాప్ ల వెనుక దుకాణాలు మొత్తం మూసివేయబడినవి. వ్యాపారులు మరియు అందరు ఉద్యోగులు మొత్తం వీధులపాలు అయిపోయినారు.

కావున సదరు షాపుల ముందు Bus stop ల వెనుక అమర్చిన Advertisement Boards ను తొలగించి Bus stop ల పైన మరియు ప్రక్కల ఏర్పాటు చేసుకొనవలసినదిగా ప్రకాష్ ఆర్ట్స్ వారిని ఆదేశించగలందులకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

16/16- అర్హులైన YSR బీమాదారులకు వెంటనే బీమా మొత్తాన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

17/17- క్యాపిటల్ వాల్యూలో భాగంగా ప్రతి సంవత్సరం పెంచే 15% పన్నును ఈ ఆర్ధిక సంవత్సరం 2022-23 లో పెంచకుండా ఈ సంవత్సరం వాయిదా వేసే విధంగా G.O. ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయాలని కోరుతున్నాను.

18/18- నగరంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా మొదటి రోజునే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

19/19- పెంచిన కరంటు ఛార్జీలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

20/20- నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు గానీ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని వాటి వాడకాన్ని పూర్తిగా ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

21/21- కార్మికనగర్ లో గత 30 సం.ల నుండి ఉన్న కమ్యూనిటీ హాలు శిధిలమైపోయి పడిపోయే స్థితిలో ఉన్నది. ఈ కమ్యూనిటీ హాలు పునర్నిర్మించి పార్కింగ్ తో పాటు G + 1 కమ్యూనిటీ హాలుగా నిర్మించవలెను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/22- 35వ డివిజన్ లో ఉన్నటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట ఉన్నటువంటి వంతెన బాగా పురాతనమై వున్నది. ఇట్టి పరిస్థితిలో ఉన్న వంతెనపై త్రిచక్ర మరియు చతుశ్చక్ర వాహనముల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున ఈ వంతెనను నూతనంగా నిర్మాణము చేయించి ప్రజల విన్నపము మేరకు వారి ప్రయాణ రాకపోకలకు వెసులుబాటు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/23- 35వ డివిజన్ లో CK రెడ్డి రోడ్డు వెంబడి గల కాలువ గట్టు ప్రాంతమును నగరపాలక సంస్థ వారు పార్కును నిర్మించుటకు 15వ ఆర్ధిక సంఘం నిధుల ద్వారా (125 లక్షలు) ఆరుసార్లు టెండర్ కు పిలువగా ఎవరునూ టెండర్ వేయుటకు ముందుకు రాలేదు. కావున ఈ టెండర్ ను 15వ ఆర్ధిక సంఘం నిధుల ద్వారా కాకుండా జనరల్ ఫండ్స్ లో పెట్టి టెండర్ కు పిలువవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

24/24- 45వ డివిజన్ లో గల కబేళా ప్రహరీ గోడ గత కొన్ని సంవత్సరముల క్రితం నిర్మించబడినది కావడం వలన, చాలా చిన్నదిగా ఉండుట వలన స్థానిక అల్లరి మూకల రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు అనువుగా ఉన్నది. ప్రహరీ గోడను కూడా పగులకొట్టి యున్నారు. దానివలన కబేళా లోని ఎముకలు మరియు వ్యర్ధాలను కుక్కలు బయటకు తీసుకొని వచ్చి ఎక్కడబడితే అక్కడ వదిలివేయడం వలన స్థానిక ప్రజలకు ఇబ్బందికరముగా ఉన్నది. అల్లరిమూకలు కూడా ఇబ్బంది పెట్టుచున్నారు కావున ప్రహరీగోడను పున:నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

25/25- 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ 5, 7 రోడ్లకు ఇరువైపులా సైడు డ్రైను కట్టవలసినదిగా కోరుతున్నాను. ప్రజలకు దోమల బాధ విపరీతముగా పెరిగిపోవుచున్నది. నీరు పారుదల లేక ఇబ్బంది పడుచున్నారు. కావున డ్రైనుల నిర్మాణము చేయుటకు ఆమోదము తెలుపవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

26/26- విజయవాడ నగరపాలక సంస్థలో Advertisement (అడ్వర్టైజ్మెంట్) బోర్డ్స్ ద్వారా ఈ సంవత్సరం అనగా 2021 నుండి 2022 వరకు ఆదాయం చాలా తక్కువగా ఉన్నది. Special teams ద్వారా ఆదాయాన్ని పెంచవలసినదిగా కోరుచున్నాము. చాలామంది చిన్న చిన్న బోర్డులు నగరంలో ఏర్పాటు చేసి VMC కి డబ్బులు కట్టకుండా ఉన్నారు. వారిని గుర్తించి వారితో డబ్బులు కట్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

27/27- ఖాళీ స్థలములు పల్లముగా ఉండుట వలన దోమలు, పాములు, పందులు వంటివి సంచరించుచున్నవి. దోమల వలన మలేరియా, డెంగూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుట ద్వారా ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమగుచున్నవి మరియు కొన్ని సందర్భములలో మరణాలుకూడా సంభవించుచున్నవి.

దోమల నివారణకు కెమికల్స్ కొనుగోలు చేయుటకు భారీ ఎత్తున నిధులను వెచ్చించవలసి వస్తున్నది. సిబ్బంది స్థలాలలో బోర్డులు పెట్టడం, నోటీసులు జారీ చేయడం వంటివి చేస్తున్నప్పటికీ స్థలాల యజమానుల నిర్లక్ష్యం వలన స్థలములు మెరక చేయబడుట లేదు. అందువలన ప్రజారోగ్యము దెబ్బతింటున్నది.

ఈ అంశముపై ఒక ఎన్ ఫోర్సుమెంట్ టీమ్ ను ఆ ఏరియా శానిటరీ సూపర్వైజర్ / శానిటరీ ఇన్ స్పెక్టర్ / వార్డు శానిటరీ సెక్రటరీ / టి.పి.బి.ఓ.,/ రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటు చేసి ఆ ఏరియా AMOH గారిని కన్వీనర్ గా వుంచి ప్రతి 30 దినములకు ఒకసారి ఆ స్థలాలు మెరక చేయించుటపై దృష్టి పెట్టే విధముగా చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

28/28- విజయవాడ నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలోని క్లైమేట్ స్మార్ట్ సిటీస్ ర్యాంకింగ్ లో 4వ స్థానము రావటం ఎంతో గర్వించదగ్గ విషయము. అందుకుగాను గౌరవ మేయరు, కమీషనర్, డిప్యూటీ మేయర్లు, కార్పోరేటర్స్, సిబ్బంది, అధికారులను అందరిని అభినందిస్తున్నాను.

నగరాన్ని సుందరముగా తీర్చిదిద్దుటకు నగరంలోని పశ్చిమ/సెంట్రల్/తూర్పు నియోజకవర్గాలలో పచ్చదనములేని ప్రాంతాలను గుర్తించి రాబోవు వర్షా కాలములో మొక్కలు నాటుటకు అన్ని రకాల చర్యలు తీసుకోవలసినదిగాను ఈ కార్యక్రమములో పౌరులను / పాఠశాల / కళాశాలల విద్యార్థులు / స్వచ్ఛంధ సంస్థలను / రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లను భాగస్వాములను చేయవలసినదిగాను, మొక్కలను నాటి సంరక్షించి వాటిని పెంచే విధముగా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించుటకు, మొక్కలను నాటి సంరక్షించిన పౌరులకు, సిబ్బందికి మరియు అందుకు కృషి చేసిన కార్పోరేటర్స్ కు ప్రోత్సాహకాలను యిచ్చే విధముగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

29/29- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మునిసిపల్ గెస్ట్ హౌస్ ను గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గారికి కేటాయించుట వలన నగరపాలక సంస్థ అధికారిక కార్యక్రమాలపై వచ్చే ప్రముఖులు, అధికారులు మరియు కార్పోరేటర్స్ మరియు సిబ్బంది యొక్క బంధువులకు సరసమైన ధరలలో గెస్ట్ హౌస్ సౌకర్యము కల్పించుటకు అవకాశము లేకుండా పోయినది. కావున, నగరపాలక సంస్థకు ఒక గెస్ట్ హౌస్ నిర్మాణమునకు సరియైన స్థలమును గుర్తించి నిర్మాణము చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

30/30- 18వ డివిజన్ నందు అసంపూర్తిగా ఉన్న నిర్మాణము (సిల్ట్ ఫ్లోర్ వరకు స్లాబ్ వేసి ఉన్న) కమ్యూనిటీ హాల్ ను గతంలో ప్లాను ప్రకారం మిగతా స్లాబ్ లు వేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, **13**వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

31/31- నగరంలోని 64 డివిజన్ లలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నది. దానివల్ల ప్రతిరోజు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున, ప్రతి డివిజన్ కు 10 మంది కార్మికుల చొప్పున పెంచే విధముగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

32/32- కార్పోరేషన్ కార్యక్రమాలలో ప్రతిసారి ప్రోటోకాల్ ఉల్లంఘన, కావాలని జరుగుచున్నది. ఇతకుముందు కూడా పలుమార్లు తీర్మానాలు చేసినా ఉపయోగం ఉండుటలేదు. కావున, VMC కార్యక్రమాల్లో తప్పనిసరిగా ప్రోటోకాల్ ఆచరించేటట్లుగా అధికారులకు అదేశాలిస్తూ తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

33/33- నగరం లోని 64 డివిజన్లలో పనుల నిమిత్తం ఇంజనీరింగ్ అధికారులు పిలిచిన టెండరు వర్కులకు కాంట్రాక్టర్లు ముందుకురాకపోవడం వల్ల పలు పర్యాయాలు టెండర్లు పిలువవలసి వస్తుంది. ఒకవేళ టెండరు ఒక కాంట్రాక్టర్ కి వచ్చినప్పటికీ వర్కు start చెయ్యట్లేదు. కావున, నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టర్ అసోసియేషన్ తో కాని కాంట్రాక్టర్ వర్కులు చేసేవారి తోను కమీషనర్ గారు, మేయరు గారు చర్చలు జరపాలని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:</u>

34/34- 58వ డివిజన్ లోని రాజరాజేశ్వరీ పేటకు వెళ్ళు రోడ్డుకు భరత మాత గుడి రోడ్డుకు మధ్యన నడవడానికి వీలులేని రోడ్డుకు తాత్కాలికంగా రబ్బిష్ రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/35- 58వ డివిజన్ లోని శివాలయం ఏరియా, పాదిఖానా ఏరియా మరియు P&T Colony ఏరియాలలో పాడయిపోయిన డ్రైన్ రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

36/36- విజయవాడ పశ్చిమ శాసన సభ నియోజక వర్గ పరిధిలోని వన్ టౌన్ సెప్రూా బొమ్మ సెంటర్ నుండి చిట్టినగర్ జంక్షన్ వరకు తమ్మిన పోతురాజు రోడ్డు (K.T.రోడ్డు) నిర్మాణ పనులు జరుగుచున్నవి. ఈ రోడ్డు నిర్మాణ పనులు చేయుట వలన అనుసంధానంగా ఉన్న ఇతర క్రాస్ రోడ్లు వర్షాకాలంలో వచ్చే తుఫాను, కొండ ప్రాంత దిగువకు వచ్చు వర్షం నీరు మొత్తం చేరుట వలన జలమయమై ప్రజా జీవనానికీ, ప్రజా రవాణా వ్యవస్థకూ ఎలాంటి ఆటంకాలు జరగని విధంగా నిర్మాణ పనులు సాంకేతికంగా నిర్మించుటకు K.T.రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/37- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ వాటర్ సప్లై విభాగంలో సిబ్బంది కొరతగా ఉండుట వలన వాటర్ సప్లై లో తీవ్ర జాప్యం జరగడం వలన పలు సమస్యలు ఏర్పడుచున్నవి.

కావున నగరంలో 3 సర్కిల్ ప్రాంతాలలో ఉన్న ఇంజనీరింగ్ వాటర్ సప్లై సెక్షన్ నందు అవసరమైన సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

38/38- డివిజను లకు సంబంధించిన ఎటువంటి అంశములపై నైనా (పనులపై) టెండర్స్ పిలిచినచో స్థానిక కార్పొరేటర్స్ కు టెండర్ నోటీసు కాపి పంపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

39/39- వాంబే కాలనీ 60వ డివిజన్ లో హిందూ స్మశాన వాటిక నందు దహన సంస్కారాల (మృత దేహాల కాల్చు షెడ్డు) షెడ్డు పై కప్పు రేకులు లేక వర్షం వచ్చు సమయములో ఇబ్బందికరముగా మారడం జరుగుతుంది. వచ్చేది వర్షాకాలం కావున షెడ్డును త్వరగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/40- వాంబే కాలనీ 60వ డివిజన్ లో అభివృద్ధి పనులు జరుగుచున్న సమయములో అధికారులు కాంట్రాక్టర్ లకు అనుకూలముగా ఉంటూ నాణ్యాతా లోపం జరుగుచున్నది. కార్పొరేటర్ కు ఎటువంటి సమాచారం లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. 60వ డివిజన్ లో ఎటువంటి పనులు మొదలు పెట్టినా అధికారులు కార్పొరేటర్ కు తెలియపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

41/41- వాంబే కాలనీ 60వ డివిజన్ లో డంపింగ్ యార్డు నందు అపార్టుమెంట్స్ షుమారుగా 920 గృహాలు ప్రభుత్వం వారు కేటాయించారు. వీరికి వాలెంటీర్లు లేక అందడం లేదు. గత కౌన్సిల్ లో కూడా ఈ విషయాన్ని ప్రతిపాదించగా ఆమోదించడం జరిగింది. కావున, ఈ 920 గృహాలకు కొత్త సచివాలయం కానీ, వాలెంటీర్లను కానీ నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నుండి కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు**

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.706 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.3, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

42/42- ఎంతో ప్రఖ్యాతి గాంచిన బెంజి సర్కిల్ నందు స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం గారి విగ్రహం ఉండేది. విశాఖపట్నం లోని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు పోరాడిన ఉక్కు కాకాని ఫ్లై-ఓవర్ నిర్మాణ సమయములో వారి విగ్రహం తొలిగించడం జరిగినది. ఫ్లై-ఓవర్ నిర్మాణము పూర్తి అయినందున వారి విగ్రహము అదే ప్రాంతములో పునఃప్రతిష్టించవలసినదిగా నగరపాలక సంస్థ ద్వారా National Highway వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.707 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.4, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-

43/43- విజయవాడ నగరపాలక సంస్థకు 2 పర్యాయములు కార్పోరేటర్ గా మరియు విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులుగా నగర ప్రజలకు సేవలందించిన "కీ.శే. శ్రీ షేక్ నాజర్ వలి" గారి విగ్రహమును వైట్ హౌస్ సెంటర్, రాణీగారితోట ప్రాంతములో నెలకొల్పుటకు కార్పోరేషన్ వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.732 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.5, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-

44/44- విజయవాడ నగర మాజీ శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహనరంగా గారి పేరును విద్యాధరపురం, సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతము సితార సెంటరుగా పిలువబడుచున్నది. స్థానిక ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి. అత్యధిక ప్రజల అభిప్రాయం మేరకు ఈ జంక్షన్ పేరును "వంగవీటి మోహన రంగా జంక్షన్" గా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.733 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.6, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-

45/45- విజయవాడ నగర మాజీ శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును విద్యాధరపురం, సొరంగం డౌన్ జంక్షన్ లో రోడ్డు ప్రక్కగా అవుట్ ఫాల్ డ్రైన్ ని అనుకోని ట్రాఫిక్ కు ఏ విధమైనటువంటి అంతరాయం లేకుండా మాజీ శాసన సభ్యులు కీ.శే. వంగవీటి మోహనరంగా గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థానిక ప్రజలు, వంగవీటి మోహన రంగా స్మారక సంఘం వారు విజ్ఞప్తులు చేస్తున్నారు. కావున ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేని విధంగా ఉన్నటువంటి విద్యాధరపురం, సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతం సితార సెంటర్ గా పిలువబడుతున్న ఏరియాలో కీ.శే. వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును మా సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకునేందుకు అనుమతిని ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.734 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.7, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-

46/46- విజయవాడ నగర మాజీ శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహమును విద్యాధరపురం, సొరంగం డౌన్ జంక్షన్ లో రోడ్డు ప్రక్కగా అవుట్ ఫాల్ డ్రైన్ ని అనుకొని ట్రాఫిక్ కు ఏ విధమైనటువంటి అంతరాయం లేకుండా మాజీ శాసన సభ్యులు కీ.శే. శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థానిక ప్రజలు వంగవీటి రంగా స్మారక సంఘం వారు విజ్ఞప్తులు చేస్తున్నారు. కావున ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేని విధంగా ఉన్నటువంటి విద్యాధరపురం, సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతం సితార సెంటర్ గా పిలువబడుతున్న

ఏరియాలో కీ.శే. శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును మా సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకునేందుకు అనుమతిని ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.753 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.9, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

47/47- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లోని 64వ డివిజన్ నందు కొత్తగా ఏర్పడిన ప్రాంతము కుందా వారి కండ్రిక ఏరియా లోని R.S.No.71 నందు ఉన్నటువంటి ప్రాంతము (డోర్ నెం.77-145-15J) ఏరియాకు భీమిరెడ్డి వెంకటరెడ్డి నగర్ గా పేరు పెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్, 19వ వార్డు మెంబరు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.755 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.10, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

48/48- 19వ డివిజన్ లో డోర్ నెం.40-17-100 గల ప్రాంతము నుండి గ్రీన్ ల్యాండ్ ఫంక్షన్ హాల్ వెనుక ప్రాంతము అంతయు ఎటువంటి పేరు లేకపోవుట వలన అచ్చట వున్న ప్రజలందరూ ఆ ఏరియాకు జాతీయ నాయకుల పేర్లు పెట్టవలసినదిగా కోరియున్నారు.

సదరు ప్రాంతము పేదల అభ్యున్నతికి, అణగారిన జనాభాకు చేయూతనిచ్చిన మరియు దళిత ప్రజానీకానికి బంధువులైన అమరజీవులు డాక్టర్ BR అంబేద్కర్, డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ గార్ల పేర్లను ABJ కాలనీ గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.766 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.11, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

49/49- విజయవాడ నగర శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహనరంగా గారి పేరును విద్యాధరపురం సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతము సితార సెంటర్ గా పిలువబడుచున్నది. స్థానిక ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి. అత్యధిక ప్రజల అభిప్రాయము మేరకు ఈ జంక్షన్ పేరును "వంగవీటి మోహన రంగా జంక్షన్" గా పేరు మార్చుటకు ప్రతిపాదించుచున్నాను.

**స్థాయీ సంఘు సభ్యులైన శ్రీ కొంగితల లక్ష్మీపతి, 29వ వార్డు మెంబరు మరియు ఇతర స్థాయీ సంఘు సభ్యులు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.794 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.12, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

50/50- మధురానగర్ నందు గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ K.V.P. రామచంద్ర రావు గారు M.P లాడ్ నిధుల నుండి కర్మల భవనము నిర్మించబడినది.

మిగిలిన చిన్న చిన్న పనులను కార్పోరేషన్ నిధులతో పూర్తి చేయడమైనది.

స్థానిక ప్రజల అభ్యర్ధన మేరకు సదరు భవనమునకు "శ్రీ వంగవీటి మోహన రంగా" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.819 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు,**

**ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.13, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

51/51- 58వ డివిజన్ లోని నందమూరి నగర్ సెంటర్ నుండి అల్లూరి జంక్షన్ కు వెళ్ళు రోడ్డు మొదలయ్యే వద్ద స్వర్గీయ Y.S.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యలకల చలపతిరావు, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.831 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.14, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

52/52- 56వ డివిజన్ ఎర్రకట్ట డౌన్ నందు రోడ్డుకు ఎడమ వైపు ప్రక్కన ట్రాఫిక్ కు అంతరాయము లేకుండా "జై భీమ మాల మహానాడు సొసైటీ" పాత రాజరాజేశ్వరీపేట వారి ఆధ్వర్యములో "అంబేద్కర్" గారి విగ్రహమును వారి సొంత ఖర్చులతో నిర్మించుకొనుటకు అనుమతిని కోరుచున్నారు. కావున "బాబా సాహెబ్ అంబేద్కర్" గారి విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు పర్మిషన్ ఇప్పించగలరు. ఈ లెటర్ తో సొసైటీ వారి అభ్యర్ధన లేఖను జతపరుచుచున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.863 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.16, తేది.25-03-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

53/53- వడ్డెర కాలనీలో గౌరవ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారిచే నూతనముగా ప్రారంభించిన మల్టీ పర్పస్ కల్యాణ మండపమునకు ఒక పర్యాయము ఉడా ఛైర్మన్ గా, రెండుసార్లు సెంట్రల్ నియోజక వర్గ MLA గా ఎన్నికైనటువంటి గౌరవ శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణు గారి తండ్రి గారైన కీ.శే. మల్లాది వెంకట సుబ్బయ్య మెమోరియల్ కళ్యాణమండపంగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.19, తేది.25-03-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

54/54- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణు గారి మౌఖిక ఉత్తర్వులను అనుసరించి, 44వ జాతీయ స్థాయి జూనియర్ బాలుర విభాగములో అఖిల భారత హ్యాండ్ బాల్ టోర్నమెంట్ ది.31-03-2022 నుండిది.05-04-2022 వరకు ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు గౌరవ శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణు గారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నది. కావున, ఈ టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి ఈ క్రింది సదుపాయాలను మన మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేయవలసినదిగా కోరడమైనది.

1) ఆట స్థలము నిర్వహణకు వాటర్ బోర్ మరియు అంతర్గత పైపు లైన్లు మరియు వాటర్ పాయింట్ ఛానల్స్ ఏర్పాటు.
2) 10 డబుల్ టిప్పర్ల ఎర్రమట్టి (పుట్ట మన్ను).
3) ప్రస్తుతం వున్న హ్యాండ్ బాల్ కోర్టు ఫ్లడ్ లైట్స్ మరమ్మత్తులుమరియు కొత్తగా ఏర్పాటు చేయుచున్న హ్యాండ్ బాల్ కోర్టు లకు టెంపరరీ ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు.
4) ప్రస్తుతం ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియంలో వున్న టాయిలెట్స్ రిపేర్ మరియుకోర్ట్ దగ్గర మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు.
5) కోర్టు పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రత చేయుట కొరకు సిబ్బంది ఏర్పాటు శానిటరీ సిబ్బంది ఏర్పాటు.
6) క్రీడాకారులు త్రాగుటకు మంచి నీరు వాటర్ ట్యాంకుల ద్వారా ఏర్పాటు.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), 52వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.855 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా మంచినీటి, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.15, తేది.29-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-</u>**

55/55- 52వ డివిజన్ లో మరియు one town లోని చాలా ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కొన్నిచోట్ల పూర్తి స్థాయిలో కనెక్షన్ ఇవ్వలేదు మరియు కొన్ని చోట్ల ఇచ్చిన కనెక్షన్స్ సరిలేక సిల్ట్ మరియు వాటర్ బయటకు పొంగిపోవడం జరుగుతుంది. దీనివలన ప్రజలు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. కావున ఈ యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యని పూర్తి స్థాయిలో పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.867 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.17, తేది.25-03-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-</u>**

56/56- 5వ డివిజన్ సున్నపు బట్టీల సెంటర్, క్రీస్తురాజపురం, అరుళ్ నగర్, విజయయనగర్ కాలనీ వరకు గల మెయిన్ రోడ్డుకు అనుబంధముగా ఉన్న అడ్డ రోడ్డులకు రోడ్డు నెం.1, 2, 3 లుగా గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.892 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.18, తేది.25-03-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-</u>**

57/57- 35వ డివిజన్ లో ఉన్న అన్ని వీధులకు నేమ్ ప్లేట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు అన్ని వీధులకు స్పీడ్ బ్రేకర్లు కూడా వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, ఫ్లై-ఓవర్లు భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ నుండి</u>
<u>కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు</u>

**<u>శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.36, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

58/58- 24వ డివిజన్ అంబేద్కర్ కాలనీ పెనుగొండ మాణిక్యమ్మ వీధిలో సైడ్ డ్రైన్స్ లేనందున ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా కోరుచున్నాము.

**<u>శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.38, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

59/59- డివిజన్ లోని సీతారామపురం, కడియాల వారి వీధిలో సైడ్ డ్రైన్స్ లేనందున మురుగునీరు రోడ్డు మీద నిలిచి యుండటంతో ప్రజలు ఎన్నో సమస్యలకు ఇబ్బంది పడుతున్నారు. కావున సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా మనవి చేస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.895 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.22, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

60/60- దేవినేని నగర్ నుండి బెత్లెహం నగర్ వెళ్ళే కొండ మీద ప్రజలకు UGD మరియు Side drains సౌకర్యముతో రోడ్లు నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.849 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.33, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

61/61- 17వ డివిజన్ లో షుమారు 150 ఇళ్ళ వాళ్ళు తారక రామనగర్ కరకట్ట పైన నివసిస్తున్నారు. వారికి వారు వాడుకున్న నీరు వెళ్ళటానికి సైడు కాలువ నిర్మించవలసినదిగా కోరుచున్నాను. వారు వాడుకున్న నీరు బకెట్ తో తోడుకుని కాలువలో పోయుచున్నారు. కావున సైడు కాలువలు నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నుండి కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు**

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.2, తేది.12-04-2022 నందు బడ్జెట్ కేటాయింపుల ప్రకారం తగు చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

62/62- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించబడిన మురికివాడల (స్లమ్ ప్రాంతం) యందు మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.3, తేది.12-04-2022 నందు Summer Action Plan క్రింద అవసరమైన చోట్ల ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొను విషయమై అధికారులను ఆదేశించు విషయమై కౌన్సిల్ వారిని కోరుతూ తీర్మానించడమైనది:-**

63/63- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించబడిన మురికివాడల (స్లమ్ ప్రాంతాలు) యందు వేసవి అవసర రీత్యా మంచినీటి సప్లయిలో ఏర్పడుచున్న ఇబ్బందులు నివారించడానికి అవసరమైన ప్రాంతాలలో కొత్త బోరింగు పంపులు ఏర్పాటు చేయడం మరియు వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీరు ప్రతిరోజు రెండు సార్లు (ఉదయం, సాయంత్రం) సప్లయి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.4, తేది.12-04-2022 నందు అధికారులు త్వరితగతిన తగు చర్యలు తీసుకొను విషయమై కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

64/64- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించబడిన మురికివాడలున్న (స్లమ్ ప్రాంతాలు) ప్రాంతాలలో UGD పథకం అన్ని ప్రాంతాలలో ప్రజా వినియోగం లోనికి వచ్చు విధముగా వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.5, తేది.12-04-2022 నందు అర్హత కలిగిన వైట్ రేషన్ కార్డుదారులకు UGD కనెక్షన్ ఇచ్చు నిమిత్తము వసూలు చేయవలసిన ఛార్జీలను వాయిదాల పద్ధతిలో వసూలు చేసుకొనే విధానములో తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-</u>**

65/65- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించబడిన మురికివాడలున్న (స్లమ్ ప్రాంతాలు) ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పథకం ప్రజా వినియోగంలో ఉన్న మురికివాడలందున్న తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేద ప్రజలందరికీ UGD పథకం గృహ వినియోగ కనెక్షన్లు ఉచితముగా మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.6, తేది.12-04-2022 నందు అవసరమైన స్లమ్ లలో కుట్టు శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకునే విషయమై కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-</u>**

66/66- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించబడిన మురికివాడలున్న (స్లమ్) ప్రాంతాలలో నివాస మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధించడానికి ప్రతి స్లమ్ ప్రాంతములో ఉచితముగా మహిళలకు కుట్టు శిక్షణా కేంద్రాల ఏర్పాటు చేసి, కుట్టు టీచరు ద్వారా కుట్టు శిక్షణ ఉచితముగా నేర్పించాలని, కుట్టు టీచరు గౌరవ వేతనం నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>పారిశుద్ధ్యం, ఆరోగ్యం ప్రత్యేక కమిటీ నుండి కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు</u>

**<u>శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్యం ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.3, తేది.04-05-2022 నందు రికార్డు చేయడమైనది. అనారోగ్యము మరియు వయో భారము వలన పని చేయలేని వారిని డివిజన్ ల వారీగా గుర్తించి ప్రత్యామ్నాయ వర్కర్లను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ తీర్మానించడమైనది:-</u>**

67/67- పలు డివిజన్ లలో శానిటేషన్ పని వారి గురించి తెలియపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్యం ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.4, తేది.04-05-2022 నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు మరియు ARV Vaccines అందుబాటులో ఉంచుటకు నగరపాలక సంస్థ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ను ఎప్పటికప్పుడు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నుండి తెప్పించుటకు తగు చర్యలు తీసుకునే విధముగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ తీర్మానించడమైనది:-</u>**

68/68- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల సరఫరా మరియు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కొరకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్యం ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.5, తేది.04-05-2022 నందు అదనపు వర్కర్లను మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ తీర్మానించడమైనది:-</u>**

69/69- 64వ డివిజన్ వైశాల్యం రీత్యా చాలా పెద్దది బర్మా కాలనీ మొదలుకొని పాత కుందావారి కండ్రిక వరకు గల పెద్ద డివిజన్. ఇది నగర శివారు డివిజన్. ఈ డివిజన్ పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్, నూజివీడు రోడ్, ప్రజాశక్తినగర్, బర్మా కాలనీ, రాధానగర్, NSC బోస్ నగర్, ముస్లిమ్స్ కాలనీ, పాత కండ్రిక (గ్రామము) 42 గజాల ఇళ్ళ స్థలాలతో అధిక జనాభా ఉన్న ప్రాంతం నూజివీడు మరియు ఇన్నర్ రింగ్ రోడ్లలో నగరంలోని చెత్తా చెదారములు రాత్రి వేళలలో వెళ్ళే రోడ్డు సహా డంపింగ్ చేయుచున్నారు. పాతపాడు వెళ్ళు రోడ్డు నుండి L&T డ్రైన్ ప్రధాన మురుగునీరు కాలువ 2 కిలో మీటర్లు ఉన్నది. అలాగే ఇన్నర్ రింగ్ రోడ్ నుండి 33 తూముల వరకు షుమారు 4 కిలో మీటర్ల వరకు కాలువ ఉన్నది. కావున జర్నలిస్ట్ కాలనీ, AS రామారావు కాలనీ, విఘ్నేష్ టవర్స్ అపార్టుమెంటు ఏరియా క్రొత్తగా ఏర్పడినవి. పైన తెలిపిన ఏరియాలలో మొత్తం పారిశుద్ధ్యం పనులు చేయుటకు వర్కర్లు సరిపోనందున మా డివిజన్ కు అదనముగా 10 లేదా 8 వర్కర్లను కేటాయించవలసినదిగా కోరుతున్నాను.

<u>లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నుండి కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు</u>

**<u>శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.718 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.3, తేది.05-05-2022 నందు పార్కుల అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడే లైటింగ్ కూడా ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-</u>**

70/70- శాంతినగర్ లో మసీదు పార్కు, తుపాకుల రామకృష్ణ పార్కులలో ఎటువంటి అభివృద్ధి లేకపోవుట వలన ప్రజలు ఉపయోగించలేక పోవుచున్నారు.

సదరు పార్కుల అభివృద్ధికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.742 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.4, తేది.05-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

71/71- డివిజన్ కార్పోరేటర్ అయిన నేను డివిజన్ పర్యటన చేయు సమయములో అధికముగా ప్రజల నుండి వచ్చిన సమస్యలలో ముఖ్యముగా ఏకలవ్య నగర్ లో 45వ డివిజన్ కు వచ్చే భాగములో విద్యుత్ స్తంభాలు లేని కారణముగా మరియు ఉన్న స్తంభాల వలన ప్రజలకు షార్ట్ సర్క్యూట్ అయ్యి స్థానిక ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు.

కావున, పై సమస్య పరిష్కార నిమిత్తము వీలైనంత త్వరగా కొత్త కరంటు స్తంభాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.6, తేది.05-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

72/72- రామలింగేశ్వర నగర్ పడవల రేవు సెంటర్ నందు "High Mast Post" వేయవలసినదిగా కోరుచున్నాను.

సదరు సెంటర్ నాలుగు రోడ్ల మధ్యన సదరు పోల్ వేయుట వలన ప్రజలకు, ట్రాఫిక్ నకు ఎంతో ఉపయోగకరముగా వుండును.

**<u>శ్రీమతి బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.7, తేది.05-05-2022 నందు అభివృద్ధి పనులు చేపట్టి సకాలములో పూర్తి చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

73/73- విజయవాడ నగరంలో చారిత్రక కట్టడంగా విరాజిల్లుచున్న కామ్రేడ్ వి.ఐ. లెనిన్ గారి విగ్రహం వున్న స్థలం విజయవాడ నగరం మధ్య ప్రాంతములో వున్నది. విగ్రహం వున్న స్థలంలోని ఫెన్సింగ్ గ్రిల్స్ ను తొలగించి ఆక్రమణదారులు సదరు స్థలంను ఆక్రమించడం మరియు దుర్గంధభరితముగా తయారు చేయుచున్నారు. గతంలో ఆ స్థలం మొత్తము విజయవాడ నగరానికి వచ్చే దేశ, విదేశీ యాత్రికులను ఆకర్షించు విధంగా నగరంలో చారిత్రక కట్టడంగా కూడా ప్రసిద్ధిగాంచిన విధంగా అభివృద్ధి చేయబడి వున్నది. ప్రస్తుతం ఈ స్థలం నుండి ఆక్రమణలు పూర్తిగా తొలగించి చుట్టూ ఐరన్ గ్రిల్స్ తో ఫెన్సింగ్ ఏర్పాటుచేసి గ్రీనరీ పూల మొక్కలతో గార్డెన్ గా అభివృద్ధి చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించమైనది.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
85/85- విజయవాడ నగరపాలక సంస్థ స్ట్రీట్ లైటింగ్ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్న కార్మికుల వేతనాలు 3 నెలలు (ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్) బకాయిలు చెల్లించవలసి ఉన్నది. ఈ విధంగా పెండింగ్ రూపంలో వేతనాలు చెల్లించడం వలన వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున ప్రతి నెల మొదటి వారం రోజులలో వేతనాలు చెల్లించబడునట్లు, వేతనాలు చెల్లింపు బకాయి లేకుండా ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ వెంకట సత్యనారాయణ, YARCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

86/86- 12వ డివిజన్ లో ఉన్నటువంటి “సంజయ్ గాంధీ నగర్” కమ్యూనిటీ హాలు బాధ్యతలు సదరు కమిటీ వారికే కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

87/87- రాబోవు వర్షాకాలంలో సీజనల్ గా వచ్చు విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

88/88- నగర పరిధిలో UGD వర్క్ చేయుటకు Ground workers కొరత చాలా యున్నది. కావున స్టాఫ్ ను పెంచే దిశగా చర్యలు తీసుకోగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

89/89- డివిజన్ పరిధిలోని లక్ష్మణ దత్తు స్కూల్ ను upgrade చేసే దిశగా చర్యలు తీసుకోగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ చింతల సాంబశివరావు, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

90/90- డివిజన్ లో ఉన్న చిన్న వంతెన వద్ద గల రజకుల కమ్యూనిటీ హాల్ మరియు సత్యనారాయణ నగర్ లో గల కమ్యూనిటీ హాల్ బాధ్యతగా చూస్తున్న సదరు కమ్యూనిటీ హాల్ కమిటీ వారికే నిర్వహణా బాధ్యతలు అప్పగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

91/91- 52వ డివిజన్ నందు కాలువలు, మెట్లు వేయుటకు రూ.40 లక్షలు అంచనాలు తయారు చేయగా ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు వేయుటకు ఎవరూ ముందుకు రాకపోవడం వలన ఆ పనులు ఆగిపోయినవి. దీనివలన స్థానిక ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. కావున సదరు వర్కులను రూ.100 కోట్ల గ్రాంటులో కాకుండా నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు అనుమతి కోరుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

92/92- 45వ డివిజన్ నందు టౌన్ ప్లానింగ్ సెక్రటరీల వలన ఇబ్బందులకు గురి అయి ప్రజలు స్పందన కార్యక్రమం ద్వారా కానీ, స్థానిక కార్పోరేటరు గారి ద్వారా కమీషనర్ గారి వద్దకు కంప్లైంట్ తీసుకొని వెళ్ళడం జరుగుతుండగా మరియు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గారు కంప్లైంట్ పెట్టిన వారిని మానసికముగా హింసించుచూ మీరు స్పందనలో మరియు కార్పోరేటర్స్ ను ఎందుకు కలుస్తున్నారు అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున, తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

93/93- నగరపాలక సంస్థలో ఉన్న అన్ని శాఖలలో గల ఉద్యోగస్తులను ప్రతి 3 సం.లకు ఒకసారి స్థాన చలనం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

94/94- విజయవాడ నగరపాలక సంస్థ నందు ఇంజనీరింగ్ అధికారుల పోస్టులలో చాలావరకు ఇంచార్జీలుగానే ఉంటున్నారు. ఇంజనీరింగ్ పోస్టులు AE(W), Dy.EE లను ఫిల్ చేయు విషయములో కమీషనర్ గారు ప్రత్యేక శ్రద్ధ చూపవలసినదిగాను, ఇంజనీరింగ్ పనులు, UGD పనుల పర్యవేక్షణ సజావుగా ఉండేటట్లు చూడవలసినదిగాను ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.852 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.15, తేది.25-03-2022 నందు ఆమోదిస్తూ నగరములోని అన్ని రోడ్లకు నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ తీర్మానించడమైనది:-**

95/95- 23వ డివిజన్ లోని రహదారులకు పేర్లు తెలియపరచే విధంగా Name Boards అన్ని రహదారులకు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాము.

గవర్నర్ పేట, సూర్యారావు పేట కమర్షియల్ ప్రాంతము మరియు Hospitals ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడకుండా బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా గతంలో కొన్ని రోడ్లకు మాత్రమే నేమ్ బోర్డ్స్ పెట్టి కొన్ని రోడ్లు వదిలివేసినారు. అన్ని రోడ్లకు Name boards ప్రక్రియ పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.717 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.4, తేది.07-04-2022 నందు కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

96/96- గాళ్ళ వెంకయ్య నగర్ 1st road లో వెంటనే రోడ్డు నిర్మాణము పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.757 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.10, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

97/97- జమిందారు వీధిలోని కొండ మీద క్రాస్ రోడ్లను డ్రైనేజీ సైడ్ డ్రైన్ మరియు రైలింగ్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలాదేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.771 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.11, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

98/98- 25వ డివిజన్ లోని చాపరాల వారి వీధి అనగా లాల్ బహదూర్ శాస్త్రి అడ్డ రోడ్డు నుండి ఏలూరు రోడ్ వరకు క్రొత్తగా రోడ్డు నిర్మించవలయును.

వర్షాలు పడేటప్పుడు నీరు నిల్వ ఉండటం మరియు పాత రోడ్డు లోతట్టుగా ఉండటం వలన నీటి పారుదల సరిగ్గా లేదు. కావున, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.859 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.17, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

99/99- EWS 1వ రోడ్డు నుంచి 7వ రోడ్డు వరకు ఈ మధ్యకాలంలో గ్యాస్ లైన్లకీ, నీటి సరఫరా పైపులకీ రోడ్లు తవ్వటం వలన పూర్తిగా పాడైపోయినవి. కావున, మరల రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.861 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.19, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

100/100- విశాలాంధ్ర కాలనీ లోని 1వ రోడ్డు బాగా పల్లమైనందున నీరు నిల్వ చేరి స్థానికులు ఇబ్బంది పడుతున్నందున రోడ్డు హైట్ పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.887 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.20, తేది.07-04-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

101/101- మొగల్రాజపురం నందలి బాలభాస్కర్ నగర్ నందు CC రోడ్డు నిర్మాణము చేపట్టవలసినదిగా మరియు మారుతీ నగర్ చైతన్యా స్కూల్ రోడ్డు రామాలయం దగ్గర కొండ మీద స్టీల్ రైలింగ్, 3 ఫీట్ వాల్, 40 మీటర్ల రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.895 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.35, తేది.07-04-2022 నందు 21/22 వ అంశము నందు ఆమోదించడమైనది.**

102/102- దేవినేని నగర్ నుండి బెత్లేహం నగర్ వెళ్ళే కొండ మీద ప్రజలకు UGD మరియు సైడ్ డ్రైన్స్ సౌకర్యముతో రోడ్లు నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.886 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.5, తేది.05-05-2022 నందు 5 ఐరన్ పోల్స్ ఏర్పాటు చేయుటకు మరియు సోలార్ లైట్లకు బ్యాటరీస్ మార్చుటకు ఆఫీసు వారు వెంటనే చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

103/103- రావి చెట్టు సెంటర్ నందు నూతనముగా 5 కరంటు పోల్స్ మెట్రో ఎదురుగా కొండ ప్రాంతములో సోలార్ లైట్స్ స్థానములో LED లైట్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.665 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా పారిశుద్ధ్యం, ఆరోగ్యం ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.2, తేది.04-05-2022 నందు ఫెన్సింగ్ తో పాటుగా CC కెమేరాల ఏర్పాటుకు మరియు ఆక్రమణలు తొలగించి గ్రీనరీ అభివృద్ధికి తగు చర్యలు తీసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచూ తీర్మానించడమైనది.**

104/104- CK రెడ్డి రోడ్డు నుండి RR పేటకు వెళ్ళే బుడమేరు కట్ట రోడ్డులో వందలాది ట్రాక్టర్ల చెత్త, వ్యర్థాలు పోసి బుడమేరును పూడ్చేస్తున్నారు. చుట్టుప్రక్కల ప్రజలు దుర్వాసనతో మరియు వాటికి ఆకతాయిలు నిప్పు పెట్టినప్పుడు వచ్చే పొగతో భరించలేకపోవుచున్నారు. వ్యర్థాలు పోయకుండా కంచె నిర్మించి, ప్రజలకు ఇబ్బంది రాకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.909 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.6, తేది.31-03-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.**

105/105- డివిజన్ లో ఉన్నటువంటి కౌతా సుబ్బారావు స్కూల్ ఎలెమెంటరీ మరియు హై స్కూల్ విద్యార్థులకు ఆడుకునేందుకు స్కూల్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశములో ఒక ప్లే గ్రౌండ్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యరడ్ల ఆంజనేయరెడ్డి, 40వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.817 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.3, తేది.31-03-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

106/106- 40వ డివిజన్ పరిధిలో ఉన్న SMA ఖుద్దూస్ మునిసిపల్ కార్పోరేషన్ హై స్కూల్ లో 6 నుండి 10వ తరగతి వరకు ఉర్దూ మరియు ఇంగ్లీష్ మీడియంలలో పాఠశాల నడుస్తున్నది. అయితే తరగతి గదులు 6 మాత్రమే ఉన్నవి. కొన్ని గదులలో 2 క్లాసులు నిర్వహించవలసి వస్తుంది. కావున, ఇక్కడ ఉన్న పాఠశాల భవనం పైన 2వ అంతస్తులో స్లాబు కానీ, రేకుల షెడ్డు కానీ నిర్మించి పిల్లలకు చదువు సజావుగా కొనసాగించేందుకు క్రొత్తగా నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.868 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా మంచినీటి, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.16, తేది.29-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

107/107- 5వ డివిజన్ లోని గంగిరెడ్డుల దిబ్బ వాటర్ ట్యాంక్ పై భాగము వద్ద గల ఇళ్ళకు (UGD) అండర్ గ్రౌండ్ పైపు లైన్ల సౌకర్యము కలుగజేయవలెను మరియు అరుళ్ నగర్ మొదటి రోడ్డులో ఉన్న ఇళ్ళకు మరియు మైత్రీ నగర్ మొదటి రోడ్ల నందలి ఇళ్ళకు కూడా (UGD) అండర్ గ్రౌండ్ పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.885 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా మంచినీటి, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.19, తేది.29-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

108/108- మొగల్రాజపురం బాలభాస్కర్ నగర్ నందు అండర్ గ్రౌండ్ డ్రైన్ నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.903 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా మంచినీటి, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.22, తేది.29-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

109/109- డివిజన్ లోని ప్రగతి నగర్ నందు మంచినీటి పైపు లైన్లు కొన్ని వీధులలో కలవు. మిగిలిన వీధులలో పైపు లైన్లు వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.82 గా ది.17-04-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.27, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

110/110- పాయకాపురం నూజివీడు రోడ్డు కండ్రిక IRR జంక్షన్ (భవానీ బార్) నందు స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ ఆరాధ్య దైవం శ్రీ Y.S.రాజశేఖర రెడ్డి గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా మరియు ఆ సర్కిల్ ను YSR సర్కిల్ గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.892 గా ది.19-02-2022న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.18, తేది.25-03-2022 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

111/111- 35వ డివిజన్ లో ఉన్న అన్ని వీధులకు నేమ్ ప్లేట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు అన్ని వీధులకు స్పీడ్ బ్రేకర్లు కూడా వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ది.17-05-2022 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

112/112- G.O.Rt.No.686, Dt: 09.11.2020 and G.O.Rt.No.487, Dt: 01.09.2021 of Health, Medical & Family Welfare (D1) Department నందు Dr.YSR URBAN CLINICS నిర్మాణము కొరకు 12 క్రొత్త భవనముల నిర్మాణము కొరకు ఒకొక్క భవనమునకు రూ.80.00 లక్షలకు పరిపాలనా ఆమోదము

ఇచ్చియున్నారు. G.O.Rt.No.722, Dt: 24.11.2020 of Health, Medical & Family Welfare (D1) Department నందు భవనముల యొక్క ప్లాన్ మరియు లే అవుటు మాత్రము ఇచ్చియున్నారు. వివరణాత్మక అంచనాలు జతపరచి యుండలేదు. ప్రభుత్వము వారు ఆమోదించిన ప్లానుకు 11 పనులకు SSR.2020-21 మరియు Ramalingeswara Nagar UPHC కు SSR.2021-22 ప్రకారము అంచనాలు తయారుచేసి ఒకొక్క భవనమునకు రూ.80.00 లక్షలకు టెండర్లు పిలవబడి గుత్తేదారులకు పనులు అప్పగించడమైనది. ప్రస్తుతము ఆ పనులు పురోగతి దశలో ఉన్నవి. పై అంచనాల యందు Electrification, Water-Supply, Sanitation and Painting లు పొందుపరచబడి యుండలేదు. Rotary Nagar (Kabela Housing) నందు చేపట్టిన భవనమునకు రూ.80.00 లక్షలు సరిపోవును. 11 క్రొత్త భవనములకు SSR.2021-22 ప్రకారము అదనపు అంచనాలు ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

**Rs. in Lakhs**

**1)**

| S. No. | Location of UHC | Administrative Sanction | Estimate Amount including finishing's | Additional amount required for finishing's | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Gunadala-01 (Vambay Colony) | 80.00 | 107.15 | 27.15 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 2 | Chuttugunta-02 (H.B.Colony) | 80.00 | 100.00 | 20.00 | Balance Amount Required for completion of supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 3 | Krishnalanka-07 (Dhobi Khana ) | 80.00 | 99.40 | 19.40 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 4 | Ayodhyanagar | 80.00 | 102.45 | 22.45 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 5 | Nagarjuna Nagar-01 (APIIC Colony) | 80.00 | 103.50 | 23.50 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 6 | Bhavanipuram-03 (Opp.to HWW) | 80.00 | 100.00 | 20.00 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | Chittinagar-05 (Circle-I office) | 80.00 | 101.50 | 21.50 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 8 | Devinagar-02 (Land belongs to Social Welfare / BC Department) | 80.00 | 105.15 | 25.15 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 9 | Ajith Singh Nagar-2 (Indira Naik Nagar) | 80.00 | 106.45 | 26.45 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 10 | Karmika Nagar (Gangiredduladib ba) | 80.00 | 99.90 | 19.90 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| 11 | Ramalingeswara Nagar-06 | 80.00 | 99.40 | 19.40 | Balance Amount Required for completion of Water supply, Electrification and Miscellaneous items such as Paintings etc., |
| | **Total** | **880.00** | **1124.90** | **244.90** | |

పైన తెలిపిన పనులకు అగు వ్యయము ఆమోదము కొరకు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి Lr.No.Rc.SE-129000/2019, Dt.01-02-2022 నందు లేఖ వ్రాయగా వారు Lr.No.111/SPMU-NUHM/2020, Dt:17.02.2022 నందు అదనపు బడ్జెట్ ఇచ్చుటకు వీలు పడదు అని తెలిపియున్నారు.

కావున అదనపు పనులను పూర్తి చేయుటకు అగు వ్యయము రూ.**244.90** లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు, కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ, వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది .

(Rc.SE-129000/2019)

113/113- విజయవాడ నగరపాలక సంస్థ 27వ డివిజన్ నందు STVR మున్సిపల్ హైస్కూలు నందు సుమారు 36 సంవత్సరాల క్రితం నిర్మించబడిన తూర్పు వైపు గల G+1 బ్లాక్ నందు 39.50 మీ. X 8.35 మీ. విస్తీర్ణములో (గ్రౌండ్ ఫ్లోర్ – 7 గదులు + మొదటి అంతస్తు – 7 గదులు) 14 తరగతి గదులు శిథిలావస్థకు చేరివున్నందున, సదరు భవనము తొలగించవలసి వున్నది. మరియు నాడు నేడు ఫేజ్-II నందు రూ.240.00 లక్షల అంచనా ఖర్చుతో అచ్చట మంజూరు కాబడిన G+2 18 నూతన తరగతి గదులు భవనము నిర్మించవలసి వున్నందున, పని అత్యవసర దృష్ట్యా సదరు శిథిలమైన తూర్పు వైపు గల బ్లాకును ఓపెన్ ఆక్షన్ పద్ధతిపై భవనమును తొలగించి శిథిలములను పూర్తిగా తొలగించి, సైటు క్లియర్ చేసి అప్పగించుటకుగాను, కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయర్ గారు, ముందుగా తీసుకున్న చర్యలు ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-107785/2022)

114/114- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల నందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కౌన్సిలు తీర్మానము నెం.45, తేది.30-10-2019 మరియు కౌన్సిలు తీర్మానము నెం.30, తేది.22-06-2020 ప్రకారం విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కంప్యూటర్ కు సంబంధించి M.S.Office వర్క్ మరియు కంప్యూటర్ కు సంబంధించి ఇతర విధులు నిర్వహించుచున్నారు.

G.O.Ms.No.7 Finance (HR.I-Plg&Policy) డిపార్టుమెంటు, తేది.17-01-2022 ప్రకారము గవర్నమెంట్ వారు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.15,000/-ల నుండి రూ.18,500/-లకు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు రూ.17,500/- ల నుండి రూ.21,500/-లకు ది.01-01-2022 నుండి వేతనములు పెంపుదల చేయుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల యొక్క కౌన్సిలు వారి తీర్మానము నెం.45, తేది.30-09-2020తో ముగిసినది. మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ల కౌన్సిలు తీర్మానము నెం.30, తేది.31-03-2021తో ముగిసినది.

అందుపై ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మంది మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ల కాలములను ఈ క్రింది విధముగా ర్యాటిఫై చేయవలసియున్నది. అందుకు తగిన వ్యయము ఈ క్రింది చూపబడినది.

| క్రమ సంఖ్య | హోదా మరియు నెంబరు | ర్యాటిఫై చేయవలసిన కాలము | నెలకు రూ. | మొత్తము వ్యయము |
|---|---|---|---|---|
| 1 | డేటా ఎంట్రీ ఆపరేటర్లు (51) | 01-10-2020 to 31-12-2021 | 15000x51x15 | Rs.1,14,75,000/- |
| 2 | | 01-01-2022 to 31-03-2022 | 18500x51x3 | Rs.28,30,500/- |
| 3 | డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు (2) | 01-04-2021 to 31-12-2021 | 17500X2X9 | Rs.3,15,000/- |
| 4 | | 01-01-2022 to 31-03-2022 | 21500X2X3 | Rs.1,29,000/- |

కావున, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మందిని ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు గల కాలమును కొనసాగించుటకును మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము ఒక్కొక్కరికి రూ.18,500/-లు చొప్పన పెంచుటకును, అందులకు 2022-2023 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.1,13,22,000/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు 2 మందికి ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు గల కాలమును కొనసాగించుటకును, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము ఒక్కొక్కరికి రూ.21,500/-లు చొప్పన పెంచుటకును అందులకు 2022-2023 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.5,16,000/-లకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C6-112947/2021)

115/115- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 46వ డివిజన్ నందు గల డా. కె.యల్. రావు పార్కును అభివృద్ధి పరచుటకు కౌన్సిల్ వారు C.R.No.MC/2021-2022/473, Dt.30-09-2021 ద్వారా రూ.200.00 లక్షలకు పరిపాలన ఆమోదము ఇచ్చియున్నారు. సదరు పనికి అంచనాలు తయారు చేసి టెండర్లు పిలుచుట జరిగినది. ఈ పనికి 4 సార్లు టెండర్లు పిలువగా ఏ కాంట్రాక్టరు పాల్గొనలేదు. అందువలన సదరు రూ.200.00 లక్షల పని అంచనాలను ఈ క్రింది విధముగా విభజించుచూ అంచనాలు తయారు చేయడమైనది (విజయవాడ నగర పాలక సంస్థ నిధులు).

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Providing greenery in Dr. K.L. Rao Park, 46th Division in Circle-I area | 49.50 |
| 2 | Providing Skating rink and repairs to boating channel and shed in Dr. K.L. Rao Park, 46th Division in Circle-I area | 48.90 |
| 3 | Providing pathways and play equipment in Dr. K.L. Rao Park, 46th Division in Circle-I area | 49.60 |
| 4 | Construction of entry plaza, Drain, Yoga platform in Dr. K.L. Rao Park, 46th Division in Circle-I area | 49.10 |

కావున, సదరు కౌన్సిల్ వారు ఆమోదించిన C.R.No.MC/2021-2022/473, Dt.30-09-2021 రూ.200.00 లక్షల పనిని పైన పేర్కొనిన 4 పనులుగా విభజించుటకు మరియు పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD-III(Parks)-116126/2022)

116/116- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలో మీటర్ల మేర మరియు ఫ్లై-ఓవర్స్ (24x7) వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్స్ చెత్త రహితముగా ఉంచుటకుగాను 180 మంది శానిటేషన్ వర్కర్లను కౌన్సిల్ వారి తీర్మానము నెం.404/2020-2021, తేది.15-07-2021 ప్రకారం APCOS ద్వారా విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2022తో ముగిసినది.

లిట్టర్ ఫ్రీ జోన్లలో పని చేయు వర్కర్లకు ప్రభుత్వము వారి ఆక్యుపేషనల్ హెల్త్ అలెవెన్సు (OHA) వర్తించదని తెలియచేయడమైనది.

కావున, పైన తెలిపిన లిట్టర్ ఫ్రీ జోన్లలో పారిశుద్ధ్య వర్కర్ల అవసరము ఉన్నందున సదరు వర్కర్లను మరియొక సంవత్సరము అనగా ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు కొనసాగించుటకు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, dt.17-01-2022 ప్రకారము ఒక వర్కరునకు నెలకు రూ.15,000/-లు చొప్పన పెంచినందున పెరిగిన వేతనము జనవరి-2022 నుండి మార్చి-2022 వరకు చెల్లించిన రూ.18.83 లక్షలు క్రమబద్ధీకరించుటకును మరియు ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు విధుల యందు కొనసాగించుటకు అందులకు వ్యయము రూ.3.80 కోట్లు 2022-2023 ఆర్థిక సంవత్సరము సాధారణ నిధులలో లిట్టర్ ఫ్రీ జోన్ వర్కర్ల వేతనముల క్రింద ప్రొవిజన్ కూడా చూపబడినదని తెలుపుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F2-120371/2020)

117/117- కౌన్సిల్ వారి తీర్మానము నెం.294/2021-22, తేది.15-07-2021 ను చదవడమైనది.

క్లీన్ ఆంధ్రప్రదేశ్ మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలో గల నివాస గృహములు, నివాసేతర వ్యాపార భవనాలు మరియు మురికివాడలుగా గుర్తించియున్న ప్రాంతములలో రోజు వారి తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను మూడు బుట్టలలో 100% నిర్వహించుటకు మరియు పరిసరాల పరిశుభ్రత, మురుగు కాలువల యందు సిల్ట్ తొలగించుటకు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీలలో పూడికల తొలగింపును నిర్వహించుటలో భాగముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నివాస గృహములు, నివాసేతర వ్యాపార భవనాల నుండి యూజరు ఛార్జీలు వసూలు చేయుటకు ప్రతిపాదన కౌన్సిలు వారు ముందుంచగా కౌన్సిల్ వారి తీర్మానము నెం.294/2021-22, తేది.15-07-2021 ప్రకారం నివాస గృహములు మరియు లేటు పేమెంటు ఫీజు అంశములను ఆమోదించియున్నారు.

సదరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి సూచనలు Memo No.4329936/UBS/2021, dt.15-06-2021 ప్రకారము నివాస గృహములతో పాటుగా నివాసేతర వ్యాపార భవనముల నుండి కూడా యూజరు ఛార్జీలు వసూలు చేయవలసియున్నది. కావున నివాసేతర వ్యాపార భవనముల నుండి యూజరు ఛార్జీలు వసూలు చేయుటకు గాను ముందస్తు కౌన్సిల్ వారి ఆమోదము కూడా తీసుకొనడమైనది. కావున సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై (క్రమబద్ధీకరించవలసినదిగా) కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F9-104181/2020)

118/118- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా / CMEY గ్రూపులలో 3274 మంది వర్కర్ల కౌన్సిలు తీర్మానము నెం.2020-2021/298, తేది.15-07-2021 ప్రకారం APCOS (ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్ సర్వీసెస్) ద్వారా విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు APCOS ద్వారా 3274 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు, ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి ఇంటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్ల లోకి ఎత్తుట, డ్రైన్ల సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకు గాను APCOS ద్వారా ఏర్పాటు చేయటమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులకు 3274 అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS వారి నియమ నిబంధనలకు లోబడి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

APCOS అవుట్ సోర్సింగ్ వర్కర్ల యొక్క ఒప్పంద కాలపరిమితి 31-03-2022 తో ముగిసినది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ APCOS ద్వారా సప్లై చేయబడిన 3274 మంది డ్వాక్వా / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము ఒక వర్కరుకు నెలకు రూ.15,000/- చొప్పున జనవరి 2022 నుండి వేతనము పెంచినందున జనవరి 2022 నుండి మార్చి-2022 వరకు పెంచిన వేతనము క్రింద చెల్లించిన రూ.3.42 కోట్లను క్రమబద్ధీకరించుటకు మరియు APCOS వారి నియమ నిబంధనల ప్రకారము మరియొక సంవత్సరము అనగా ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు పారిశుద్ధ్యపు పనులు నిర్వహించుటకుగాను కొనసాగించుటకును అందులకు అగు వ్యయము 2022-2023 ఆర్థిక సంవత్సరము సాధారణ నిధులలో డ్వాక్వా / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనముల క్రింద రూ.65 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియు, తెలుపుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F15-113014/2015)

119/119- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వాహణ కొరకు అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS 239 మందిని కౌన్సిల్ తీర్మానము నెం.419/2021-2022, తేది.15-07-2021 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS నందు 239 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవన శాఖలో పనులు (సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్లను పూర్తి చేయుట, అవసరమైన చోట్ల చెట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు) చేయుటకు గాను 239 అవుట్ సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్డ్ సర్వీసెస్ (APCOS) నందు పొందుపరచి వారి నియమ నిబంధనలకు లోబడి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.419/2021-2022, తేది.15-07-2021తో ముగిసినది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ నందు అవుట్ సోర్సింగ్ వర్కర్లు 239 మంది ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్ సర్వీసెస్ (APCOS) నిబంధనల ప్రకారం ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు కొనసాగించుటకు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు G.O.Ms.No.7, ది.17-01-2022 నుండి ఒక్కొక్క వర్కరుకు నెలకు రూ.15,000/- చొప్పున వేతనములు పెంచుట జరిగినది. సదరు పెంచిన వేతనము జనవరి-2022 నుండి ది.31-03-2022 వరకు రూ.25 లక్షలు క్రమబద్ధీకరించుటకు గాను మరియు ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు ఉద్యానవన విభాగం నిర్వహించుటకు, కొనసాగించుటకు అందులకు అగు వ్యయము 2022-23 ఆర్థిక సంవత్సరము సాధారణ నిధులలో APCOS అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనముల క్రింద రూ.5.10 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియూ, తెలుపుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.H1-127725/2015)

120/120- ది.17-04-2021న గల కౌన్సిల్ తీర్మానము నెం.C.R.No. MC/2021-22/270 చదవడమైనది. అందు ఈ క్రింది తెలిపిన ప్యానల్ ను అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు భర్తీ నిమిత్తము ఆమోదించియున్నారు.

| Sl. No. | Name of the Superintendents (Sarvasri) | Designation | Present Place of working | Date of Birth | Date of Appointment of as Superintendent | Social Status (Whether SC/ ST/ OC/BC | Date of Retirement @62yrs. | Whether graduate or not | Whether passed L.B.E. Test or not | Disciplinary cases pending if any with file Nos. | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | D. Venkateswara Rao | Manager | Establishment | 14/03/1963 | as Supdt. on 30-08-2014 As Addl. Accountant on 23-09-2020 | OC | 31/03/2025 | M.A. | Passed | - | - |
| 2 | B. Srinivasa Rao | Superintendent | UCD Section | 15/04/1965 | 30-08-2014 | BC-D | 30/04/2025 | M.A | Passed | Charges are pending in C&DMA office vide Roc No.R-759715/ 2018 / C1-1, Dt.17-12-2018 | - |
| 3 | K.V. Ramana | Superintendent | Secretary Cell | 01/01/1962 | 15-05-2015 AN | OC | 31/12/2021 | B.Com. | Passed | - | Physically Challenged & due for retirement on 31-12-2021 |

పై ప్యానల్ నందు వరుస నెం.**3**వారు ది.**29.04.2021** న చనిపోయినారు.

తదుపరి, శ్రీ **M.**రాజ్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ వారు ది.**11-01-2022**న గల అర్జీ నందు తాను డిగ్రీ అర్హతను కలిగియున్నానని తనను అసిస్టెంట్ కమీషనర్ పోస్టునందు నియమించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరగా వారు వారి **Memo No.C-1607927/D/2022, Dt.12-01-2022 of MA & UD (D) Department** వారు సదరు అర్జీని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. కావున, శ్రీ **M.**రాజ్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ వారు ది.**03.01.2022**న డిగ్రీ క్వాలిఫికేషన్ ను పొంది ప్రమోషన్ కి అర్హతలు సాధించినందున వారి పేరును అసిస్టెంట్ కమీషనర్ పోస్టుకు పరిగణనలోనికి తీసుకొనుట జరిగినది.

శ్రీ ఎం.రాజ్ కుమార్ గారు ది.**06.12.2012**న సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందియున్నారు. జూన్, **2014** నుండి అమలు అయ్యే విధముగా డిగ్రీ క్వాలిఫికేషన్ కలిగిన వారిని మాత్రమే తదుపరి ప్రమోషనుకు పరిగణనలోనికి తీసుకొనవలసినదిగా నిర్ణయించబడినది. ఈ విషయమై ప్రభుత్వము వారు ఇచ్చిన మెమోపై తదుపరి వివరణను **Memo No.F-MAU01-MUNA/517/2019-D/2019, Dt.01-10-2021** ద్వారా యిచ్చియున్నారు. సదరు మెమో పై కొందరు డిగ్రీ విద్యార్హత కలిగిన ఎంప్లాయిస్ గౌరవ హైకోర్ట్ నందు **WP No.25921/2021** ఫైల్ చేసి **Interim Direction** ను పొందియున్నారు. సదరు ఆర్డర్లు ఇంకనూ అమలులోనే వున్నవి. డిగ్రీ అర్హతను కోర్ట్ వారు నిర్ణయించిన యెడల శ్రీ ఎం.రాజ్ కుమార్ గారికి

**Rc.C1-134922/18 Eno.624470,** ది.**27.12.2019** న యిచ్చిన రెవిన్యూ ఆఫీసర్ ప్రమోషన్ వెనక్కి తీసుకొనవలసియున్నది. ఎందులకు అనగా శ్రీ ఎం. రాజ్ కుమార్ వారు ది.**03.01.2022** మాత్రమే డిగ్రీ అర్హత పొందియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థకు **G.O.Ms.No.322 MA, dt.14-06-1994** ద్వారా **3** రెవిన్యూ ఆఫీసర్ పోస్టులను 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేయుట జరిగినది. సదరు అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు మునిసిపల్ కమీషనర్ **2nd** గ్రేడ్ పోస్టులకు సమానమై ఉండి వాటిని నగరపాలక సంస్థకు చెందిన ఉద్యోగులతో మాత్రమే భర్తీ చేయవలసియున్నది.

ప్రస్తుతము, నగరపాలక సంస్థ నందు మంజూరైన **3** అసిస్టెంట్ కమీషనర్ పోస్టులలో ఒకటి శ్రీమతి ఎ. నాగ కుమారి, **AC-3**గా పనిచేయుచూ ది.**30-04-2021** మరియు శ్రీమతి ఐ.విజయ లక్ష్మి, **AC-1** గా పనిచేయుచూ ది.**31-12-2021** నాటికి పదవీ విరమణ చేసిన కారణముగా **2** ఖాళీలు ఏర్పడినవి.

ది డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు వారి లేఖ **Roc.No.8733/2015/A2-2,** తేది:**04-09-2015**న గల జతపరిచిన డ్రాఫ్ట్ సర్వీసు రూల్సు-**2013** ను అమలు చేసి దానిలో ఉన్న అర్హతల ప్రకారము ప్యానల్ తయారు చేయవలసినదిగా అదేశించిన ప్రకారము కౌన్సిల్ ద్వారా ప్యానల్ ను ప్రభుత్వము వారికి పంపుట జరుగుచున్నది.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరీ అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ మరియు సూపరింటెండెంట్ లుగా పనిచేయుచున్న వారి నుండి భర్తీ చేయవలసి ఉన్నది. కనీస విద్యార్హతగా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీ మరియు కనీసము **3** సంవత్సరములపాటు ఫీడర్ క్యాటగిరి అయిన సూపరింటెండెంట్ కేటగిరీ నందు పనిచేసి ఉండవలయును. సదరు పోస్టులు సూపరింటెండెంట్ పోస్ట్ కంటే పై కేడర్ అయినందున కౌన్సిలు వారి ఆమోదము అయిన తదుపరి ప్రభుత్వము వారిచే నియామకము చేయవలసి ఉన్నది. సదరు పోస్టులు రూ.54060-140540 **(RPS-2022)** పే స్కేల్స్ నందు కలవు.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన అసిస్టెంట్ కమీషనర్ క్యాటగిరి సంఖ్య మూడు **(3)** మాత్రమే ఉన్నందున **SC, ST** అడిక్వసి పరిశీలించవలసిన అవసరము లేదు.

కనుక, పై నిబంధన మేరకు సదరు పోస్టులకు ఫీడరు కేటగిరి అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ మరియు సూపరింటెండెంట్లుగా పనిచేయుచున్న వారి నుండి, **3** సంవత్సరములు నిండి, గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన ఈ క్రింది తెలిపిన అర్హత కలిగిన ముగ్గురితో కూడిన ప్యానల్ ను తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the Superintendents (Sarva sri) | Designation | Present Place of working | Date of Birth | Date of Appointment of as Superintendent | Social Status | Date of Retirement @62yrs. | Whether graduate or not | Whether passed L.B.E. Test or not | Disciplinary cases pending if any with file Nos. | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | M.Raj Kumar | R.O | Estates | 02/03/1962 | as Supdt. on 06-12-2012 As R.O. on 27-12-2019 | BC-D | 31/03/ 2024 | B.A | Passed | No Charges are pending. | Acquired Degree qualification on 03-01-2022. |
| 2 | D. Venkateswara Rao | Manager | Establishment | 14/03/ 1963 | as Supdt. on 30-08-2014 As Addl. Accountant on 23-09-2020 | OC | 31/03/ 2025 | M.A. | Passed | No Charges are pending. | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 | B. Sriniva sa Rao | Super intend ent | Secr etary Cell | 15/04/1965 | as Supdt. 30-08-2014 | BC-D | 30/04/ 2027 | M.A | Passe d | Charges are pending in C&DMA office vide Roc.No. R-759715/ 2018 C1-1, dt:17-12-2018. | As per the IA No.1/2021 in WP No. 12508/2021, date 09.07.2021, the Hon'ble APHC has issued interim orders to consider his name for promotion without reference to the Charge Memo. |

కావున, అసిస్టెంట్ కమీషనర్ పోస్టులను కౌన్సిలు వారి ఆమోదముతో ప్రభుత్వము వారిని భర్తీ చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.C1-5788/93 **--** E.No.16507)

121/121- విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివసించు వారిని మరియు రోడ్డును వెడల్పు చేసినప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోనికి రావు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామ పంచాయితి పరిధిలో ఉన్నది. కావున అక్కడ పార్డిశుద్ధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో షుమారుగా 40,000 మంది జనాభా నివసించుచున్న సదరు గ్రామ వాసులు నివసించు ప్రదేశములో రోడ్లు ఊడ్చుట, పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనందున అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణముగా 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రీ చొప్పున మొత్తము 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో సేవా దృక్పధముతో విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టి టెండరు ప్రక్రియ ద్వారా ఆయా కాంట్రాక్టర్ లకు కాలానుగుణముగా జక్కంపూడి ఏరియా నందు పార్డిశుద్ధ్య పనులు అప్పగించడమైనది.

కావున, సదరు పారిశుద్ధ్య పని నిమిత్తము ఒక సంవత్సర కాలమునకు గాను 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రీని కలుపుకొని మొత్తము 41 మందికి ప్రస్తుతము DWCUA/CMEY (APCOS) వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక వర్కరునకు రూ.12,000/- మరియు ESI @ 3.25% మరియు EPF 13% చొప్పున మరియు కాంట్రాక్టర్ కమిషన్ 5% ప్రొవిజన్ ప్రకారము ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,96,583/- కాగా ఒక సంవత్సర కాలమునకు రూ.71,59,000/-లు చొప్పున గత సంవత్సర కాలమునకు సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి వ్యయము చేయుటకు ఆమోదము పొందడమైనది.

కాగా కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి సర్క్యులర్ నెం.Roc.No.3908722/2020/B1, dt.15-10-2020 ప్రకారము కాంట్రాక్టు వర్కర్లకు APCOS ద్వారా వేతనములు చెల్లించవలసియున్నది. కానీ, జక్కంపూడి ఏరియా నగరపాలక సంస్థ పరిధిలో లేనందున మరియు జక్కంపూడి గ్రామ పంచాయితీగా ఉన్నందున, ఆయా వర్కర్లను APCOS నందు విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నమోదు చేయుటకు ప్రాంతీయ, సాంకేతిక తదితర ఇబ్బందులు ఏర్పడుచున్నవి.

కావున, ఆయా పారిశుద్ధ్య కార్మికుల విషయములో గతములో కౌన్సిల్ వారు తీర్మానము నెం.402, ది.15-07-2021 ప్రకారము ఆరు నెలల కాలమునకు నగరపాలక సంస్థ ద్వారా వేతనములు చెల్లించుటకు అనుమతి ఇచ్చియున్నారు. సదరు కాలమునకు e-procurement ద్వారా టెండర్లు పిలుచుటకు సదరు

ప్రక్రియ పూర్తి అయ్యే నాటికి ఆరు నెలల కాలము పూర్తి అయినప్పటికీ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.3/92, dt.05-11-2021 ప్రకారము ఆరు నెలల కాలమునకు M/s.Indian Security Force వారికి Rc.F2-108391/2020, ది.07-01-2022 ప్రకారము Letter of Acceptance జారీ చేయడమైనది. సదరు కాలపరిమితి ది.06-06-2022 నాటికి ముగియనున్నది. ఈ ఆరు నెలల కాలమునకు అగు వ్యయము రూ.35,79,500/-లు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వ్యయము చేయుటకు ఆమోదము కోరడమైనది.

కాగా, జక్కంపూడి YSR కాలనీ పారిశుద్ధ్య పనివార్ల అభ్యర్ధన మేరకు గౌరవనీయ విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ గారు ఒక సవత్సర కాలము వరకు వారి సేవలను ఉపయోగించుకొనుటకు రాబోవు కౌన్సిల్ సమావేశము నందు ప్రతిపాదనలు చేయవలసినదిగా కోరియున్నారు.

కావున, జక్కంపూడి కాలనీ నందు మరియొక సంవత్సరము పాటు పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు గాను Rs.12,000/- per month మరియు ESI @ 3.25% మరియు EPF 13% మరియు కాంట్రాక్టర్ కమిషన్ 5% ప్రొవిజన్ ప్రకారము ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,96,683/-లు చొప్పున ఒక సంవత్సర కాలమునకు అగు వ్యయము రూ.71,59,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి వ్యయము మంజూరు చేయుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-108391/2020)

122/122- ప్రభుత్వ విద్యా విధానములో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు / స్థానిక సంస్థల పాఠశాలలలో శాశ్వతంగా Absorb అగుటకు సుముఖముగా వున్న ఎయిడెడ్ టీచర్లకు వెబ్ ఆప్షన్ల ద్వారా ప్రభుత్వ ఆదేశముల మేరకు కౌన్సిలింగు నిర్వహించబడి వారి వారి సీనియారిటీని అనుసరించి ఈ దిగువ తెలిపిన విధముగా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు డైరెక్ట్ రిక్రూట్మెంట్ నిమిత్తము ఖాళీగా ఉన్న SGT మరియు స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల యందు ఎయిడెడ్ స్కూల్ టీచర్లు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు శాశ్వత ప్రాతిపదికన ది.28-03-2022 వారు కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేసుకొనిన పాఠశాలల యందు రిపోర్టు చేసినారు. మరియు సదరు ఎయిడెడ్ స్కూల్ టీచర్లు dt.28-03-2022 నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు శాశ్వత ప్రాతిపదికన Absorb అగుట జరిగినది. సదరు Absorb కాబడిన టీచర్ల వివరములు ఈ క్రింది విధముగా కలవు.

| | | |
|---|---|---|
| SGT **(Telugu)** | : | 38 Nos. |
| School Assistants (Physical Science) | : | 1 No. |
| School Assistants (Biological Science) | : | 3 Nos. |
| School Assistants (Social Studies) | : | 5 Nos. |
| School Assistant (Sanskrit) | : | 1 No. |
| Drawing Teacher | : | 1 No. |
| Craft Teacher | : | 1 No. |
| **Total** | : | **50 Nos** |

కావున సదరు విషయమును మునిసిపల్ కౌన్సిల్ దృష్టికి సమాచారం నిమిత్తం తెలియపరచడమైనది.

(Rc.K2-103063/2022)

123/123- తేది.20-04-2022 నాడు శ్రీ జె.మురళి, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్, గౌరవ ప్రభుత్వ సలహాదారు, స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గారు వి.ఎం.సి పటమట లంక హై స్కూల్ ను సందర్శించి నాడు-నేడు Phase-II నందు మంజూరు అయిన 20 Nos. అదనపు తరగతి గదులలో సదరు VMC Patamatalanka హై స్కూల్ నందు 11 అదనపు తరగతి గదులు కట్టుటకు మాత్రమే అవకాశము కలదు అని మరియు మిగిలిన 9 అదనపు తరగతులను అక్కడకు చాలా దగ్గరలో ఉన్న జిల్లా పరిషద్ బాలికల హై స్కూల్ నందు కట్టవలసినదిగా తమ సలహాను School Register నందు Report ద్వారా తెలియజేసినారు మరియు సదరు వి.ఎం.సి పటమట లంక హై స్కూల్ మరియు ఎలిమెంటరీ పాఠశాలలు (700+423) 1123 స్టూడెంట్లతో నడుస్తున్నది. ప్రస్తుతము సదరు హై స్కూల్ షిఫ్ట్ పద్ధతిలో కిక్కిరిసిన విద్యార్ధులతో shift సిస్టం ద్వారా నడుస్తున్నందున వచ్చే విద్యా

సంవత్సరము నుండి 3 నుండి 10వ తరగతుల వరకు ఉన్న బాలికలను పక్కనే ఉన్న జిల్లా పరిషద్ బాలికల పాఠశాలకు shift చేయవలసినదిగా తమ రిపోర్టు నందు తెలియపరిచినారు.

కావున, VMC Patamtalanka ఎలిమెంటరీ పాఠశాలను 1st మరియు 2nd తరగతులకు బాలురు మరియు బాలికలతో యధావిధిగా నడుపుటకు మరియు వచ్చే విద్యా సంవత్సరము 2022-23 నుండి వి.ఎం.సి. పటమటలంక పాఠశాలను బాలుర పాఠశాలగా మార్చుటకు శ్రీయుత ప్రభుత్వ సలహాదారు ఇచ్చిన రిపోర్టును కౌన్సిల్ కు అనుమతి కొరకు తెలియచేయడమైనది.

(Rc.K2-108154/2022)

124/124- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు పనిచేయుచున్న శ్రీమతి మేకా నాగ నీలిమ, SGT, సి.హెచ్. వి.ఆర్. మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూల్, బ్రహ్మానందరెడ్డి నగర్, విజయవాడ మరియు శ్రీమతి కె. రాజ్యలక్ష్మి, **SGT, GVMC** ఎలిమెంటరీ స్కూల్, **KN** పాలెం, శ్రీహరిపురం, విశాఖపట్నం ఇద్దరు టీచర్లు తమ తమ వ్యక్తిగత కారణముల వలన ఒకరికొకరు పరస్పర బదిలీలపై ట్రాన్స్ఫర్ కొరకు దరఖాస్తు చేసికొని యున్నారు మరియు **No Objection Certificate** కొరకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ మరియు GVMC కమీషనర్ గార్లకు దరఖాస్తు చేసుకొనియున్నారు.

కావున సదరు ఇద్దరు టీచర్ల పరస్పర బదిలీల కొరకు ఇద్దరు టీచర్లు తమ తమ సీనియారిటీ ను కోల్పోవుటకు సిద్ధంగా ఉన్న విషయమును తెలియచేసియున్నారు. ఇద్దరికీ **10** సంవత్సరముల సర్వీస్ నిండి యున్నది. కనుక సదరు ఇద్దరు **SGT** టీచర్ల పరస్పర బదిలీ కొరకు **NOC** జారీ కొరకు మరియు ప్రభుత్వానికి తదుపరి చర్యలు తీసుకొనుటకు గాను ప్రతిపాదనలు పంపుటకు మునిసిపల్ కార్పోరేషన్ విజయవాడ అనుమతి కోరడమైనది.

(Rc.K2-104739/2021)

125/125- శ్రీయుత కమీషనర్ మరియు డైరెక్టర్, పుర పరిపాలన శాఖ, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి గారు శ్రీమతి మద్ది గీతా రాణి, సెకండరీ గ్రేడ్ టీచర్, వి.ఎం.సి. ప్రైమరీ స్కూల్, మాచవరం మరియు శ్రీమతి మొహమ్మద్ రజియా బేగం, **SGT,** పోస్టల్ కాలనీ మునిసిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు మునిసిపల్ కార్పోరేషన్ గార్ల దరఖాస్తులు జతపరచుచూ శ్రీమతి మద్ది గీతా రాణి, **SGT** గారి భర్త ఏలూరు మున్సిపాలిటీ నందు వార్డ్ పరిపాలన కార్యదర్శిగా పని చేయుచున్నారనియు అదే విధంగా శ్రీమతి ఎండి. రజియా బేగం, **SGT,** పోస్టల్ కాలనీ మునిసిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు మునిసిపల్ కార్పోరేషన్ గారి భర్త విజయవాడ నందు నివసిస్తూ వృత్తి రీత్యా జీవనం కొనసాగిస్తున్నందున ఇరువురు పరస్పరం బదిలీ కొరకు దరఖాస్తు చేసుకున్నందున సదరు పరస్పర బదిలీలకు అనుమతి తెల్పుతూ కౌన్సిల్ తీర్మానమును పంపవలసినదిగా తదుపరి చర్యలు పంపవలసినదిగా కోరియున్నారు.

సదరు దరఖాస్తుల ప్రకారము విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ఇరువురి పరస్పర బదిలీల కొరకు అనగా శ్రీమతి మద్ది గీతా రాణి, సెకండరీ గ్రేడ్ టీచర్, వి.ఎం.సి. ప్రైమరీ స్కూల్, మాచవరం గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నుండి ఏలూరు పురపాలక సంఘమునకు మరియు శ్రీమతి ఎండి. రజియా బేగం, **SGT,** పోస్టల్ కాలనీ మునిసిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు మునిసిపల్ కార్పోరేషన్ గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నకు బదిలీలకు అనుమతి తెల్పుతూ కౌన్సిల్ తీర్మానం చేయవలసి యున్నది మరియు **No Objection Certificate** జారీ చేయుచూ ప్రతిపాదనలను ప్రభుత్వమునకు తదుపరి చర్యల నిమిత్తం పంపవలసి యున్నది.

కావున పైన తెలిపిన విధంగా శ్రీమతి మద్ది గీతా రాణి, సెకండరీ గ్రేడ్ టీచర్, వి.ఎం.సి. ప్రైమరీ స్కూల్, మాచవరం మరియు శ్రీమతి ఎండి. రజియా బేగం, **SGT,** పోస్టల్ కాలనీ మునిసిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు మునిసిపల్ కార్పోరేషన్ గారి పరస్పర బదిలీల కొరకు **No Objection Certificates** జారీ చేయునిమిత్తం మరియు ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు గాను మునిసిపల్ కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-104739/2021)

126/126- కౌన్సిల్ నకు తెలియచేయునది ఏమనగా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు ఉన్న వివిధ పాఠశాలలలో పనిచేయుచున్న ప్రస్తుతము టైం స్కేల్ NMRs **17 Nos.**కు **2011** సంవత్సరము నుండి **PRC** టైం స్కేల్ నందు మినిమం **PAY** + **DA** మరియు **G.O.142, DT.27.08.2018**ను అనుసరించి సెప్టెంబర్, **2021** నుండి టైం స్కేల్ **PAY**నకు అర్హత కలిగిన **7 Nos.** ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు **PRC**-**2015** మినిమం పే అమలు చేయుట జరుగుచున్నది.

**2022** నందు రివిజన్ ఆఫ్ పే స్కేల్స్, **2022**నకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ కాబడినవి. ఈ తెలిపిన Time Scale NMRs మరియు ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు **PRC**-**2022** మినిమమ్ పే అమలు చేయవలసియున్నది.

| *Sl. No.* | *Name of the Time Scale NMRs* ***/ Full time contingent employees*** | *Present Pay being given in PRC-2015 Scales* | *Revised Minimum Time Scale as per G.O.Ms.1, Dated:17.1.2022 in Revised Pay Scales, 2022.* |
|---|---|---|---|
| **Time Scale NMRs:** | | | |
| 1 | శ్రీ షేక్ చిన సైదులు | Rs.13,000 + DA<br>In Time Scales of Rs.13000/- – Rs.40270/- | Rs.20000/- + DA<br>In the Time Scales of Rs.20,000 – Rs.61,960/- |
| **2** | శ్రీ మట్టిపల్లి విమలమ్మ | **-do-** | **-do-** |
| **3** | శ్రీమతి కోడలమా బేబీ రాణి | **-do-** | **-do-** |
| **4** | శ్రీ ఎం. రామారావు | **-do-** | **-do-** |
| **5** | శ్రీమతి పి. మేరీ కుమారి | **-do-** | **-do-** |
| **6** | శ్రీమతి కంకణాల కృష్ణవేణి | **-do-** | **-do-** |
| **7** | శ్రీమతి పి.నాగమణి | **-do-** | **-do-** |
| **8** | శ్రీమతి ఆర్.ఎల్.ఆర్.ఎల్. కుమారి | **-do-** | **-do-** |
| **9** | శ్రీమతి యెన్నెంటి దుర్గాంబ | **-do-** | **-do-** |
| **10** | శ్రీమతి ముని బంగారమ్మ | **-do-** | **-do-** |
| **11** | శ్రీమతి కురిసేటి లక్ష్మి | **-do-** | **-do-** |
| **Full time Contigent Employees:** | | | |
| **12** | శ్రీ వర్ల కృష్ణ | Rs.13,000/-<br>In Time Scales of RS.13000/- – Rs.40270/- | Rs.20000/-<br>In the Time Scales of Rs.20,000 – Rs.61,960/- |
| **13** | శ్రీ కె. త్రినాధ రావు | **-do-** | **-do-** |
| **14** | శ్రీ డి. పాపా రావు | **-do-** | **-do-** |
| **15** | శ్రీ వి.నాగ శ్రీనివాసు | **-do-** | **-do-** |
| **16** | శ్రీ దామెర్ల ఆనంద్ | **-do-** | **-do-** |
| **17** | శ్రీమతి కన్న కనకాంబరం | **-do-** | **-do-** |
| **18** | శ్రీమతి పి. జ్యోతి | **-do-** | **-do-** |

సదరు ఉత్తర్వులందు **PRC**-**20**15 నందు ఉన్న Minimum **P**ay నకు అర్హత కలిగిన ఉద్యోగులకు **PRC**-**2022** నందు ఉన్న మినిమం **PAY** వర్తించబడునని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ కాబడినందున, ఈ దిగువ తెలిపిన టైం స్కేల్ **NMR**లకు **(11 Nos.)** **PRC**-**2022** నందు మినిమం **Pay Rs.20,000/-** + **DA** మరియు **7 Nos.** ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు **PRC**-**2022** నందు **January, 2022** నుండి మినిమం **PAY** అమలు కొరకు మరియు వేతనముల పెంపుదలకు అవసరమైన అదనపు మొత్తమును మునిసిపల్ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-108243/2022)

127/127- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగము ప్రాజెక్టు డివిజన్స్ పరిధిలో JnNURM పథకము క్రింద చేపట్టబడిన వివిధ పనులలో పూర్తి కాబడినవి మరియు పూర్తి అగు దశలో వున్న వివిధ పనులకు చెల్లించవలసిన కాంట్రాక్టు బిల్లులు పెండిగులో వున్నవి. 2017 సం. నందు JnNURM పథకము ముగించినట్లుగా Mo&UD, GoI వారు లేఖ సంఖ్య K-14012/39(16)/2006-NURM-II, మార్చి 2017 తెలియజేసినందున సదరు పథకము నందు చేపట్టబడిన పనులకు నిధులు నిలిపి వేసినందున, ఈ దిగువ తెలిపిన పనులకు గాను ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ప్రకారము ఇంకనూ బిల్లులు చెల్లించవలసివున్నది.

| **Sl. No.** | **Name of work** | **Estimate Amount Rs. in Lakhs** | **Name of the Agency** | **Expenditure incurred so far Rs. in Lakhs** | **Amount to be Paid Rs. In Lakhs** | **Remarks** |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
140/140- కాళేశ్వరరావు మార్కెట్ సులభ కాంప్లెక్స్ నిరుపయోగముగా ఉన్నది. సదరు కాంప్లెక్స్ నుండి చెడు వాసనతో అందరు వ్యాపారస్తులు, ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. స్థానిక కార్పోరేటర్ శ్రీ మండేపూడి ఛటర్జీ గారు ఈ విషయముపై అధికారులకు సూచించినారు. కావున, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.17-05-2022 మంగళవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

సభ్యుల హాజరు

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,** | 33) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| | మేయరు మరియు సభాధ్యక్షులు. | 34) | శ్రీ బాలి గోవిందు |
| | | 35) | శ్రీ మండేపూడి ఛటర్జీ |
| 2) | **శ్రీమతి బెల్లం దుర్గ,** | 36) | శ్రీమతి షేక్ రహమతున్నీసా |
| | డిప్యూటీ మేయరు. | 37) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ |
| | | 38) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 3) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,** | 39) | శ్రీ ఎమ్ డి. ఇర్ఫాన్ |
| | డిప్యూటీ మేయరు. | 40) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| | | 41) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 4) | శ్రీమతి ఉద్దంటి సునీత | 42) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 43) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 44) | శ్రీమతి గోదావరి గంగ |
| 7) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 45) | శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి |
| 8) | శ్రీ కలపాల అంబేద్కర్ | 46) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 9) | శ్రీ వియ్యపు అమరనాథ్ | 47) | శ్రీ బోయి సత్యబాబు |
| 10) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 48) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 11) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 49) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 12) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 50) | శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్ |
| 13) | కుమారి కేశినేని శ్వేతా చౌదరి | 51) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 14) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 52) | శ్రీ యలకల చలపతి రావు |
| 15) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 53) | శ్రీమతి ఇసరపు దేవి |
| 16) | శ్రీ చింతల సాంబశివ రావు | 54) | శ్రీమతి మొహమ్మద్ షాహీనా సుల్తానా |
| 17) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 55) | శ్రీమతి కంచి దుర్గ |
| 18) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 56) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 19) | శ్రీ వెంకట సత్యనారాయణ | 57) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 20) | శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్ | 58) | శ్రీమతి యర్రగోర్ల తిరుపతమ్మ |
| 21) | శ్రీ అడపా శేషగిరి | | |
| 22) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | | **కో-ఆప్టెడ్ మెంబర్లు:** |
| 23) | శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 24) | శ్రీమతి కుక్కల అనిత | 2) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 25) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 3) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 26) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | 4) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 27) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | 5) | శ్రీమతి జి.సుభాషిణి |
| 28) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | | |
| 29) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | | |
| 30) | శ్రీమతి పెనుమత్స శిరీష | | |
| 31) | శ్రీ చన్నగిరి రామమోహన రావు | | |
| 32) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి | | |

**ఎక్స్-అఫీషియో సభ్యులు:**

| | |
|---|---|
| 1) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 3) | శ్రీ ఎమ్ డి. రుహుల్లా, శాసన మండలి సభ్యులు. |

సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/1 | ధృవపరచడమైనది. |
| 2/2 | ప్రశ్నలు – జవాబులు. |
| 3/3 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 4/4 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5/5 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 6/6 | ర్యాటిఫై చేయడమైనది. |
| 7/7 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 8/8 | DMHO గారికి రిఫర్ చేయడమైనది. |
| 9/9 | కంటిన్యుటీ లేదు కావున తిరస్కరించడమైనది. |
| 10/10 | కార్పొరేషన్ పరిధిలోని అంశము కాదని తెలియజేయడమైనది. |
| 11/11 | సదరు స్థలము JD నగర్ కు చెందిన ఓపెన్ స్పేస్ అని అందులో సదరు నిర్మాణము చేయుటకు అవకాశము లేదని తెలియజేయడమైనది. |
| 12/12 | సదరు స్థలము గతములో పార్కుకు కేటాయించడమైనది. కావున, కమ్యూనిటీ హాల్ నకు, జిమ్ నకు కేటాయించుటకు అవకాశము లేదని తెలియజేయడమైనది. |
| 13/13 | సదరు అంశముపై ఆఫీసు వారి అంచనాలతో 134వ అంశములో అంచనాలు సమర్పించడమైనది. |
| 14/14 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 15/15 | పరిశీలించి మార్చబడును. |
| 16/16 | 2021 డిసెంబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో YSR బీమా పథకం కొనసాగించుచున్నది. గతములో YSR బీమా పథకమును రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము నిధులతో కొనసాగించినది. కరోనా కాలం నుంచి ఈ పథకమునకు కేంద్ర ప్రభుత్వము నుంచి నిధులు రావడం లేదు. |
| 17/17 | తిరస్కరించడమైనది. |
| 18/18 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 19/19 | పేదవారిపై భారము పడకుండా స్లాబు విధానము ప్రవేశపెట్టడం జరిగినది. |
| 20/20 | ప్లాస్టిక్ బ్యాగ్ లు, వస్తువుల వాడకం తగ్గించడానికి అనేక రకాల చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మరియు ప్రజలని చైతన్యపరచడానికి మన కార్పోరేషన్ ద్వారా అనేక రకాల ర్యాలీలను నిర్వహించడం జరిగింది. |
| 21/21 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 22/22 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 23/23 | మేయరు గారు, కమీషనర్ గారు కాంట్రాక్టర్ లతో అనేక దఫాలు చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలను తీసుకోవడం జరిగినది. తదుపరి కాంట్రాక్టర్లు ఈ మధ్యకాలంలో టెండర్లు వేయడానికి ముందుకు వచ్చుచున్నారని సభ్యులకు తెలియజేయడమైనది. |
| 24/24 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 25/25 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 26/26 | స్పెషల్ టీమ్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుచున్నది. |
| 27/27 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 28/28 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 29/29 | అనువైన స్థలమును పరిశీలించి అతిధి గృహము నిర్మాణమునకు వీలైనంత తొందరగా చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 30/30 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 31/31 | APCOS ద్వారా 120 మందిని నియమించుటకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలియజేయడమైనది. |
| 32/32 | ఆమోదించడమైనది. |
| 33/33 | మేయరు గారు, కమీషనర్ గారు కాంట్రాక్టర్లతో అనేక దఫాలు చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలను తీసుకోవడం జరిగినది. తదుపరి కాంట్రాక్టర్లు ఈ మధ్య కాలములో టెండర్లు వేయటానికి ముందుకు వచ్చుచున్నారని సభ్యులకు తెలియజేయడమైనది. |
| 34/34 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 35/35 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 36/36 | KT రోడ్డు నిర్మాణము పూర్తి అయిన పిదప సైడు రోడ్డులను ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 37/37 | APCOS ద్వారా 120 మందిని నియమించుటకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడమైనది. |
| 38/38 & 40/40 | కార్పోరేటర్స్ కు సంబధించిన వాట్స్ అప్ గ్రూప్ ద్వారా టెండర్స్ కు సంబంధించిన సమాచారమును పంపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 39/39 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 41/41 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 42/42 నుండి 73/73 వరకు | ప్రత్యేక కమిటీ వారు సూచించిన తీర్మానమును రికార్డు చేయడమైనది. |
| 74/74 | మన పరిధిలో లేని అంశము కావున సదరు అంశమును తిరస్కరించడమైనది. |
| 75/75 | మన పరిధిలో లేని అంశము కావున సదరు అంశము ను తిరస్కరించడమైనది. |
| 76/76 | పేదవారి పై భారము పడకుండా స్లాబ్ విధానము ప్రవేశపెట్టడం జరిగినది. |
| 77/77 | ఈ అంశము రెవిన్యూ డిపార్టుమెంటు పరిధిలో ఉన్నదని తెలియజేయడమైనది. |
| 78/78 | సదరు స్థలమును వెంటనే స్వాధీనము చేసుకొని పార్కుగా మరియు రోడ్డుగా అభివృద్ధి చేయడానికి, ఆ స్థలములో నివసించుచున్న వ్యక్తి WP.No.24403/2021 తో కోర్టులో వేసి ఉండటం వలన కేసు ఉపసంహరించుకున్న పిదప JnNURM లో ఇల్లు ఇచ్చుటకు తిర్మానించడమైనది. |
| 79/79 | స్కూల్ కమిటీ సూచనలతో తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 80/80 | తిరస్కరించడమైనది. |
| 81/81 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 82/82 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |

| | |
|---|---|
| 83/83 | APCOS ద్వారా 120 మందిని నియమించుటకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలియజేయడమైనది. |
| 84/84 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 85/85 | కంపెనీ వారికి బకాయి బిల్లులు మొత్తము చెల్లించడమైనది. |
| 86/86 & 90/90 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది. |
| 87/87 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 88/88 | APCOS ద్వారా 120 మందిని నియమించుటకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలియజేయడమైనది. |
| 89/89 | స్కూల్ కమిటీ సూచనలతో తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 91/91 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 92/92 | ఈ అంశముపై సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది. |
| 93/93 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 94/94 | ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 95/95 నుండి 111/111 వరకు | ప్రత్యేక కమిటీ వారు సూచించిన తీర్మానమును రికార్డు చేయడమైనది. |
| 112/112 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 113/113 | ర్యాటిఫై చేయడమైనది. |
| 114/114 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 115/115 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 116/116 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 117/117 | ర్యాటిఫై చేయడమైనది. |
| 118/118 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 119/119 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 120/120 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 121/121 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 122/122 | సమాచారము రికార్డు చేయడమైనది. |
| 123/123 | ప్రభుత్వ సలహాదారుడు ఇచ్చిన రిపోర్టును ఆమోదించడమైనది. |
| 124/124 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 125/125 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 126/126 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 127/127 | ప్రభుత్వ గ్రాంట్ నుండి మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 128/128 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 129/129 | రికార్డ్ చేయడమైనది. |
| 130/130 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 131/131 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 132/132 | ఆఫీసు సూచనలో ప్రతిపాదించిన అంశం ఒకటిపై చదరపు గజం ఒక్కింటికి రేటు రూ.100/-లుగా నిర్ణయిస్తూ తీర్మానించటమైనది. అంశం రెండు మరియు మూడు లపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించడమైనది. |
| 133/133 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 134/134 | ఆమోదించడమైనది. |
| 135/135 | రికార్డు చేయడమైనది. |
| 136/136 | స్పెషల్ కమిటీకి రిఫర్ చేయడమైనది. |
| 137/137 | స్పెషల్ కమిటీకి రిఫర్ చేయడమైనది. |
| 138/138 | ధ్యాన మందిరం నిర్మాణానికి శ్రీ చదలవాడ భాను ప్రసాద్ గారు తన వంతు సహకారముగా రూ.5,00,000/-లు యిచ్చుటకు అంగీకరించినందున, ఈ ప్రతిపాదనను స్పెషల్ కమిటీకి రిఫర్ చేయడమైనది. |
| 139/139 | స్పెషల్ కమిటీకి రిఫర్ చేయడమైనది. |
| 140/140 | సులభ కాంప్లెక్స్ ను తొలగించుటకు అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.01-05 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,

మేయరు మరియు సభాధ్యక్షులు,

విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ i/c,

విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండాలోని 135వ అంశమునకు అనుబంధము:-

**ది.17-02-2022 వ తేది గల కౌన్సిల్ తీర్మానము నెం.712 ప్రకారము ఆఫీస్ రిమార్కులు కోరబడిన తీర్మానములపై ఆఫీస్ రిమార్కులు సమర్పించడమైనది**

**కౌన్సిల్ సమావేశపు తేది: 17-04-2021:**

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

11/11- మునిసిపల్ కార్పోరేషన్ చట్టం 1955 లోని ఆస్థిపన్ను విధింపు విధానానికి సంబంధించిన సెక్షన్ లను సవరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 23 నవంబరు 2020 తేదీన ఆర్డినెన్సు నంబరు 16/2020 ను జారీ చేసింది. తదుపరి అసెంబ్లీ సమావేశాలలో సదరు ఆర్డినెన్సును ఆమోదించియున్నారు. ఈ చట్ట సవరణలకు అనుగుణంగా రూల్స్ ను ప్రకటిస్తూ G.O.No.198, dt.24-11-2020 ద్వారా జారీచేసి యున్నారు. 2021 ఏప్రిల్ నుండి ఈ చట్ట సవరణలు అమలులోకి రాబోతున్నాయి. ఇప్పటివరకు ఆస్థిపన్ను అద్దె విలువలలో భాగంగా లెక్కించేవారు. ఈ నూతన చట్ట సవరణ ప్రకారం ఆస్థిపన్నును ఆస్థి విలువలో భాగంగా లెక్కిస్తారు. ఈ చట్ట సవరణల వలన ఆస్థిపన్ను రెట్టింపు నుండి 10 రెట్లు ఆ పైన కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ చట్ట సవరణల ప్రకారం ఆస్థిపన్నును రిజిస్ట్రార్ ఆఫీసు విలువలతో అనుసంధానం చేయటం వలన రిజిస్ట్రార్ ఆఫీసులో ఆస్థి విలువలు పెరిగిన ప్రతిసారి ఆస్థిపన్ను కూడా పెరుగుతుంది. అంటే 5 సంవత్సరాలకొకసారి రివిజన్ చేయవలసిన ఆస్థి పన్ను దాదాపు ప్రతి ఏటా పెరుగుతుంది. ఈ ఆస్థిపన్ను ఆధారంగా నీటి చార్జీలు, డ్రైనేజి ఛార్జీలు పెరుగుతాయి. ఇది నగరంలో గృహ యజమానులకు, అద్దెదారులకు, అందరికీ భారంగా మారుతుంది. అందువలన మునిసిపల్ కార్పోరేషన్స్ చట్టం 1955కు చేసిన సదరు చట్ట సవరణలను రద్దు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కౌన్సిల్ ముందు తీర్మానం ప్రతిపాదించటమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: ఈ అంశము స్టేట్ గవర్నమెంట్ పాలసీ నిర్ణయము అయినందున ది.28-07-2021వ తేదిన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశము నందు చర్చించి తీర్మానము నెం.426 ద్వారా సి.వి. సిస్టమ్ విధానమును ది.01-04-2021 నుండి రెసిడెన్సియల్ బిల్డింగ్ లపై 0.13%, నాన్-రెసిడెన్సియల్ బిల్డింగ్ లపై 0.30%, ఖాళీ స్థలములపై 0.50% చొప్పున అమలు చేయుట జరుగుచున్నది.

12/12- భారతదేశమునకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు “ఆజాద్ కా అమృత్ మహోత్సవం” పేరుతో వేడుకలు నిర్వహిస్తున్నవి. ఈ మహోత్సవాలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్ణయించబడిన నగరాలలో విజయవాడ నగరం ఉన్నది.

భారత దేశమునకు స్వాతంత్ర్యం సాధన పోరాటానికి నాయకత్వం వహించి నడిపించినందున మన జాతిపిత మహాత్మా గాంధి గారి నిలువెత్తు కాంస్య విగ్రహం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం పడమర వైపు గతంలో ఏర్పాటు చేయడం మరియు రాజీవ్ గాంధీ

పార్కు ఎదుట కృష్ణానది ప్రక్కన స్వాతంత్ర్య సమర యోధుల స్మారక చిహ్నా భవనం నిర్మించిన చరిత్రకారుల విజయగాధల మ్యూజియంగా కొనసాగించిన చరిత్ర విజయవాడ నగరపాలక సంస్థకు ఉన్నది.

కృష్ణా పుష్కరాల నిర్వహణ మరియు కనకదుర్గా ప్లై-ఓవరు బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా పై తెల్పిన మహాత్మా గాంధి గారి విగ్రహం, స్వాతంత్ర్య సమర యోధుల స్మారక చిహ్నాం భవనమును రెండు కూడా తొలగించడం విచారంగా భావిస్తున్నాము.

విజయవాడ రైల్వే స్టేషన్, ప్రధాన బస్ స్టాండ్, కనకదుర్గా దేవి ఆలయం, ప్రకాశం బ్యారేజీలకు అతి చేరువలో మధ్యలో ఉన్న నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయమునకు పడమర దిశగా గతంలో గాంధీజీ గారి విగ్రహమును తొలగించబడిన స్థలమునకు ఉత్తరం దిక్కుగా అప్పటి పాత పోలీస్ ల నివాస క్వార్టర్స్ యొక్క తొలగించబడిన స్థలం నేడు మైదాన ప్రాంతంగా నిర్జీవంగా విశాలంగా ఉన్నది. ఈ స్థలంలో మన జాతిపిత మహాత్మా గాంధీజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి చుట్టూ ప్రదేశమును విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉద్యానవనం ఏర్పాటు చేయాలని విజయవాడ నగరంలో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు స్మరించుకొను “ఆజాద్ కా అమృత్ మహోత్సవం” వేడుకలు విజయవాడ నగర ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పిస్తూ ఘనంగా నిర్వహించుటకు కూడా కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు:**

Roads & Buildings (Road-1) Dept., వారు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, SE (R&B), Chairman/ CEO, Local Municipal Body, SE (Panchayat Raj), SE (AP Transco) & EE (R&B) గారులతో జిల్లా కలెక్టర్ గారి అధర్యములో జరుగు సమావేశము నందు నిర్ణయము తీసుకొనుటకు ప్రభుత్వము వారు G.O.Ms.No.18, Dt.18-02-2013 ద్వారా విగ్రహములు నెలకొల్పుటకు District Statue Committee ఏర్పాటు చేయుచూ ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది. కావున, సదరు ప్రతిపాదనను District Statue Committee కి పంపడమైనది.

16/16- విజయవాడ నగరం పలు డివిజన్ల రోడ్లు చిన్నపాటి వర్షాలకే జలమయం అవుచూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. సైడు డ్రైన్లలో సిల్టు పూర్తిగా నిండి వర్షం నీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. నగరంలోని ప్రతి డివిజన్ పెద్ద పెద్ద అవుట్ ఫాల్ డ్రైన్ల యందు మరియు ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న చిన్న చిన్న సైడ్ డ్రైన్లలో నిల్వ ఉన్న సిల్టు మొత్తమును ప్రత్యేక కార్యక్రమంగా ప్రస్తుత వేసవికాలం లోనే ముందస్తుగా తొలగించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు:**

64 శానిటరీ డివిజన్ల నందు ప్రతి సమ్మర్ సీజన్ నందు సైడ్ డ్రైన్స్, మీడియం డ్రైన్స్ మరియు పెద్ద డ్రైన్స్ నుండి పూడికలు తీయు పని జరుగును. 2021 & 2022 సం.మునకు యాక్షన్ ప్లాన్ తయారు చేయుట జరిగినది.

17/17- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్కూల్స్ నందు వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు:**

DMA & RDMA వారికి టీచర్ల ఖాళీల వివరములు తెలియజేయుట జరిగినది. ఆ పోస్ట్ లను DSC ద్వారా భర్తీ చేయుట జరుగును.

19/19- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు మరియు రిటైరయిన పెన్షనుదారులకు 2018 నుండి అమలుపరచాల్సిన 11వ వేతన సవరణ కమీషను వెంటనే అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది. 11వ వేతన సవరణ కమీషను కొరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమింపబడిన పే రివిజన్ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లతో పలు దఫాలుగా చర్చించి అభిప్రాయ సేకరణ చేసి తుది రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వ ఆమోదమునకు పంపినది. కానీ రాష్ట్ర ప్రభుత్వం 11వ వేతన సవరణను అమలు జరపలేదు. ఇప్పటికి షుమారు 3 సంవత్సరాల కాలం క్రితం నుండి అమలు జరపాల్సిన వేతన సవరణ, అమలు జరగక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేయుచున్నారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం 11వ వేతన సవరణ కమిటీ చేసిన రిపోర్టును ఆమోదించి వెంటనే అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు:**

రాష్ట్ర ప్రభుత్వం 11వ వేతన సవరణకు సంభందించి G.O.Ms.No.1 (Finance (PC-TA) Dept., dt.17-01-2022 & G.O.Ms.No.2 (Finance (HR-III Pension, GPF) Dept., dt.17-01-2022 ద్వారా ఉత్తర్వులు యిచ్చియున్నారు. తదనుగుణంగా అందరు ఉద్యోగస్తులు మరియు పెన్షనర్లకు 1-7-2018 నుండి కొత్త PRC ప్రకారము వేతన సవరణ చేయుచూ ది.1-1-2022 నుండి కొత్త PRC ప్రకారము జీతములను మరియు పెన్షన్లు చెల్లించుట జరుగుచున్నది.

20/20- విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ పథకంలో పలు అవార్డులు పొందుటలోను మరియు కోవిడ్-19 విజృంభించి ప్రజలు భయాందోళనలకు గురి అయిన సందర్భాలలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి నగరపాలక సంస్థలో హెల్త్ విభాగం, పార్కు, వాటర్, డ్రైనేజీ, వెహికల్ డిపో విభాగాలలో డ్వాక్వా, CMEY, కాంట్రాక్టు కార్మికులు పని చేయడం జరిగింది. వారి శ్రమ వెల కట్టలేనిది. రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉత్తర్వుల ననుసరించి వారి వేతనంతో పాటు హెల్త్ అలవెన్సును మంజూరు చేస్తూ విడివిడిగా పేర్కొనడం కార్మికులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నది. హెల్త్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు వేతనం ప్రతినెలా చెల్లించినప్పటికీ గత 6 నెలల నుండి హెల్త్ అలవెన్సులు చెల్లించకపోవడం వలన వారు తీవ్ర ఆవేదన చెందుచున్నారు.

పార్కు, వాటర్, డ్రైనేజీ, వెహికల్ డిపో కార్మికులకు ఆ ఉత్తర్వులు అమలు జరపటం లేదు. సుప్రీం కోర్ట్ సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో హెల్త్ వర్కర్లు అనే పదం మాత్రమే పేర్కొనడం వలన హెల్త్ విభాగం కాని ఇతర కార్మికులు ఆ వేతనాల అమలుకు నోచుకోవడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉత్తర్వులకు తగిన సవరణ ఉత్తర్వులు జారీ చేయుటకు హెల్త్ కాని ఇతర విభాగాల కార్మికులకు కూడా వేతనం మరియు హెల్త్ అలవెన్సులు వర్తింపు జరుగునట్లు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**:

ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము అవుట్ సోర్సింగ్ హెల్త్ వర్కర్స్ కు dt.16-08-2019 నుండి OHA (Occupational Health Allowance) ను చెల్లించుట జరుగుచున్నది.

21/21- విజయవాడ నగరంలో షుమారు 16 కొండ ప్రాంత డివిజన్ లలో 2 లక్షల పైబడి పేద, మధ్య తరగతి, వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే ప్రజలు నివసిస్తున్నారు.

వర్షాకాలంలో పడే వర్షాలకి కొండ ప్రాంతంలో వర్షం నీరు క్రిందకు వచ్చునపుడు కొండమట్టి తొలగి కొండరాళ్ళు నివాస గృహాలపై పడుచూ తరచూ ప్రమాదాలకు గురి అవుచున్నారు. ప్రాణాపాయం జరిగిన సందర్భాలు కూడా అనేకం వున్నవి.

కావున రాబోవు వర్షాకాలమును దృష్టిలో ఉంచి కొండ ప్రాంత డివిజన్ లలో సమగ్రమైన సర్వే ప్రస్తుత వేసవికాలం లోనే నిర్వహించి ప్రమాదాలు జరుగుటకు అవకాశాలున్న ప్రదేశాలను గుర్తించి రిటైనింగ్ వాల్సు నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: అంచనాలు రూ.29.51 లక్షలతో తయారు చేయబడినవి. వర్క్ ఆర్డర్ జారీ చేయడమైనది.

22/22- రాష్ట్ర ప్రభుత్వం "నవరత్నాలు" పేరుతో పేద ప్రజలకి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుచూ జీవన భృతి కల్పించడం జరుగుచున్నది. నవరత్నాలు అమలులో భాగంగా గత ఫిబ్రవరి-2020 సవత్సరం వరకు దీర్ఘకాలం నుండి పెన్షను పొందుచున్న అనేకమంది అర్హత కల్గి వారి పింఛన్లు రకరకాల కారణాల పేరుతో నిలుపదల చేయడం వలన వారి జీవన భృతి జరగక పలు ఇబ్బందులు పడుచున్నారు. అటువంటి నిలుపుదల చేయబడిన పింఛన్లు వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి అర్హులైన వారందరికీ పింఛన్లు పునఃరుద్దరణ చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**:

అర్హులు అయిన వారు వున్న యెడల 6 Step Validation నందు తిరిగి పెన్షన్ కొరకు అప్పీలు చేసుకొనవలసినదిగా తెలియజేసినారు.

23/23- విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న 16 డివిజన్ లలో నివసిస్తున్న యువతీ యువకుల క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు విద్యాధరపురం లేబరు కాలనీ స్థలములో స్టేడియం నిర్మాణమునకు దశాబ్ద కాలం నుండి శంఖు స్థాపన శిలాఫలకాల ఏర్పాటు మాత్రమే జరిగినది కాని నిర్మాణ పనుల వేగం అడుగు ముందుకు సాగలేదు. దీనివలన క్రీడాభివృద్ధికి యువతీ యువకులు నోచుకోక నిరాశకు గురి అవుచున్నారు.

కావున రాష్ట్ర ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని లేబరు కాలనీలో స్టేడియం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ ద్వారా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: రూ.8 కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మించుటకు టెండర్స్ పిలువడమైనది. కాంపౌండ్ వాల్ మరియు సంప్ నిర్మించుటకు రూ.6 కోట్లతో అంచనాలు తయారు చేయడమైనది. వర్క్ ఆర్డర్ జారీ చేయడమైనది.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

24/24- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిజిస్ట్రేషన్ కలిగి ప్లానులు తీసుకుని నిర్మాణం చేసినటువంటి గృహములకు కొన్ని చోట్ల Super structure tax విధించి ఉన్నవి. గృహ యజమానులు వారి యొక్క గృహమును అమ్మిన సందర్భములో కొనుగోలు చేసిన వ్యక్తుల పేర ఆస్థిపన్ను మారనందున గృహముల వారు ఇబ్బందులు పడుచున్నందున వాటిని గుర్తించి సమస్యను పరిష్కరించుటకు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డెవలప్మెంట్ వారికి తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: బి.ఫారం స్థలాలలో కట్టబడిన సూపర్ స్ట్రక్చర్ కట్టడములకు ఆస్తి పన్ను పేరు మార్పు సాధ్యపడదు. పాలసీ మ్యాటర్ అయినందువలన, లబ్దిదారు పేరుపైన మాత్రమే ఆస్తి పన్ను వేయబడుచున్నది. అట్లు బి.ఫారం స్థలాలలో కట్టబడి తరువాత రిజిస్టరు చేయబడిన సూపర్ స్ట్రక్చర్ కట్టడములకు పన్ను విధింపు కోరిన వారి వివరములు CDMA వారికి పంపబడుచున్నవి. CDMA వారి నుండి ERP మాడ్యూలు నందు తగిన మార్పులు చేయబడిన యెడల దరఖాస్తు దారులు కోరిన విధముగా ఆస్తి పన్ను పేరు మార్పులు చేయబడును.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

25/25 - ఆంధ్రప్రదేశ్ పట్టాణాభివృద్ధి సంస్థ జారీ చేసిన G.O.Ms.No.119, dt.28-03-2017 నిబంధనలు నూతనముగా గృహము కొరకు ప్లాన్లు తీసుకునే వారికి రోడ్డు వెడల్పు 30 అడుగులు తక్కువ ఉన్న వారికి రోడ్డు నిమిత్తము గృహ యజమాని స్థలాన్ని VMC వారికి బదలాయించే నిబంధన ఇబ్బందికరంగా ఉన్నందున సదరు నిబంధనను తొలగించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా ప్రతిపాదన ఆమోదింప చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ది.28-03-2017 గల G.O.Ms.No.119 MA Chapter-7 Para-53 (2 & 3) కనీస రోడ్డు వెడల్పు 9 Mts. ఉండవలెను. లేని పక్షములో భవన యజమాని నుండి రోడ్డు పోర్షన్ Registered Gift Deed ద్వారా తీసుకొనవలసియున్నది. ఈ విధానము రాష్ట్రము మొత్తములో అమలులో వున్నది. విజయవాడ నగరపాలక సంస్థ లో కూడా అనుసరించుట జరుగుచున్నది.

27/27- కృష్ణలంక కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని 1920-1923 మధ్య కాలంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారు సర్వే నెం.43 గా నిర్ణయించినారు. కాలక్రమేణా సర్వే నెం.43 లో ప్రజలు పక్కా భవనములు నిర్మించుకొనుటకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారు రోడ్లు, సైడ్ డ్రైన్లు, మంచినీటి సౌకర్యము, మురుగునీటి పారుదల సౌకర్యము కల్పించినారు. గృహవాసులు ఆస్థిపన్నులు చెల్లించుచున్నారు. సదరు సర్వే నెం.43 లోని గృహములు కృష్ణానది వరద ముంపుకు గురి కాకుండా రక్షణ గోడను నిర్మించినందున రక్షణ గోడకు ఉత్తరం వైపున ప్రైవేటు భూములకు ఆనుకొని పక్కా గృహములు నిర్మించుకొనియున్న గృహముల వారందరికీ శాశ్వత పట్టాలు మంజూరు చేసి మాస్టర్ ప్లాన్ నందు సదరు ప్రాంతాన్ని రెసిడెన్షియల్ ప్రాంతంగా మార్పు చేసి ఇంటి ప్లానులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: పని పురోగతిలో వున్నది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/28- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 460 కోట్ల నిధులతో విజయవాడ నగరం లోని అన్ని డివిజన్ లలో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభించి కొంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయబడినవి. మిగిలిన పనులు నత్త నడకన కొనసాగుచున్నవి. నిర్మాణ పనులు పూర్తి చేయబడిన డ్రైన్స్ అనేక లోపాలు ఉండుట వలన మురుగు నీరు ముందుకు ప్రవహించక నిల్వ ఉంది దోమల ఉత్పత్తి కేంద్రాలుగా విరాజిల్లుచున్నవి. నిర్మాణ పనులు నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ప్రతి డివిజన్ లో పూర్తి చేయుటకు పథకం కాలపరిమితి ముగింపు దశకు చేరినప్పటికి పనులు చేయుటలో తీవ్ర జాప్యం చేయుచున్నారు.

కావున ఇప్పటివరకు పూర్తి చేయబడిన నిర్మాణ పనులు నాణ్యతపై సమగ్ర సర్వే నిర్వహించి మురుగునీరు ప్రవహించునట్లు నిర్మాణ లోపాలు సరిచేయుట మరియు అసంపూర్తిగా మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**ఆఫీస్ రిమార్కులు**:

1) అంచనాలు ఆమోదించబడినవి. ప్రస్తుత పని టెండర్ స్టేజి (6th Call) నందు కలదు. గడువు తేది: 25.4.2022.
2) అంచనాలు ఆమోదించబడినవి. ప్రస్తుత పని టెండర్ స్టేజి (8th Call) నందు కలదు. గడువు తేది: 20.4.2022.

3) అంచనాలు ఆమోదించబడినవి. ప్రస్తుత పని టెండర్ స్టేజి (9th Call) నందు కలదు. గడువు తేది: 20.4.2022 (site కోర్ట్ కేసు నందు కలదు).

4) అంచనాలు ఆమోదించబడినవి. ప్రస్తుత పని టెండర్ అంగీకార స్టేజి నందు కలదు.

29/29- నేటి సమాజంలో వివాహ ఖర్చులు పెరిగి నూతన దంపతులు ఆర్ధిక సమస్యలు ఎదుర్కొనుచున్న అంశాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం "పెండ్లి కానుక" అనే సంక్షేమ పథకమును ప్రారంభించి ఆర్ధికంగా సహాయపడాలని నిర్ణయించి అమలు జరుపబడుచున్నది.

2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అప్పుడు నిర్వహించిన పాదయాత్ర నందు యిచ్చి హామీ గాని ఎన్నికల సందర్భముగా విడుదల చేయబడిన ఎన్నికల మ్యానిఫెస్టో నందు "YSR పెండ్లి కానుక సంక్షేమ పథకాన్ని" అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కానీ రాష్ట్రంలో అధికార ప్రభుత్వంగా ఏర్పడిన తరువాత ఈ పథకమును నిలుపుదల చేయడం జరిగినది. దీనివలన నూతనంగా వివాహం జరిగిన వారు నగరపాలక సంస్థ నందు అర్జీలు పెట్టుకుని నిత్యం ఆఫీసు చుట్టూ తిరుగుచూ పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున YSR పెండ్లి కానుక పథకాలను పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**ఆఫీస్ రిమార్కులు**:

O.Ms.No.105 Social Welfare (EDM) Department dt.16-09-2019 ప్రకారం ఈ పెళ్ళి కానుక వెల్ఫేర్ స్కీమ్ ను S.C, S.T, B.C, మైనారిటీ లకు& Disabled, Inter cast, Differently Abled, BOCWWB చెందిన వారికి అమలు చేయబడుతుంది. వీరికి ఈ పథకము ప్రకారము ఈ క్రింది తెలిపిన విధముగా నగదు మంజూరు చేయబడుతుంది. SC – 1,00,000/-, SC - Inter caste- 1,20,000/- ST - 1,00,000/-, ST - Inter caste -1,20,000/- BC – 50,000/-, BC - Inter caste – 75,000/- మైనారిటీ–1,00,000/- Differently Abled – 1,50,000/- BOCWWB – 1,00,000/- Covid-19 వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలలో బాగంగా ఈ పథకము ను ప్రస్తుతము అమలు పరచుటలేదు.

30/30- విజయవాడ నగరాన్ని క్లీన్ నగరంగా రూపొందించడం, కోవిడ్-19 నగరంలో విస్తరించిన సందర్భములో నగరపాలక సంస్థ హెల్త్ విభాగములో పని చేయుచున్న డ్వాక్రా CMEY కాంట్రాక్టు కార్మికులు తమ ప్రాణాలను పణంగా చేసి నగర ప్రజలు వైరస్ కు గురి కాకుండా కొంతవరకు రక్షించడంలో వారి శ్రమ నిండి ఉన్నదని గమనించాలి.

రాష్ట్ర ప్రభుత్వం వారి వేతనాలు సవరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు నందు వేతనాలు + హెల్త్ అలవెన్సు అని రెండు విడివిగా చూపడం జరిగింది తప్పె విడివిడిగా చెల్లించాలి అని ఉత్తర్వులలో లేనప్పటికీ, ప్రతి నెలా వేతనంతో పాటు అలవెన్సు కలిపి ఒకే మొత్తముగా చెల్లించడం జరగడం లేదు. గత 6 నెలల నుండి వేతనం మాత్రమే చెల్లిస్తూ హెల్త్ అలవెన్సు చెల్లించకపోవడం వలన వారు ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొనుచూ తీవ్ర మనోవ్యధకు గురి

అవుచున్నారు. ఒకేసారి ఏక మొత్తముగా చెల్లించబడిన యెడల ఆర్థిక సమస్యల నుండి వారు రక్షింపబడతారు.

కావున, నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పని చేయుచున్న డ్వాక్వా, CMEY, కాంట్రాక్టు కార్మికులందరికీ ఇవ్వవలసిన హెల్త్ అలవెన్సు 6 నెలల బకాయి వేతనం వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు నేటి నుండి ప్రతి నెలా వేతనం + హెల్త్ అలవెన్సు రెండు ఏక మొత్తముగా చెల్లించు విధముగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: అవుట్ సోర్సింగ్ వర్కర్స్ కు బకాయిలున్న వేతనములు మరియు OHA చెల్లించుట జరిగినది.

32/32- నిరుపేద కుటుంబాన్ని పోషించే యజమాని మరణిస్తే ఆ కుటుంబానికి జీవన భరోసాగా ఆర్థిక సహాయం చేయుటకు “YSR భీమా పథకం” అమలు జరుపబడుచున్నది. ఇది 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు వారికి మాత్రమే వర్తించబడుతుంది. గత రాష్ట్ర ప్రభుత్వ కాలంలో 60 సంవత్సరాలు గరిష్టంగా ఉన్నదానిని ప్రస్తుత ప్రభుత్వం 50 సంవత్సరాలకు కుదింపు చేయడం జరిగింది.

50 సంవత్సరాల కంటే వయస్సు ఎక్కువ నిండిన వారు వృద్ధాప్యం వలన శ్రమించే శక్తి లేక కుటుంబాన్ని పోషించడానికి కష్టపడుచూ, జీవనాధారం లేని పరిస్థితి ఉన్న సమయంలో కుటుంబ యజమాని మరణిస్తే, ఆ కుటుంబానికి జీవన భరోసా ఇస్తూ “YSR భీమా పథకం” వర్తింపచేయకపోవటం వలన ఆయా కుటుంబాల వారు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

కావున “YSR భీమా పథకం” ద్వారా ప్రమాద మరణాలకు “YSR భీమా పథకం” అమలునకు ఉన్న వయస్సు పరిమితి అనే నిబంధనలు అందరికీ వర్తింపజేయుటకు కావలసిన తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతూ ప్రతిపాదించటమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: ఈ అంశము రాష్ట్ర ప్రభుత్వము పరిధిలో వున్నది.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

33/33- 1999-2004 వ సం.ము వరకు శ్రీ గద్దె రామమోహన్ రావు గారు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నటువంటి తరుణంలో వారి యొక్క MP విధుల నుండి శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ, భారతినగర్, CTO కాలనీ, లయోలా గార్డెన్స్, జయప్రకాష్ నగర్ ల యందు ఆ కాలనీల వారి యొక్క అవసరార్ధము రీడింగ్ రూమ్ లు నిర్మించుట జరిగినది. ఆ రీడింగ్ రూమ్ ల యందు ప్రస్తుతము సచివాలయములు ఏర్పాటు చేసినారు. సచివాలయములు ఏర్పాటు చేసినటువంటి సమయములో కాలనీ వాసులకు పై అంతస్థు నిర్మించి రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయగలమని నగరపాలక సంస్థ అధికారులు చెప్పి యున్నారు. కానీ ఇప్పటివరకు కార్యరూపము దాల్చలేదు. వెంటనే కాలనీ ప్రజల యొక్క సౌకర్యార్ధము రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: భారతీ నగర్ నందు (సచివాలయం నెం.7) గల కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణమునకు రూ.19.96 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. ప్రస్తుతము టెండర్ స్టేజి నందు కలదు. గడువు తేది: 16-05-2022.

34/34- 4వ డివిజన్ వరలక్ష్మీ నగర్ యందు కమ్యూనిటీ హాల్ నిర్మాణము అర్ధాంతరముగా నిలుపుదల చేయటం జరిగినది. నిర్మాణము ఆపి షుమారు 20 నెలలు కావచ్చుచున్నది. నిర్మాణము పూర్తి చేయకపోవటం వలన స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. సదరు నిర్మాణము SC ST సబ్ ప్లాన్ లో మొదలు పెట్టినారు. ప్రభుత్వం SC ST సబ్ ప్లాన్ నిధులు నిలిపివేయటం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణము ఆపి వేసినట్లుగా స్థానిక ప్రజలు భావించుచున్నారు. సదరు నిర్మాణము మిగిలిన భాగాన్ని నగరపాలక సంస్థ నిధుల ద్వారా చేపట్టి పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కమ్యూనిటీ హాల్ నిర్మాణము బ్యాలెన్స్ పనులు పూర్తి చేయుటకు రూ.48.50 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

37/37- గురునానక్ కాలనీ యందు cross roads ని సిమెంట్ రోడ్లుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: తిమ్మరుసు క్రాస్ రోడ్డునకు (డోర్ నెం.54-20/9-8d/1 వద్ద) సి.సి. రోడ్డు వేయుటకు మరియు గురుద్వార్ ఎదురు రోడ్డునకు (54-20/4-2a వద్ద) హాట్ మిక్స్ తో బి.టి. రోడ్డు వేయుటకు రూ.14.22 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. ప్రస్తుతము టెండర్ స్టేజి (7th Call) నందు కలదు.

38/38- శ్రీనివాస నగర్ కాలనీ యందు వేములపల్లి పరమేశ్వర రావు గారి రోడ్డు, క్యాంటీన్ రోడ్డు, దీప్తి భవన్ రోడ్లు పల్లపు ప్రాంతాలుగా ఉండటం వలన ఏ మాత్రం చిన్న వర్షం వచ్చినా మోకాలి లోతున నీటి యందు మునుగుచున్నవి. సదరు రోడ్లను సిమెంట్ రోడ్లుగా నిర్మించి డ్రైన్లు కూడా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: దీప్తి భవన్ రోడ్డు ను బి.టి. రోడ్డుగా నిర్మించుటకు అంచనాలు రూ.8.80 లక్షలతో తయారు చేయబడినవి. పని మొదలు పెట్టవలసియున్నది.

39/39- APIIC కాలనీ నందు ఏ మాత్రం వర్షం వచ్చినా MIG ఇళ్ళ ప్రాంతము నందు EWS ప్రాంతముల యందు వర్షపు నీరు చాలా రోజుల పాటు నిలువ ఉండటం జరుగుతుంది. ఆ వర్షపు నీరు పోవుటకు అవసరమైన డ్రైన్స్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: వర్షపు నీరు పోవుటకు క్రాస్ కల్వర్ట్ పనులను నిర్మించుటకు అంచనాలు రూ.7.00 లక్షలతో తయారు చేయబడినవి.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

42/42- గాయత్రీనగర్, కంచుకోట వారి వీధి మరియు బాబు టెక్స్టైల్స్ రోడ్లు కొత్తగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.69.58 లక్షలకు అంచనాను 14వ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్స్ నుండి ఆమోదించడమైనది. పని మొదలు పెట్టవలసియున్నది.

43/43- పాత 5వ నెంబరు రూటు సున్నపు బట్టీలు నుండి మెట్రో పాలిటన్ హోటల్ వరకు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: బి.టి. రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు పూర్తి అయినవి.

44/44- శ్యామ్ నగర్ మనార్ ఫుడ్ ప్లాజా రోడ్డు మరియు A+ కన్వెన్షన్ బ్యాక్ సైడ్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**:

రూ.22.50 లక్షలకు అంచనాను 14వ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్స్ నుండి ఆమోదించడమైనది. ప్రస్తుతము టెండర్ స్టేజి నందు కలదు. గడువు తేది: 10-05-2022.

45/45- ఇజ్రాయిల్ పేట చర్చి రోడ్ కి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి షుమారు 4 సం.లు అయినది. దానికి వెంటనే ఇంటి కనెక్షన్స్ ఇచ్చి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కందకం భాగం సి.సి. రోడ్డు తో వేయడమైనది.

46/46- అశోక్ నగర్ 4వ లైను ITI బస్ స్టాప్ డోర్ నెం.59-5-12 మహా టవర్స్ రోడ్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు రూ.16.00 లక్షలతో తయారు చేయబడినవి.

47/47- ఇజ్రాయిల్ పేట Big C రోడ్డులో 18 కుటుంబాలు నివసిస్తున్నారు. వారికి UGD, Water, Current facilities ఏర్పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ఇప్పటికే వాటర్ లైన్ కలదు. యు.జి.డి. లైన్ వేయటమైనది. మరియు ఇంటర్ కనెక్షన్ యిచ్చుటకు అవకాశము లేదు.

50/50- Pettingle peta lo నలంద గేటు ప్రక్కన public bore repair చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: సమ్మర్ ఆక్షన్ ప్లాన్-2022 క్రింద పని చేపట్టబడును. మంచి నీటి సమస్య వున్న ప్రాంతములలో రూ.12.50 లక్షలతో నూతనముగా Mark-II Hand Bores వేయుటకు అంచనాలు తయారు చేయడమైనది.

51/51- డివిజన్ లో చాలా వరకు స్ట్రీట్ లైట్లు పని చేయుట లేదు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: వెలగని స్ట్రీట్ లైట్లను రిపేర్ చేయడమైనది.

52/52- మోడరన్ ఫుడ్స్ ప్రక్కన కలగర నాగబాబు వీధికి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**:

రూ.68.00 లక్షలను 14వ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్స్ నుండి ఆమోదించడమైనది.

53/53- శానిటరీ వర్కర్స్ ని షుమారు డివిజన్ లో 10 మందిని పెంచవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 150 మంది అదనపు శానిటరీ వర్కర్స్ ను నియమించుకొనుటకు ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుట జరిగినది. ప్రభుత్వము వారి నుండి ఉత్తర్వులు వచ్చిన వెంటనే తగు చర్య తీసుకొనబడును.

54/54- 8వ వార్డు లోని 44వ సచివాలయము 10వ డివిజన్ లో ఉన్నది. ఆ సచివాలయము మా డివిజన్ లోని శ్యామ్ నగర్ లో ఉన్న జిమ్ బిల్డింగ్ లోకి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 67వ సచివాలయము ప్రస్తుతము శ్యాం నగర్ జిమ్ బిల్డింగ్ నందు కలదు. అక్కడ వేరొక సచివాలయమును ఏర్పాటు చేయు విషయముపై ఎస్టేట్ ఆఫీసర్ గారు నిర్ణయము తీసుకొనవలసియున్నది.

55/55- హై స్కూల్స్ కు క్లర్క్స్ ఉన్నా డెప్యుటేషన్ పై ఆఫీసు నందు వర్క్ చేస్తున్నారు. కాబట్టి కంప్యూటర్ టీచర్స్ ని నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**:

ఎ.పి.జె. అబ్దుల్ కలాం హై స్కూల్ నందు డెప్యుటేషన్ పై ఆఫీసు నందు పనిచేయు క్లర్క్స్ ను డెప్యుటేషన్ రద్దుపరచి క్లర్క్స్ ను నియమించుట జరిగినది. కంప్యూటర్ టీచర్స్ పోస్టులను నియమించుటకు ప్రభుత్వము వారి నుండి ఉత్తర్వులు రావలసి యున్నది.

56/56- స్కూల్స్ నందు అవసరమైన వరకు విద్యా వాలంటీర్లను ఏర్పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 2020-21 సం.ము నందు హై స్కూల్స్ నందు 62 మంది విద్యా వాలంటీర్లను మరియు 77 మంది విద్యా వాలంటీర్ల ను ఎలిమెంటరీ స్కూల్స్ నందు నియమించుట జరిగినది.

57/57- BSRK మునిసిపల్ హై స్కూల్ నందు సగం పూర్తి అయిన సెకండ్ ఫ్లోర్ బిల్డింగ్ ఎక్స్టెండ్ చేసి 3 రూములు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: నాడు – నేడు స్కూల్స్ నందు ప్రతిపాదించడమైనది. (రివాల్వింగ్ ఫండ్ ను ఎ.సి.అర్. కొరకు పెంచడమైనది.)

58/58- BSRK స్కూల్ నందు 2 బిల్డింగులు కలుపుతూ ఫుట్ బ్రిడ్జి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: నాడు – నేడు స్కూల్స్ నందు ప్రతిపాదించడమైనది. (రివాల్వింగ్ ఫండ్ ను ఎ.సి.అర్. కొరకు పెంచడమైనది.)

59/59- SBI కాలనీ-2 లో 4వ క్రాస్ రోడ్డు వద్ద L&T వారి సైడ్ డ్రైన్ నిర్మాణము పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: AE-9 Section లో గల సైడ్ డ్రైన్ నిర్మించుటకు అంచనాలు రూ.11.10 లక్షలతో తయారు చేయబడినవి. ప్రస్తుత పని టెండర్ స్టేజిలో వున్నది. గడువు తేది 24-05-2022.

61/61- విజయవాడ నగరంలో వీధి కుక్కల సమస్య అధికంగా ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: వీధి కుక్కల సమస్య నిర్మూలించుటకు Animal Birth Control Operations ను చేయుట జరుగుచున్నది.

62/62- వెల్లంకి రామమోహన రావు వీధికి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రస్తుతము రోడ్డు good condition లో కలదు.

63/63- ఆచార్యరంగా నగర్ పార్కుకి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.9.00 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

64/64- SBI కాలనీ-2లో పార్కుకి పిల్లల ఆట పరికరాలు మరియు జిమ్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయవలనదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 4 సెంటర్ల ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్స్ కొరకు రూ.4.85 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

65/65- రెవెన్యూ కాలనీ పార్కులో అక్కడకు వచ్చు వాకర్స్ కోరిక మేరకు జిమ్ ఎక్విప్మెంట్స్ నెల్సన్ మండేలా పార్కులో ఏర్పాటు చేసిన విధముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.8.70 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

66/66- 8వ డివిజన్ లో మినర్వా హోటల్ వెనుక ఆదర్శ్ వీధి, గౌస్ వీధి నివాసితులకు వారి నివాసముల ఎదురుగా వాహనములను నిలుపుతున్నారు. దానివలన అక్కడి ప్రజలు తిరుగుటకు ఇబ్బంది పడుచున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: మినర్వా హోటల్ వెనుక ఆక్రమణలు ఏమియునూ లేవు. కానీ, అనధికార పార్కింగ్ ను గుర్తించి, ట్రాఫిక్ పోలీస్ డిపార్టుమెంటు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

68/68- 9వ డివిజన్ స్క్రూ బ్రిడ్జి దగ్గర నేషనల్ హై వే సర్వీసు రోడ్డు దగ్గరలో ఉన్న రితుర్లా అపార్టుమెంటు డ్రైనేజీని మిషనరీతో బాగు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: స్క్రూ బ్రిడ్జి దగ్గర గల రితుర్లా అపార్టుమెంటు వద్ద అండర్ గ్రౌండ్ డ్రెయినేజి నుండి సిల్ట్ తీయుట జరిగినది.

**శ్రీ బుల్లా విజయ్ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

71/71- 49వ డివిజన్ లో ఉన్న ముక్కా వెంకట రమణ హైమావతి కళ్యాణమండపం నందు 166, 167, 168, 169 సచివాలయాలు చేయటం వలన చిన్నపాటి శుభకార్యాలు చేసుకొనుటకు డివిజన్ ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఇప్పుడు అదే కళ్యాణమండపం పైన మరో రెండు అంతస్తులు నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనా రూ. 51.00 లక్షలకు తయారు చేయబడినవి.

72/72- 49వ డివిజన్ ప్రజలకి PHC ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: సిటీ లిమిట్స్ లో 29 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు వున్నవి. 46వ డివిజన్ నందు సిండికేట్ బ్యాంకు కాలనీ నందు, 44వ డివిజన్ లేబర్ కాలనీ నందు ఒక్కొక్క Maxi Centres వున్నవి. కావున, వాటిని వినియోగించుకొనవచ్చును.

73/73- 49వ డివిజన్ ప్రైజర్ పేట రిజర్వాయర్ దగ్గర ఉన్న ఖాళీ గవర్నమెంటు స్థలంలో డివిజన్ లో నిర్వహిస్తున్న అంగన్వాడి స్కూల్స్ ను ఒకే దగ్గరకి చేర్చి నిర్వహించటానికి రూమ్స్ కట్టవలసినదిగా ప్రతిపాదన. అలాగే దాని పైన కూడా మరో నిర్మాణం చేపట్టినట్లైతే కమ్యూనిటీ హాల్ లో చిన్న చిన్న శుభకార్యాలు చేసుకొనుటకు ఉపయోగపడుతుంది. దానివలన VMC కి ఆదాయం కూడా వస్తుంది.

**ఆఫీస్ రిమార్కులు**: కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు రూ.36 లక్షల రూపాయలకు అంచనాలు తయారు చేయడమైనది.

75/75- 49వ డివిజన్ లో ఉన్న మట్టా లాజర్ స్కూల్ ని Upgrade చేయాలని ప్రతిపాదన.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: అన్నపూర్ణా దేవి మునిసిపల్ హై స్కూల్ మట్టా లాజర్ స్కూల్ నకు 1 కి.మీ. దగ్గరలో వున్నది. కావున, మట్టా లాజర్ స్కూల్ ను Upgrade చేయుటకు అవకాశము లేదు.

76/76- 49వ డివిజన్ మట్టా లాజర్ స్కూల్ నందు నిర్వహిస్తున్న సచివాలయం ని డివిజన్ లో ఉన్న 166, 167, 168, 169 సచివాలయాలుగా నిర్వహిస్తున్న ముక్కా వెంకటరమణ హైమావతి కళ్యాణమండపం లోకి మార్చవలసినదిగా ప్రతిపాదన.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: పైన తెల్పిన సచివాలయములను ముక్కా వెంకట రమణ హైమావతి కళ్యాణ మండపం లోనికి మార్పు చేయడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

77/77- విజయవాడ నగరపాలక సంస్థకు ఆస్థిపన్ను లేదా జనరల్ పన్నులు 50 వేల రూపాయలకు పైబడి బకాయిలున్న వారి నుండి పూర్తిగా వసూలు చేయుటకు అవసరమైన అన్ని ప్రక్రియలు సమర్ధవంతంగా నిర్వహించాలని, దీర్ఘకాలం ఆస్థిపన్ను బకాయి వసూలుపై పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులను నగరపాలక సంస్థ ఆదాయమునకు నష్టం వాటిల్లకుండా సామరస్యపూర్వకంగా సమర్ధవంతంగా పరిష్కరించి నగరపాలక సంస్థకు ఆదాయాలు పెంచడానికి తగిన చర్యలు వేగవంతంగా చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: 1) గౌరవ సభ్యులు కోరిన విధముగా స్పెషల్ డ్రైవ్స్ ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుచున్నది.

2) కోర్ట్ కేసులు : స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించడం జరుగుచున్నది.

79/79- విజయవాడ నగరాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనుమతి మంజూరు చేయబడిన వివిధ అభివృద్ధి పథకాలు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు, గ్రాంట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పూర్తిగా నగరపాలక సంస్థ రాబట్టుటకు అవసరమైన ఉత్తర, ప్రత్యుత్తర చర్యలు వేగవంతం చేయుటకు నగరాభివృద్ధి ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆయా పథకాలు పూర్తి గావించుటకు రాజకీయాలకు అతీతంగా అఖిలపక్షంగా మా వంతు పూర్తి సహకారం అన్ని వేళలందు ఉంటుందని, అందుకు అవసరమైన చర్యలు వేగవంతంగా చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: అభివృద్ధి పనులు చేపట్టుట కొరకు ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుట జరిగినది.

80/80- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు, పార్కింగ్ స్థలాల లీజు కేటాయింపులపై సమగ్ర సర్వే నిర్వహించాలని, ఖాళీగా ఉన్న షాపులను, అనధికారికంగా నిర్వహిచబడుచున్న వ్యాపార షాపులను గుర్తించి దాని ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చుటకు లీజుకు కేటాయించాలని SC ST సామాజిక తరగతులకు షాపింగ్ కాంప్లెక్స్ షాపుల లీజు కేటాయించుటలో బినామీ పేర్లతో కొనసాగుచున్న షాపు లీజు కేటాయింపులు రద్దుపరచి అర్హులైన నిజమైన లబ్దిదారులకి లీజు కేటాయింపులు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లను సర్వే చేయుటకు గాను రెవెన్యూ ఇన్స్పెక్టర్ గారులకు మెమో నెం.N1-118160/2021, Dt.29-10-2021 & 07-12-2021 యివ్వడం జరిగినది.

81/81- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతి డివిజన్ లోని పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధించుటకు ఆయా కుటుంబాలలోని మహిళలకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. కావున నగరపాలక సంస్థ UCD విభాగం ఆధ్వర్యంలో ప్రతి డివిజన్ లో మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గం చూపాలని కుట్టు శిక్షణా కేంద్రం టీచరుకి గౌరవ వేతనం నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించు విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: మహిళా కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయుటకు ఎస్టేట్ ఆఫీసర్ గారికి యు.ఓ. నోటు పంపడమైనది.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

88/88- 61వ డివిజన్ ప్రశాంతి నగర్ నందు గతంలో '4' అంగుళాల పైపు లైను కలదు. సదరు ప్రాంతములో జన నివాసములు పెరుగుట వలన సదరు పైపు లైను మార్చి ప్రజల అవసరాల నిమిత్తం పెద్ద పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.19.89 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

89/89- 61వ డివిజన్ లోని శాంతి నగర్ నాగేంద్ర స్వామి గుడి మెయిన్ రోడ్డు తక్షణమే రిపేరు చేయవలసినదిగా మరియు రవీంద్ర థియేటర్ ఎదురు రోడ్డు కుడివైపు రోడ్డు భాగమంతయు రేపేర్లు చేసి ప్రయాణాలకు అనువుగా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 500 Mts., గల నాగేంద్ర స్వామి గుడి మెయిన్ రోడ్డును బి.టి. రోడ్డు వేయుటకు రూ.42.10 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి. వాటర్ పైప్స్ వేయుట వలన సి.సి. రోడ్డు పాడై పోయినది. 95 Mts., గల సి.సి. రోడ్డును ఎత్తు పెంచుటకు, డ్రెయిన్ ను పునః నిర్మాణము చేయుటకు రూ.11.05 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

91/91- 8వ డివిజన్ ఆచార్య రంగా నగర్ నలంద 3వ గేటు పార్క్ రీడింగ్ రూమ్ దగ్గర నుండి బ్లూమింగ్ డేల్ మీదుగా SSS ఇడ్లీ పాక రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.69.58 లక్షలను 14వ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్స్ నుండి ఆమోదించడమైనది. LOA జారీ చేయడమైనది. పని మొదలు పెట్టవలసియున్నది.

**శ్రీమతి యరగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

98/98- 64వ డివిజన్ లో గత కొన్ని ఏళ్లుగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునరుద్దరించవలసినదిగా కోరుచున్నాను. గత 10 సం. ల నుండి రిజిస్ట్రేషన్లు ఆపేశారు. ఈ స్థలాలు ఎసైన్డ్ భూములని G.O. నెంబర్లు సరిగా లేవని 10 సం. ల నుండి రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేశారు. TDP ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు షుమారు 4 సం.ల క్రితం రిజిస్ట్రేషన్ల కోసం డబ్బులు కట్టిన వాళ్లకు కూడా రిజిస్ట్రేషన్లు జరగలేదని చెప్పటం జరిగింది. దానితోపాటు ప్రజాశక్తినగర్, రాధానగర్ లలో కూడా రిజిస్ట్రేషన్లను ఆపేయడంతో ఈ ప్రాంతాలలో అమ్మకాలు, కొనుగోళ్ళు కూడా చాలా తగ్గాయి. డబ్బులు అవసరమైన వాళ్ళు బ్యాంకుల్లో తనఖాలు పెట్టే అవకాశం లేక బయట అధిక వడ్డీలకు తాకట్టు పెట్టి అవి కట్టలేక ఇల్లు అమ్ముకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. కావున దయచేసి ఇండ్ల రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారము నిర్దారిత రేట్లకు విద్యాధరపురం, రోటరీ నగర్, కబేలా రోడ్, పెట్రోల్ బంక్ వెస్ట్ సైడ్, అండమాని బ్రహ్మాయ్య కాలనీ, భగత్ సింగ్ కాలనీ, జోజి నగర్, మసీదు సౌత్ సైడ్, ఏరియాలలో విక్రయ దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేయబడుచున్నవి. ఆ విధముగా 2019 సంవత్సరము వరకు VMC వారిచే రిజిస్ట్రేషన్లు చేయబడినవి. తదుపరి మిగతా ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ కొరకు గడువు పెంపుచేయుట కొరకు ప్రభుత్వము వారికి 22-4-2019 & 12-9-2020 తేదీలలో లేఖ వ్రాయుట జరిగినది. ప్రభుత్వము వారి ఉత్తరువులు అందవలసియున్నది.

99/99- 64వ డివిజన్ లో గల బర్మా కాలనీ, ప్రజాశక్తినగర్, రాధానగర్ మరియు NSC బోస్ నగర్ లలో పార్కుల పరిశుభ్రత మరియు సుందరీకరణ చేయవలసినదిగా కోరుచున్నాను. పార్కు స్థలాలు రోడ్ల కంటే పల్లంగా ఉండటం చేత వర్షాకాలం నీరు నిల్వ ఉంటున్నది. అలాగే స్థానిక విద్యార్థులు ఆటలు ఆడుకునే దానికి వీలుగా లేకుండా గృహ నిర్మాణాల వేస్టేజి, ఇంకా చెత్తా చెదారం వేయుచున్నారు. కావున, వాటిల్లో కొన్ని (children) పార్కు లు చిన్న పిల్లలు ఆడుకునే విధంగా వాటిని రోడ్డు కంటే మెరక చేయాలని కోరుచున్నాను. అలాగే SC కాలనీ, NSC బోస్ నగర్ పార్కులో బాబూ జగజ్జీవన్ రావు గారి పేరు మీద లైబ్రరీ నిర్మించాలని కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.14.80 లక్షలతో పార్కుల రిపేర్లు మరియు ఆధునీకరణ కు అంచనా తయారు చేయబడినది. లైబ్రరీ కి తగు స్థలము టౌన్ ప్లానింగ్ విభాగము వారిచే నిర్ణయించవలసియున్నది.

రూ.18.90 లక్షలతో కలగని బాబూరావు పార్కు కాంపౌండ్ వాల్ మరియు మంచినీటి సరఫరా కు అంచనా తయారు చేయబడినది.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

101/101- 57వ డివిజన్ లో చిన్న పిల్లలు ఆడుకోవడానికి అపార్టుమెంట్స్ నందు గల పార్కు స్థలాలలో ఆటవస్తువులు, వాకింగ్ చేసుకోవడానికి ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. సుబ్బరాజు నగర్లో నిరుపయోగముగా ఉన్న వాకింగ్ ట్రాక్ సుందరీకరణ, మరమ్మత్తులు చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**:

రూ.4.80 లక్షలతో వాకింగ్ ట్రాక్, G.I. mesh తో ఫెన్సింగ్ కొరకు అంచనా తయారు చేయబడినది.

102/102- 57వ డివిజన్ అత్యధికముగా పేద ప్రజలు నివాసము ఉండే డివిజన్. డివిజన్ ప్రజలు వివాహములు, ఫంక్షన్లు చేసుకోవడం కోసం రోడ్డు మూసివేసి వివాహ కార్యక్రమములు జరుపుచున్నారు. దానివలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుచున్నది. నిరుపయోగాముగా ఉన్న చేపల మార్కెట్టును కళ్యాణ మండపంగా మార్చవలసినడిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రస్తుతమున్న చేపల మార్కెట్టు ఫిషరీస్ డిపార్టుమెంటు వారి ఫండ్స్ తో నిర్మించబడినది. యిది గోశాల గా ఉపయోగించుచున్నారు. కావున, కళ్యాణ మండపంగా మార్చుటకు వీలుపడదు.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

104/104- TIDCO లో లబ్దిదారులకు కేటాయించిన ఇళ్ళను అన్ని రకాల సౌకర్యాలు కలుగ చేసి వారికి అందచేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: TIDCO MD గారికి సౌకర్యాల కల్పన విషయమై లేఖ వ్రాయబడినది.

105/105- విలువ ఆధారిత ఆస్తిపన్ను G.O. లను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ది. 28-07-2021 వ తేదిన జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశము నందు చర్చించబడి తీర్మానము నెం.426 నందు ఆస్థి పన్ను రేట్లు నిర్ణయించబడినవి.

106/106- కొత్తగా ఎన్నికైన కార్పోరేటర్లు కొత్త కౌన్సిల్ వచ్చింది కాబట్టి ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు వార్డులో పనులు చేయిన్చుకోవడానికి వార్డు బడ్జెట్ ను కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రతి వార్డులలో అభివృద్ధి పనుల కొరకు వార్డు సభ్యునకు రూ.30.00 లక్షలు బడ్జెట్ ను కేటాయించడమైనది.

107/107- నగరంలో 3 సర్కిల్ కార్యాలయములలో ఉన్నటువంటి అధికారులు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా వారి షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రజలకు, ప్రజాప్రతినిధులకు 3 సర్కిల్ కార్యాలయములలో ప్రతి రోజు సాయంత్రం గం.4.00 లకు అధికారులు అందుబాటులో వుంటున్నారు.

109/109- NSM రోడ్డు, కోసేరు వారి వీధి, యలమంచిలి నాగేశ్వరరావు రోడ్డులలో UGD పైపు లైన్లు ఎప్పుడో 30 సం.ల క్రితం వేసినవి. వాటి సామర్ధ్యము చాలక ప్రతిరోజు పొంగి వ్యర్ధ పదార్ధములు రోడ్లు మీదకు వస్తున్నాయి. అప్పటికి ఇప్పటికి గృహాలు పెరిగిపోవటం వల్ల UGD లైను చాలా ఇబ్బందికరంగా ఉంది. కావున పాత UGD లైన్లను తీసివేసి పెద్ద లైన్లను వేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: UGD పైప్ లైన్లు కలవు.

110/110- తోట వారి వీధి, రామాయణపు వారి వీధి UGD లైన్లు చిన్నవి కావటం వాళ్ళ గృహాలు పెరిగిపోవటం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోరోజు వ్యర్ధాలన్నీ కూడా రోడ్ల మీదకు వచ్చి తీవ్రంగా ఉంటున్నది. కావున పాత UGD లైన్లు తొలగించి వాటి స్థానంలో పెద్ద లైన్లను వేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: UGD పైప్ లైన్లు కలవు.

111/111- 13వ వార్డు లోని కృష్ణ నగర్, పిండిమర సందు UGD లైన్లను మార్చి దానిని మళయాళ స్వామి నగర్ కు కలపవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: UGD పైప్ లైన్లు కలవు.

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

114/114- 27వ డివిజన్ లో సైడు కాలువలకు అంచులు సరిగా లేవు. సైడు కాలువలకు అంచులు కట్టించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.4.05 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. శ్రీ రవి శంకర్ అను కాంట్రాక్టర్ నకు టెండర్ పనులు చేపట్టుట జరిగినది. ది.12-08-2021 న LOA యిచ్చుట జరిగినది. ది.30-04-2022 న నోటీసు జారీ చేయడమైనది.

116/116- 27వ డివిజన్ లో ఒక కమ్యూనిటీ హాలు గురించి సంవత్సరం క్రితం స్థానిక శాసన సభ్యులు మల్లాది విష్ణు గారి దృష్టికి తీసుకొని వెళ్ళి మెమొరాండం ఇవ్వడం జరిగినది. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తారని మా విన్నపము.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.55.86 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. మెస్సర్స్ పద్మనాభా వి.యల్.సి.సి.యస్. కాంట్రాక్టర్ కు ది.30-04-2022న పని ప్రారంభించవలసినదిగా నోటీసు ను జారీ చేయడమైనది. పడిపోయిన పాత షెడ్ స్థానంలో కమ్యూనిటీ హాలు నిర్మించుట జరిగినది.

117/117- 27వ డివిజన్ లో కొత్తగా వీధి దీపాలు వేయించాలి.

**ఆఫీస్ రిమార్కులు**: 18W. లైట్స్ - 12 నెం., 35W. లైట్స్ - 4 నెం., 75W. లైట్స్ - 4 నెం., మరియు 110W లైట్స్ ఏర్పాటు చేయుట జరిగినది.

118/118- కాలువల మీద కల్వర్టులు నిర్మించాలి.

**ఆఫీస్ రిమార్కులు**: దుర్గాపురం, భావాజీపేట 12 కల్వర్టుల నిర్మాణము కొరకు రూ.18.50 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. శాఖాపరమైన అనుమతి కొరకు పంపడమైనది.

119/119- 27వ డివిజన్ కి డ్రైనేజీకి సంబంధించి సత్యనారాయణపురం పార్కు వద్ద DP స్టేషన్ ని త్వరగా నిర్మించి మా డివిజన్ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అమృత స్కీం ద్వారా సత్యనారాయణపురం పార్కు వద్ద DP స్టేషన్ నిర్మాణము కొరకు అనుమతి లభించినది. స్క్రీన్ ఛాంబర్ అండ్ సంప్ వెల్ వర్క్ పూర్తి అయినది. ఇంటర్ కనెక్షన్, బాటమ్ ప్లగ్గింగ్ పనులు అభివృద్ధి దశలో వున్నవి.

120/120- STVR మునిసిపల్ హై స్కూల్ కి వాచ్ మెన్ లేరు. త్వరగా వాచ్ మెన్ ని నియమించాలని కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ కు వాచ్ మెన్ నియామకము విషయమై యు.ఓ. నోటు వ్రాయటమైనది.

**శ్రీ VNDSS మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

123/123- డివిజన్ GS రాజు రోడ్డులో గల కర్మల భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. దానిని ఆధునీకరించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కర్మల భవనం (G+1) నిర్మాణము కొరకు రూ.164.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

126/126- రోడ్లన్నీ కూడా గుంటలు పడి దెబ్బ తిన్నందుకు రోడ్లను మరమ్మత్తు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.4.30 లక్షలతో 171 C.C. pot holes రిపేర్ల పని పూర్తి అయినది.

**శ్రీమతి ఉద్దంటి సునీత సురేష్, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

129/129- తుంగం రాముల వీధి ప్రెస్ రోడ్, రామ్ గోపాల్ వీధి వెనుక రోడ్డు మరియు ఇందిరా ప్రియదర్శిని కాలనీ, రేల్లీస్ బజారు నందు డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నవి.

**ఆఫీస్ రిమార్కులు**: ఎప్పటికప్పుడు ఎయిర్ టెక్ మెషిన్ తో డ్రైనేజీ పనులు చేపట్టుట జరుగుచున్నది.

130/130- హనుమాన్ నగర్ రైల్వే క్యాబిన్ పక్కన రైల్వే గోడ కట్టడం వాళ్ళ షుమారు 70 మంది ఇళ్ళకు దారి లేకుండా పోయింది. వాళ్ళ దారి కోసం 5, 6 ఇళ్ళు పోతాయి. వాళ్ళకు దారి కావాలి. ఊర్మిళానగర్ ఫ్లై-ఓవర్ ప్రక్కన హై టెన్షన్ వైరు వేయడం వాళ్ళ 7 ఇళ్ళు పోతాయి. 7 కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపాలి.

**ఆఫీస్ రిమార్కులు**: రైల్వే డిపార్టుమెంటు వారి యొక్క స్థలము సంరక్షణ కొరకు కాంపౌండ్ వాల్ నిర్మించుట జరిగినది. కావున పైన తెల్పిన వారి ఇళ్ళకు దారి యిప్పించుటకు అవకాశము లేదు.

131/131- 1వ డివిజన్ లోకి షుమారు 120 LED వీధి దీపాలు కావలెను.

**ఆఫీస్ రిమార్కులు**: 18W. లైట్స్ - 25 నెం., 35W. లైట్స్ - 11 నెం., 70W. లైట్స్ - 2 నెం., ఏర్పాటు చేయుట జరిగినది. మిగిలిన వీధి దీపాలను వార్డు సభ్యుని కోరిక మేరకు ఏర్పాటు చేయుట జరుగును.

132/132- డ్వాక్రా గ్రూపులకు కమ్యూనిటీ హాలు, డివిజన్ లోని పేద ప్రజల పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండటం కొరకు పార్కు కావలెను.

**ఆఫీస్ రిమార్కులు**: కమ్యూనిటీ హాలు నిర్మాణము కొరకు స్థలం లభ్యత గా లేదు. కమ్యూనిటీ ఖాళీ స్థలములు లభిస్తే, పార్కుగా అభివృద్ధి చేయుటకు అవకాశము కలదు.

135/135- డివిజన్ లోని ప్రజలకు గ్రంధాలయం, కమ్యూనిటీ హాలు, యువకులకు "జిమ్" ఏర్పాటు చేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: సదరు ఏరియాలు కెనాల్ బ్యాంకు కు మరియు నాన్-లేఅవుట్ ఏరియాలుగా కలవు. కావున, గ్రంధాలయం, కమ్యూనిటీ హాలు, యువకులకు "జిమ్" ఏర్పాటుకు అవకాశము లేదు.

136/136- బుడమేరు కాలువ, రైవస్ కాలువ వంతెనకు రైలింగ్ వేయించాలి.

**ఆఫీస్ రిమార్కులు**: బుడమేరు బ్రిడ్జి రిపేర్ల కొరకు మరియు రైవస్ కాలువ వంతెనకు రైలింగ్ వేయుటకు గాను రూ.7.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు కొత్త బ్రిడ్జి నిర్మాణము చేపట్టుచున్నారు.

137/137- షిరిడి సాయి నగర్, ఆదర్శ కాలనీ, మురళీ నగర్, హనుమాన్ నగర్, టీచర్స్ కాలనీలకు సైడు కాలువలు కావలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెలిపిన కాలనీలకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ లు లేనందున, నూతనముగా కాలువలు నిర్మించుటకు రూ.180.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

139/139- అరండల్ పేట సంజీవయ్య కాలనీ నుండి రైవస్ కెనాల్ కాలువ ఒడ్డు 11 రేవులు రిపేరు చేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెలిపిన 11 సెంబర్ల దోభీ ఖానా ల నందు రిపేర్లు చేపట్టుటకు రూ.19.90 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

140/140- కొత్త వంతెన నుండి కాలవ ఒడ్డు రోడ్డు ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసు వరకు సైడ్ కాలువ కట్టవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెల్పిన ఏరియాల నందు దెబ్బతిన్న కాలువల స్థానములో నూతనముగా కాలువలు నిర్మించుటకు రూ.19.59 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. కాలువ పొడవు 210 మీటర్లు.

141/141- వారణాసి వారి వీధి, (మైసూర్ కేఫ్ రోడ్డు) అయినటలు వారి వీధి ½ పార్టు రోడ్డు వేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెల్పిన ఏరియాలు లోతట్టు ప్రాంతాలు. అందువలన వర్షపు నీరు నిలచిపోవుచున్నది. కావున, నూతనముగా రోడ్డు (L 128 Mts. x W 5.80 Mts.,) వేయుటకుగాను రూ.11.80 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

142/142- చాపరాల వారి వీధి, నెహ్రూ వీధి, ½ పార్టు రోడ్డు వేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెల్పిన ఏరియాలు లో లైయింగ్ ఏరియాలు. అందువలన వర్షపు నీరు నిలచిపోవుచున్నది. కావున, నూతనముగా రోడ్లు వేయుటకుగాను రూ.11.60 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. (రోడ్డు L- 92 Mts., x W – 6.60 Mts.)

143/143- దాసు వారి వీధి రోడ్డు కుంగినది. ఎత్తు రోడ్డు వేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెల్పిన ఏరియాలు లో లైయింగ్ ఏరియాలు. అందువలన వర్షపు నీరు నిలచిపోవుచున్నది. కావున, నూతనముగా రోడ్లు వేయుటకుగాను రూ.14.20 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. (రోడ్డు L- 134 Mts., x W – 5.50 Mts.)

144/144- గోగా వారి వీధి, జలీల్ వీధి, రోడ్డు వేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెల్పిన ఏరియాలు లో లైయింగ్ ఏరియాలు. అందువలన వర్షపు నీరు నిలచిపోవుచున్నది. కావున, నూతనముగా రోడ్లు వేయుటకుగాను రూ.15.60 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. (రోడ్డు L- 158 Mts.,)

145/145- మహబూబ్ సుభానీ వీధి, సైడ్ కాలువ రిపేరు చేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: వర్షపు నీరు పోవుటకు సైడ్ కాలువలు పాడైపోయినవి. కావున, మహబూబ్ సుభానీ వీధి నందు నూతనముగా సైడ్ కాలువలు నిర్మించుటకు రూ.5.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. (రోడ్డు L- 112 Mts.,)

146/146- కూర్మయ్య వంతెన వద్ద ఎంక్రోచ్మెంట్స్ తీయించవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.16.70 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

147/147- శాస్త్రి రోడ్డు నందు L&T సైడు కాలువలు గ్యాపులు కలవు.

**ఆఫీస్ రిమార్కులు**: ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్లు ఉండుట వలన L&T సైడు కాలువల నందు గ్యాపులు కలవు. ఏ.పి. ట్రాన్స్ కొ వారికి షిఫ్ట్ చేయుటకు వేరే స్థలము లేదు. కావున, సదరు డ్రెయిన్ (5 సెంటర్ల కల్వర్ లను ) ను సెంటర్ డ్రెయిన్ నకు కలుపుటకు జిగ్ జాగ్ అలైన్మెంట్ చేయుట కొరకు రూ.15.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

148/148- కూర్మయ్య రోడ్డు, సైడు కాలవ కల్వర్టు రిపేరు, కొత్తవంతెన రోడ్డు, సైడు కాలవ కల్వర్టు రిపేరు, సెప్రూా వీధి ప్రక్కన కలవ ఒడ్డు కల్వర్టు రిపేరు.

**ఆఫీస్ రిమార్కులు**: స్టార్మ్ వాటర్ డ్రెయిన్ చాలా ప్రాంతాలలో దెబ్బతిన్నందున 25 Mts., - 3 Culverts ల నిర్మాణము కొరకు రూ.12.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

149/149- కొత్త వంతెన బై పాస్స్ రోడ్డు కొల్లిపర వీధి నుండి మల్లెల శ్రీరమ మూర్తి రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు.

**ఆఫీస్ రిమార్కులు**: యు.జి.డి. లైన్ లేనందున, రూ.18.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

150/150- నంబూరి వారి వీధి, అంకమ్మ తల్లి గుడి దగ్గర, కాలువ రిపేరు.

**ఆఫీస్ రిమార్కులు**: పై కాలువ Length-72 మీ. రిపేర్లకు రూ.7.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

151/151- ఉర్దూ స్కూల్, కాజా వెంకటేశ్వర రావు స్కూల్స్ నందు నైట్ వాచ్ మెన్ కావలెను.

**ఆఫీస్ రిమార్కులు**: ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ కు వాచ్ మెన్ నియామకము విషయమై యు.ఓ. నోటు వ్రాయటమైనది.

152/152- అల్లూరి సీతారామరాజు వంతెన నుండి వినోదా టాకీస్ 10 కరంటు స్తంభాలు, 100 (LED) లైట్స్ ఏర్పాటు చేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: అల్లూరి సీతారామరాజు వంతెన నుండి వినోదా టాకీస్ వరకు 9 లైట్స్ ఏర్పాటు చేయడమైనది.

**శ్రీ కొంగితల లక్ష్మీపతి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

153/153- సైడు కాలువలను నిర్మించాలి.

**ఆఫీస్ రిమార్కులు:** రూ.6.06 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

154/154- ఇందిరా కాలనీ సంబంధించి డ్రైనేజీ కొత్త లైను వెయ్యాలి.

**ఆఫీస్ రిమార్కులు:** రూ.35.76 లక్షలతో అంచనాలు ఆమోదించబడినవి. డ్రైనేజీ కొత్త లైను వేయుట పూర్తి అయినది. రామాలయం వీధి నందు 3 సెంటర్ల ఇంటర్మీడియట్ మ్యాన్ హోల్స్ పురోగతి దశలో వున్నవి.

155/155- మధురానగర్ మెయిన్ రోడ్డులో స్పీడు బ్రేకర్లు నిర్మించాలి.

**ఆఫీస్ రిమార్కులు:** రబ్బర్ స్పీడు బ్రేకర్లు వేయుటకు (33 సెంటర్స్ నందు – 136 Rmt.,) గాను రూ.5.60 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

156/156- అంగన్వాడి కేంద్రాలలో బాత్ రూమ్ లు, వాటర్ బోరు వేయించాలి.

**ఆఫీస్ రిమార్కులు:** ICDS డిపార్టుమెంటు వారి పరిధిలోనిది.

157/157- V.V.నరసరాజు రోడ్డు నుండి శివాలయం వరకు CC రోడ్డు నిర్మించాలి.

**ఆఫీస్ రిమార్కులు:** రోడ్డు చాలా భాగం దెబ్బతిని, pot holes ఏర్పడినందున రూ.11.20 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

158/158- సాయిబాబా కాలనీ వాటర్ పైపులో డ్రైనేజీ వాటర్ కలుస్తుంది. ఈ సమస్యను పరిష్కరించగలరు.

**ఆఫీస్ రిమార్కులు:** వాటర్ సప్లై సమస్యను పరిష్కరించుట జరిగినది. మంచి నీటి సమస్య లేదు.

159/159- R.U.B. త్వరితగతిన పూర్తి చేయాలి.

**ఆఫీస్ రిమార్కులు:** బిల్స్ చెల్లింపు జరుగక పోవడంచేత కాంట్రాక్టర్ వర్క్ ఆపివేసినారు. ది.30-04-2022న చెల్లింపులు జరిగినవి మరియు ది.6-5-2022 నుండి వర్క్ పునఃప్రారంభించినారు.

162/162- కొత్త వీధి దీపాలు వేయాలి.

**ఆఫీస్ రిమార్కులు**: 18W. లైట్స్ - 22 నెం., ఏర్పాటు చేయుట జరిగినది. మిగిలిన వీధి దీపాలను వార్డు సభ్యుని కోరిక మేరకు ఏర్పాటు చేయుట జరుగును.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

163/163- కడియాల వారి వీధి, చలమల వారి వీధి, అంబేద్కర్ కాలనీ గిరిపురం, న్యూ గిరిపురం డ్రైనేజీ సమస్యలు అధికముగా ఉన్నవి.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: ఎప్పటికప్పుడు ఎయిర్ టెక్ మెషిన్ తో డ్రైనేజీని క్లియర్ చేయించుట జరుగుచున్నది.

164/164- అంబేద్కర్ కాలనీ, సీతారాంపురం పాపయ్య వీధి, ఫారెస్ట్ వారి వీధి బంకపల్లి వారి వీధిలో అధికముగా వాటర్ సమస్య ఉన్నది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: పైన తెల్పిన వీధులలో నాణ్యతా ప్రమాణాలతో మంచి నీరు సరఫరా జరుగుచున్నది. సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకొనుట జరుగుచున్నది.

167/167- తరిమెల్ల నాగిరెడ్డి వీధి, ఇస్మాయిల్ వీధి, డిల్లీ కోటమ్మ వీధి, ఇందుపల్లి జయరాజు వీధి, జిల్లా రాములు వీధి, చిలకా ప్రసాద్ వీధి, బొంగరాల మోషే వీధి, బొప్పూరి పురుషోత్తం వీధి, పంది ఏసేబు వీధి, మీ సేవా పక్క రోడ్డు. ఈ వీధులలో సైడు కాలువ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని వీధులలో కొత్త సైడు కాలువలు నిర్మించాలి.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: స్టార్మ్ వాటర్ డ్రెయిన్ లు లేనందున, పైన తెల్పిన వీధులలో సైడు కాలువలు నిర్మించుటకు రూ.102.00 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

169/169- 24వ డివిజన్ లో ముఖ్యంగా మంచినీరు, డ్రైనేజీ నీరు కలిసి వస్తున్నాయి. ప్రజలు ఆ నీరు త్రాగుచున్నారు కావున వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: పైన తెల్పిన వీధులలో నాణ్యతా ప్రమాణాలతో మంచి నీరు సరఫరా జరుగుచున్నది. సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకొనుట జరుగుచున్నది.

171/171- 24వ డివిజన్ లో తరచూ వీధి దీపాలు పోతున్నాయి. మంచి వీధి దీపాలు వేయించగలరని కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: వెలగని వీధి దీపములకు రిపేర్లు చేయుట జరిగినది.

172/172- 24వ డివిజన్ లో శాతవాహన కాలేజీ గోడ చిన్నదిగా ఉండడం వలన లోపలి నుండి పడేసే చెత్త ఇతర సామానులు వేయడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున అక్కడ గోడ పెద్దదిగా కట్టించగలరని కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: శాతవాహన కాలేజీ ప్రైవేటు కాలేజీ అయినందున నగరపాలక సంస్థ నిధుల నుండి ఖర్చు పెట్టుటకు అవకాశము లేదు.

**<u>శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

174/174- 28వ డివిజన్ లో కుట్టు శిక్షణా కేంద్రం మన కార్పోరేషన్ తరపున లేదు. అక్కడ పేద, మధ్య తరగతి వారు చాలామంది ఉన్నారు. వారి జీవనోపాధికి కుట్టుశిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

<u>ఆఫీస్ రిమార్కులు:</u>

మహిళా కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయుటకు ఎస్టేట్ ఆఫీసర్ గారికి యు.ఓ. నోటు పంపడమైనది.

**శ్రీ బాలి గోవిందు, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

179/179- గాంధీనగర్ కరీమ్ హోటల్ వద్ద, శారదా కాలేజీ వద్ద, సీతన్నపేట మొదలగు అనేక ప్రదేశాలలో సైడ్ డ్రైన్స్ నుండి పాడైన మురుగునీరు రోడ్ల మీదకి వచ్చుట వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యను పరిష్కరించాలి.

**ఆఫీస్ రిమార్కులు**: పైన తెలిపిన ప్రదేశములలో దెబ్బతిన్న సైడ్ డ్రైన్స్ రిపేర్ల కు రూ.4.80 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

180/180- డివిజన్ పరిధి లోని అనేక వీధులలో విద్యుత్ దీపాలు లేని ప్రదేశాలలో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 18W. లైట్స్ - 21 నెం., 35W. లైట్స్ - 11 నెం., 70W. లైట్స్ ఏర్పాటు చేయుట జరిగినది. మిగిలిన వీధి దీపాలను వార్డు సభ్యుని కోరిక మేరకు ఏర్పాటు చేయుట జరుగును.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

181/181- 17వ డివిజన్ లో ఇంటిపన్నుపై పేరు మార్పు కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

ఆఫీస్ రిమార్కులు: బి – ఫారం క్రింద కేటాయించిన స్థలములల్లో నిర్మించిన గృహములపై విధించిన 'సూపర్ స్ట్రక్చర్ టాక్స్' ను పన్ను విధించు సమయములో అసలు / మొదటి లబ్దిదరుని పేరు పై మతమే పన్ను విధించబడుతున్నది. యిది విధాన సంబంధమైన విషయం. 'సూపర్ స్ట్రక్చర్ వర్గీకరణ క్రింద ఆస్తులపై పన్ను వాసులు చేయబడుచున్నవి మరియు సదరు ఆస్తులు తదుపరి కాలములో రిజిస్టర్ చేయబడిన యెడల, అటువంటి ఆస్తుల యజమానుల అభ్యర్ధన మేరకు ఇ.ఆర్.పి. మాడ్యుల్లో ఇప్పటికే నమోదు కాబడిన వున్న 'సూపర్ స్ట్రక్చర్ వర్గీకరణ జాబితా నుండి సదరు ఆస్తులను తొలగించవలసినదిగానూ తద్వారా రిజిస్టర్ చేయబడిన యజమానికి అనుకూలంగా మ్యుటేషన్ ను సులభతరం చేయడానికి ఇప్పటికే ప్రతిపాదనలు సి. అండ్ డి.యం.ఏ., కు పంపబడుతున్నవి.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

183/183- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి గారికి ధన్యవాదములు తెలుపుచున్నాను. అదేవిధంగా స్థానిక 17వ డివిజన్ లో 1846 ఇళ్ళకు హామీపత్రాలను ఇవ్వడం జరిగింది. వాటిని వెంటనే పట్టాలుగా ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ఆఫీస్ రిమార్కులు: CRDA రైతులు కోర్టులో కేసులు వేసినందున ఈ విషయము కోర్ట్ వారి వద్ద పెండింగ్ నందు వున్నది.

**శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

185/185- 48వ డివిజన్ లోని ఆళ్ళ నాగయ్య వీధి మరియు గుండు రామారావు వీధులలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.17.10 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

**శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

189/189- 51వ డివిజన్ లో కుమ్మరి వీధులలో UGD డ్రైనేజీ నీరు over flow సమస్య, L&T వారు నిర్మించిన కాలువలలో మురికి నీటి పారుదల సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు మరియు ఎల్ అండ్ టి వారికి తెలుపబడినది.

190/190- 51వ డివిజన్ లో శ్రీ శివకోటి నరసింహాచారి నీటి రిజర్వాయర్ మరమ్మత్తులను వెంటనే చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు అమోదించబడి Raghavednra Constructions వారికి కేటాయించబడినవి. పనులు మొదలు పెట్టుటకు నోటీసు జారీ చేయడమైనది.

**శ్రీమతి భీమిశెట్టి ప్రవళిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

192/192- లూర్దు నగర్ సమాధుల బ్యాక్ సైడ్ కొండ మీదకి వాటర్ పైపు లైను పెద్దది వెయ్యాలి. భూస్టర్ పెట్టాలి.

**ఆఫీస్ రిమార్కులు**: 15వ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్ క్రింద రూ.46.00 లక్షలకు అంచనాలు మంజూరు చేయబడినవి. పనులు మొదలు పెట్టవలసి వున్నవి.

193/193- రామచంద్రనగర్: వినాయకుడి గుడి రోడ్డు కొత్తది వెయ్యాలి.

**ఆఫీస్ రిమార్కులు**: వినాయకుడి గుడి రోడ్డు లో బి.టి. రోడ్డు పనులు పూర్తి అయినవి.

194/194- కామినేనినగర్: డొంక రోడ్డు సైడ్ డ్రైనేజీ లెవల్స్ సరిగా లేవు. దానిని సరి చెయ్యాలి.

**ఆఫీస్ రిమార్కులు**: మహానాడు రోడ్డులో మిగిలిన డ్రెయిన్ లు, డొంక రోడ్డు వద్ద కల్వర్ కట్టుటకు రూ.198.70 లక్షల అంచనాలతో టెండర్లు పిలువడమైనది.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

195/195- కుమ్మరి బజార్ లో కొన్ని రోడ్లు ఎత్తు పెంచవలెను మరియు పైపు లైన్ కోసం త్రవ్విన రోడ్డు, సైడ్ డ్రైన్ లు మరమ్మత్తులు చేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.15.00 లక్షలకు అంచనాలు ఆమోదింపబడినవి. ప్రస్తుతము టెండర్ స్టేజి నందు వున్నవి. గడువు తేది: 10-05-2022.

196/196- ఓల్డ్ ప్రతిభానికేతన్ రోడ్డులో కొండ ప్రాంతం వారికి డ్రెన్ సైడ్ డ్రెన్ లతో రోడ్డు నిర్మించవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.6.82 లక్షలకు అంచనాలు ఆమోదింపబడినవి. యు.జి.డి వర్క్ పూర్తి అయిన తదుపరి రోడ్డు వర్క్ ప్రారంభించబడును.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

198/198- 62వ డివిజన్ లోని రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.9.80 లక్షల వ్యయముతో రోడ్డు ప్యాచ్ వర్క్ లు జరుగుచున్నవి. అన్ని రోడ్డులను (1200 మీటర్లు) బి.టి. రోడ్డులు గా వేయుటకు రూ.70.00 లక్షలు అంచనాలు వేయబడినవి.

199/199- 62వ డివిజన్ లో ప్రధాన సమస్య డివిజన్ లో ఇంతవరకు కళ్యాణమండపం లేకపోవడము. అందువలన 62వ డివిజన్ లో కళ్యాణమండపం కట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.1.00 కోటి రూపాయలకు పనులు మంజూరు చేయబడినవి.

200/200- 62వ డివిజన్ లోని పార్కులు ఖాళీగా ఉన్నవి. వాటిలో అంగన్ వాడీ పాఠశాలలను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము. తద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

**ఆఫీస్ రిమార్కులు**: అంగన్ వాడీ స్కూల్సు ICDS డిపార్టుమెంటు వారి పరిధిలోనివి. కమ్యూనిటీ పార్కు స్థలంలో అటువంటి కట్టడములు అనుమతించబడవు.

201/201- 62వ డివిజన్ లోని పార్కులకు సంబంధించి ప్రహరీ గోడలు మరియు వాటికి గేట్లు అమర్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: గుడి ఎదురుగా కల పార్కు యందు రిపేర్లు మరియు ఆధునికీకరించుటకు రూ.13.30 లక్షలతో అంచనాలు తయారు చేయబడినది. మరియు AVS.Reddy పార్కు యందు రిపేర్లు మరియు ఆధునికీకరించుటకు రూ.21.30 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

202/202- 62వ డివిజన్ లో సచివాలయాలకు సంబంధించి చుట్టూ ప్రహరీ గోడ మరియు వాటికి గేట్లు అమర్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: సచివాలయము నెం.268 నుండి 271 వరకు కాంపౌండ్ వాల్ 300 మీటర్ల ఎత్తు పెంచుటకు మరియు గేట్ల నిర్మాణమునకు అంచనా రూ.40.00 లక్షలకు తయారు చేయడమైనది.

203/203- 62 వ డివిజన్ లోని మరియు VMC లోనే మంచి పేరున్న పాఠశాల మన పుచ్చలపల్లి సుందరయ్య హై స్కూల్. ఈ హై స్కూల్ నందు నూతన తరగతి గదులు త్వరితగతిన నిర్మించాలి మరియు మరో పాఠశాల చలసాని సూర్యప్రకాష్ పాఠశాల నందు ప్రహరి గోడ నిర్మించుటకు ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: 20 అదనపు క్లాసు రూములు నిర్మాణమునకు రూ.240 లక్షలు మొత్తము నాడు-నేడు ఫేజ్-2 కింద మంజూరు అయినది.

205/205- 62వ డివిజన్ లోని కొన్ని ప్రాంతాలలో వీధి దీపాల కొరత ఉన్నది. వాటి స్థానంలో కొత్తవి వేయుటకు ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రస్తుతము 10 నెంబర్లు 18 వాట్ల లైట్లు ఏర్పాటు చేయబడినవి. వార్డు మెంబరు గారి కోరిక మేరకు మిగిలిన లైట్లు కూడా ఏర్పాటు చేయబడును.

206/206- 62వ డివిజన్ లో అతి ప్రధాన సమస్య పారిశుద్ధ్య కార్మికుల కొరత మరియు సానిటేషన్ కు సంబంధించి తోపుడు బండ్లు, డస్ట్ బిన్లు, ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: 150 మంది అదనపు అవుట్ సోర్సింగ్ వర్కర్లను తీసుకొనుటకు ప్రభుత్వ అనుమతి కోరడమైనది. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే తదుపరి చర్య తీసుకొనబడును. Conservancy articals కొనుగోలు కొరకు టెండర్లు పిలుచుట జరిగినది. టెండర్లు ఫైనలైజ్ అయిన తదుపరి తదుపరి చర్య తీసుకొనబడును.

208/208- 62వ డివిజన్ లోని పాకిస్తాన్ కాలనీ, LBS నగర్, పటేల్ నగర్ మొదలగు ప్రాంతాలలో ఇళ్ళ పట్టాల రెగ్యులరైజేషన్ మరియు సేల్ డీడ్ లు ఇప్పించుట మరియు ఇళ్ళ పట్టాలకి సంబంధించి ఎండార్సుమెంట్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పాకిస్తాన్ కాలనీ లోని 50 ఇళ్ళ స్థలాలకు మరియు LBS.నగర్ పటేల్ నగర్ లలోని 126 ఇళ్ళ స్థలములు రిజిస్ట్రేషన్ చేయబడును.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

212/212- రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని L&T వారిచే పెండింగ్ ఉన్న సైడ్ డ్రైన్స్ వర్క్స్ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వారికి లేఖ వ్రాయుట జరిగినది.

214/214- నగర పరిధిలో 64 వార్డులలో ఆయా గౌరవ కార్పోరేటర్ల అభ్యర్థన మేరకు Speed Breakers వేసే దిశగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: 34, 35 మరియు 55 డివిజన్లలో స్పీడ్ బ్రేకర్లు వేయుటకు అంచనా రూ.4.81 లక్షలు మంజూరు కొరకు సమర్పించడమైనది.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

215/215- 35వ డివిజన్ లో ఉన్న రజకులకి CK రెడ్డి రోడ్డు కాలువ వెంబడి దోభిఖానా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: దోభీఘాట్ నిర్మాణమునకు అనుమతి కొరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిని కోరడమైనది.

216/216- 35వ డివిజన్ లో పలు చోట్ల జనం కోరిక మేరకు స్పీడ్ బ్రేకర్స్ జోసఫ్ వీధి, నాడార్ వీధి, డేవిడ్ వీధి, కౌతా సుబ్బారావు వీధిలో తక్షణమే వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: 34, 35 మరియు 55 డివిజన్లలో స్పీడ్ బ్రేకర్లు వేయుటకు అంచనా రూ.4.81 లక్షలు మంజూరు కొరకు సమర్పించడమైనది.

219/219- 35వ డివిజన్ లో బాగా దోమల బెడద ఉన్న కారణంగా దానికి తగు నివారణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే కౌతా వారి స్కూలు దగ్గర ఒక కొత్త స్ట్రీట్ లైట్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కౌతా సుబ్బారావు మునిసిపల్ స్కూలు వద్ద కొత్త లైటును వేయుట జరిగినది. ప్రతి రోజు ఉదయం – సాయంత్రం సైడ్ కాలువల యందు ఫాగింగ్ ఆపరేషన్ నిర్వహించుట జరుగుచున్నది.

220/220- 35వ డివిజన్ లో గల డ్వాక్రా మహిళలకు కొత్త ఋణాలు మరియు డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుకు అనుమతి వచ్చేలా చేయమని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: బ్యాంకు లింకేజి స్వయం సహాయక సంఘములకు కొత్తగా ఋణము 69 సంఘములకు రూ.2.22 కోట్లు టార్గెట్ ఇవ్వగా ఇప్పటివరకు 141 సంఘములకు రూ.4.089 కోట్లు మంజూరు అయినవి.

221/221- 35వ డివిజన్ లో CK రెడ్డి రోడ్డు సైడు కాలువ సుందరీకరణ మరియు వాకింగ్ ట్రాక్ అలాగే పార్కు తక్షణమే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే డివిజన్ లో ఉంటున్న యువతీ యువకులకు వ్యాయామశాల ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ఈ పనికి 15 వ ఆర్థిక సంఘం నిధులతో 4 సార్లు టెండర్లు పిలుచుట జరిగినది, ఎవరూ పాల్గొనలేదు.

**శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

224/224- 42వ డివిజన్ పరిధిలో ఆర్య వైశ్యుల సంఘం యొక్క కోరిక మేరకు వాసవీమాతా మందిరము నిర్మించుకొనుటకు స్థలమును కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: వాసవీ మాత మందిరము నిర్మించుటకు అనువైన స్థలము 42 వ డివిజన్ లో లభ్యము కాలేదు.

225/225- క్రాంబే రోడ్డును YSR రోడ్డుగా పేరు మార్చవలసినదిగానూ మరియు సదరు రోడ్డు నందు అనగా శివాలయం సెంటర్ వింగ్ వద్ద YSR గారి విగ్రహం ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: (1) గౌరవ సుప్రీమ్ కోర్టు వారి ఆదేశములు మరియు SLP(C) No.8519/2006 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.18 dt.18.02.2013 Transport, Roads & Buildings (Roads-1) Department ప్రకారము పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్స్, ఇతర పబ్లిక్ యుటిలిటీ ప్లేసెస్ నందు ఎటువంటి విగ్రహములు ఏర్పాటు చేయుటకు అనుమతించరాదు.

(2) రోడ్డు పేరు మార్చుటకు నగరపాలక సంస్థ చట్టము సెక్షన్-418 ప్రకారము పేరు నిర్ణయించు అధికారము నగరపాలక సంస్థకు కలదు.

226/226- 42వ డివిజన్ నందు ఖాళీ స్థలము ఎక్కువగా ఉన్నందున ఏదైనా ఒక స్థలము నందు VMC షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన యెడల VMC వారికి ఆదాయం వచ్చు విధంగా మరియు చిరు వ్యాపారస్తులకు ఉపయోగం కలుగునట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగాను మరియు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తును నిర్మించిన యెడల కాపు భవనంగా ఉపయోగించుకొనుటకు వీలుగా ఉంటుంది. కావున సదరు నిర్మాణము వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ. 58 లక్షలకు అంచనా తయారు చేయడమైనది.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

228/228- 44వ డివిజన్ లోని లేబరు కాలనీలో గల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వెనుక ఉన్న స్థలంలో మహిళలకు గతంలో వెల్ఫేర్ సెంటర్ లో ఉపాధి కోసం కుట్టు మిషన్ నేర్పించి ఉపాధి కలుగ చేసినట్లుగా ఖాళీ స్థలములో హాల్ నిర్మించి ఉపాధి ఏర్పాటు చేయవలెను. మరియు డ్వాక్రా మహిళలకు మీటింగు హాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ. 58 లక్షలకు అంచనా తయారు చేయడమైనది.

229/229- 44వ డివిజన్ లోని లేబరు కాలనీలో గల పార్కులను ఆధునీకరణ చేసి వాటిలో ఒక దానిలో పెద్దలకు వాకింగ్ ట్రాక్ మరియు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలి. మరొక పార్కులో చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: లేబరు కాలనీ యందు రూ.20 లక్షల వ్యయముతో ఒక పార్కు నిర్మాణము పూర్తి అయినది. మరియొక పార్కు విషయమై అంచనా తయారు చేయవలసి యున్నది.

230/230- 44వ డివిజన్ లోని 6 బిల్డింగుల వెనుక గల స్థలంలో పాములు, దోమలు మరియు మురికి నీరు రాకుండా చదును చేసి సుందరీకరణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: స్టేడియం యొక్క సివిల్ వర్కులు పూర్తి అయిన తదుపరి గ్రీనరీ వర్క్ చేపట్టబడును. అందుకు అంచనాలు తయారు చేయబడును.

**శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

233/233- 12వ డివిజన్ నందు అంగన్ వాడీ కేంద్రం లేదు. ఈ డివిజన్ లో అంగన్ వాడీకి వచ్చు వారు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, అంగన్ వాడీ కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ICDS మరియు ఇంజనీరింగ్ విభాగం వారిచే రూ.7.00 లక్షలకు అంచనా తయారు చేయడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదలు:**

234/234- 13వ డివిజన్ లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నది. పిల్లలను, పెద్దలను కరుస్తూ ఉండటం వలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున కుక్కలు కరిచినపుడు వాడే Anti – Rabis వాక్సిన్ ను మనకున్నటువంటి ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రామరాజ్య నగర్, రాజీవ్ నగర్, కృష్ణ లంక మెటర్నిటీ సెంటర్లలో ARV Vaccine అందుబాటులో ఉంచడమైనది. కుక్క కాటుకు గురి అయిన వారికి వ్యాక్సిన్ ఇవ్వటం జరుగుతున్నది.

235/235- నగరంలో ఎన్నికైన 64 మంది వార్డు మెంబర్లకు ఒక్కొక్క మెంబరుకు రెండేసి చొప్పున పబ్లిక్ కుళాయిలను మెయిన్ రోడ్లలో వేయించేందుకు అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

ప్రతి డివిజన్ లోను వీధి లైట్లు పాడై వెలగడం లేదు. కావున వెలగని వీధి లైట్ల స్థానములో కొత్త లైట్లు వెంటనే వేయించవలసినదిగా కోరుచున్నాము.

డివిజన్ లో పాడైన BT రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము పబ్లిక్ ట్యాప్స్ ఇచ్చుటకు అవకాశము లేదు. 12 వ డివిజన్ నందు 5 నెం. 18 వాట్ లైట్లు ఏర్పాటు చేయబడినవి. రూ. 9.90 లక్షలు విలువ గల BT ప్యాచ్ వర్కులకు అంచనాలు మంజూరు చేయబడినవి, టెండరు స్టేజి లో వున్నవి, గడువు తేది: 16.05.2022.

**శ్రీమతి బెల్లం దుర్గ, 15వ వార్డు మెంబరు గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

236/236- 15వ డివిజన్ లోని సాయిరామ కట్ పీసెస్ రోడ్డులో గల అవుట్ ఫాల్ డ్రైన్ షుమారుగా 4 అడుగుల వెడల్పు, లోతు 6 అడుగులు ఉన్నవి. ఆ యొక్క డ్రైన్ ప్రక్కన నివసించు వారి పిల్లలు సదరు డ్రైన్ లో పడిపోవుచున్నారు. కావున ఆ డ్రైన్ కు గ్రిల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: Sairam కట్ పీసెస్ రోడ్ లో అవుట్ ఫాల్ డ్రెయిన్ కు గ్రిల్స్ ఏర్పాటు చేయుటకు రూ. 7.00 లక్షలు అంచనా తయారు చేయటమైనది.

237/237- 15వ డివిజన్ లోని సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు నుండి 20 MLD అవుట్ ఫాల్ డ్రైన్ లేకపోవటం వలన కృష్ణా నదీ తీర ప్రాంతం లోని వివిధ రోడ్లలోని డ్రైన్ నీళ్ళు అన్నియు సాయి కట్ పీసెస్ రోడ్డులో నుండి కృష్ణా నదిలో కలుస్తున్నవి. ఆ డ్రైన్ వలన కృష్ణా నది పొంగినప్పుడు అచట నుండి నీరు గాంధీ కాలనీ, యర్రబోతు వారి వీధి, సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు, కృష్ణవేణి నదిలో ప్రజల ఇళ్ళు మునిగిపోవుచున్నవి. కావున ఆ యొక్క డ్రైన్ కృష్ణా నదిలో కలవకుండా 20 MLD పంపింగ్ స్టేషన్ లో కలుపవలెను. దానివలన కృష్ణా నది వచ్చినపుడు ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది లేకుండా యుందురు. కావున ఆ యొక్క అవుట్ ఫాల్ డ్రైన్ ను నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: సాయిరాం కట్ పీసెస్ రోడ్ నుండి 20 MLD పంపింగ్ స్టేషన్ వరకు 450 మీటర్ల దూరముగల అవుట్ ఫాల్ డ్రెయిన్ పనికి అంచనా రూ. 275.65 లక్షలకు అంచనా తయారు చేయబడినది.

238/238- 15వ డివిజన్ లోని ఈనాడు కాలనీలో గల సాయిరాం స్ట్రీట్,

1) ఠాగూర్ రోడ్డు లోని డోర్ నెం.61-23-11D నుండి డోర్ నెం.61-22/1-22 వరకు, 2) శివ గంగా భవాని రోడ్డు డోర్ నెం.61-25/4-5D నుండి దత్త సాయి అపార్టుమెంటు వరకు 3) రాయిపాటి సత్యయ్య వీధి డోర్ నెం.61-25/1-9C నుండి end point వరకు 4) రాయిపాటి వెంకట రమణా రోడ్డు Dr.No.61-25/5-9 నుండి end point వరకు 5) కొల్లిపర వారి వీధిలో డోర్ నెం.61-25-2/9 నుండి end point వరకు 6) రాయిపాటి సత్యయ్య వీధి నుండి పాత STP రోడ్డు వరకు గల రోడ్డు చాలా అధ్వాన్నముగా యున్నది. ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, పైన తెలిపిన రోడ్లకు సిమెంట్ రోడ్లు వేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: పై అంశములో చూపబడిన రోడ్ వరుస నెం.1 కి అంచనా రూ. 20.42 లక్షలు, రోడ్ వరుస నెం.2 కి అంచనా రూ. 19.87 లక్షలు, రోడ్ వరుస నెం.3 కి అంచనా రూ.18.00 లక్షలు, రోడ్ వరుస నెం.4 కి అంచనా రూ.12.50 లక్షలు, రోడ్ వరుస నెం.5 కి అంచనా రూ. 12.00 లక్షలు, రోడ్ వరుస నెం.6 కి అంచనా రూ.20.00 లక్షలు తయారు చేయబడినవి.

239/239- 15వ డివిజన్ లోని యర్రబోతు వారి వీధి, నీలవేణి రోడ్డు, VM రంగా రోడ్డు, శివ శంకర రోడ్డు, కృష్ణవేణి రోడ్డు, సాయి కట్ పీసెస్ రోడ్డులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను వేసినారు. కావున ఈ రోడ్లలో ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఆ యొక్క రోడ్డులకు సిమెంట్ రోడ్డులు వేయవలసినదిగా కోరుచున్నాను. మరియు రఘు రోడ్డునకు సైడు కాలువలు లేకపోవుట వలన వర్షం నీరు పోవుటకు మార్గం లేదు. వర్షాకాలము ప్రజలు ఇబ్బందులకు గురి అగుచున్నారు. కావున రఘు రోడ్డునకు సైడు కాలువలు నిర్మించవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: యర్రబోతు వారి వీధికి రూ.35.50 లక్షలు, నీలవేణి రోడ్ కు రూ.33.24 లక్షలు, VM రంగా రోడ్డుకు రూ.30.50 లక్షలు, శివ శంకర రోడ్డుకు రూ.30.10

లక్షలు, కృష్ణవేణి రోడ్డుకు రూ.24.16 లక్షలు, సాయి కట్ పీసెస్ రోడ్డుకు రూ.29.84 లక్షలు మంజూరు కాబడి పనులు పురోగతిలో వున్నవి. రఘు రోడ్డు సైడు డ్రెయిన్ లు రిపేర్లకు రూ. 2.23 లక్షలు అంచనా తయారు చేయబడినవి.

240/240- 15వ డివిజన్ లో రామలింగేశ్వర్ నగర్ చివరి ప్రాంతమైన గాంధీ కాలనీ, గులాబీతోట ఏరియా మరియు ఈనాడు కాలనీ ప్రాంతం వారు మంచినీరు లేక చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు. కృష్ణానది ప్రక్కన ఉండి కూడా త్రాగడానికి నీరు లేక అలమటించి పోవుచున్నారు. ఈ యొక్క ప్రాంతమునకు 15వ ఫైనాన్సు లో వాటర్ ట్యాంక్ శాంక్షన్ అయి ఉన్నది అన్నారు. కానీ ఆ యొక్క ఫైనాన్స్ లో శాంక్షన్ అయినదా లేదా లేకపోతే శాంక్షన్ చేసి ప్రజల ఇబ్బందులను గమనించి ఆ యొక్క వాటర్ ట్యాంక్ ను శాంక్షన్ చేయవలెను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** 15వ ఆర్ధిక సంఘం నిధుల నుండి ఈ పనికి రూ. 4.00 కోట్లు మంజురైనవి. పని టెండరు స్టేజి లో వున్నది.

241/241- 15వ డివిజన్ లోని గాయత్రీ రోడ్డు నుండి ఈనాడు కాలనీ వరకు గల ప్రాంతము లోని పిల్లలు చదువుకొనుటకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు హై స్కూల్ లేనందున ఈ ప్రాంత పిల్లలు చదువుకొనుటకు హైవే రోడ్డు క్రాస్ అవుతుంటే పిల్లలకు ప్రమాదము కలిగి చనిపోవుచున్నారు. కావున గాంధీ కాలనీ ప్రక్కన గల స్థలములో హై స్కూల్ నిర్మించి ఈ యొక్క ప్రాంత ప్రజలకు ఇబ్బందులను తీర్చవలసిందిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** టౌన్ ప్లానింగు విభాగము నుండి హై స్కూల్ నిర్మించుటకు ప్లానులు అందవలసి ఉన్నది.

242/242- 15వ డివిజన్ లోని కొల్లిపర వారి వీధి మరియు నిమ్మల వారి వీధి నుండి ఆళ్ళ చెల్లారావు వీధి వరకు గల వివిధ రోడ్డులకు అప్రోచ్ లు సరిగా లేకపోవటం వలన మెయిన్ రోడ్డు యనమలకుదురు రోడ్డుపై వచ్చు వాహనాలు వలన రోడ్డులో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుచున్నవి. కావున నిర్మల కృష్ణా రోడ్డు నుండి ఆళ్ళ చెల్లారావు వీధి వరకు అప్రోచ్ లు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** బి.టి. ప్యాచ్ వర్కులు పూర్తి అయినవి.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

244/244- 23వ డివిజన్ నందు ప్రజలు అనారోగ్యముతో బాధ పడుచున్నప్పుడు డివిజన్ నుండి ప్రభుత్వ హాస్పటల్ కి వెళ్ళటానికి చాలా దూరంగా ఉన్నందున ప్రజలు ఆక్కడికి వెళ్లి వైద్యం చేయించుకోవటానికి చాలా ఇబ్బందులు పడుచున్నారు. తీవ్ర అనారోగ్యముతో బాధ పడే వారికి ఇది ప్రమాదకరం కాబట్టి 23వ డివిజన్ నందు గల CVR ప్రాంగణములో ఒక ఆరోగ్య కేంద్రాన్ని మరియు అంగన్ వాడీ కేంద్రమును ప్రజల కొరకు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. నా డివిజన్ లో 93, 97, 98 మూడు సచివాలయాలు కలవు. కావున

ఈ మూడింటికీ కలిపి ఒక ఆరోగ్య కేంద్రం మరియు అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయుట DM&HO వారి పరిధి లోనిది, VMC వారి పరిధి లోనిది కాదు.

**శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

246/246- 45వ డివిజన్ రోటరీ నగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహమును కళ్యాణమండపంగా మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: బి.సి. హాస్టలు భవనము నగరపాలక సంస్థ పరిధిలోనిది కాదు.

247/247- 45వ డివిజన్ సితార సెంటర్ నుండి RTC డిపో వరకు రోడ్డు ప్రక్క చిల్డ్రన్ పార్కు, పెద్దలకు, మహిళలకు, వాకింగ్ ట్రాక్ మరియు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: త్వరలో పనులు మొదలు పెట్టబడును.

249/249- 45వ డివిజన్ స్వయం ఉపాధి నిమిత్తము మహిళలకు కుట్టు మిషన్ తరగతులను, అంగన్ వాడీ కేంద్రం, డ్వాక్రా మహిళలు మీటింగ్ పెట్టుకొనుటకు జోజి నగర్ లో కమ్యూనిటీ హాల్ ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : మహిళలకు కుట్టు మిషన్ ల పై శిక్షణ ఇచ్చుటకుగాను45వ డివిజన్ నందు నగరపాలక సంస్థకు చెందిన ఒక భవనమును కేటాయించవవలసినదిగా కోరుతు ఎస్టేట్ ఆఫీసర్ VMC వారికి ది.02-07-2021 తేదిన U.O నోట్ ను పంపడమైనది అని కౌన్సిల్ వారికి తెలియచేయడమైనది.

250/250- 45వ డివిజన్ కబేళా సెంటర్, చనుమోలు వెంకట రావు ఫ్లై-ఓవర్ దగ్గర గల రామాలయం వీధి డ్రైనేజీ కాలువలు మరమ్మత్తులు చేయుట. కాలువ కల్వర్టు, CC రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : రూ.16.25 లక్షలకు అంచనాలు తయారు చేయడమైనది.

251/251- 45వ డివిజన్ లోని కొండ ప్రాంతములో గల డ్రైన్లు, మెట్లు మరియు తుప్పు పట్టిన వాటర్ పైపులను తొలగించి కొత్త పైపులు ఏర్పాటు, మెట్లు నిర్మాణము చేయవలెను. చిన్న (కచ్చా) డ్రైన్లను ఫ్లై-ఓవర్ దగ్గర మెయిన్ డ్రైన్ లోనికి కలుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : రూ.16.25 లక్షలకు అంచనాలు తయారు చేయడమైనది.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

252/252- 11 వ డివిజన్ కు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఎటువంటి కార్యాలయము లేదు. కావున 11వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు కార్యాలయాన్ని కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : సర్కిల్-3 లోని ఇతర శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయాల నిర్మాణమునకు కావలసిన స్థలముల ఎంపిక విషయమై టౌన్ ప్లానింగు విభాగమును కోరడమైనది.

254/254- 11వ డివిజన్ కరణం గారి బజారు మొదటి అడ్డ రోడ్ (ఎడమ చేతి వైపు) పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజి పాడవడం, రోడ్ మొత్తం పల్లం అవడం వలన తరచూ డ్రైనేజీ పొంగి మురికి నీరు రోడ్ మీద నిలబడి పోతున్నది. ఈ సమస్యకు పరిష్కారంగా డ్రైనేజి పైపులను మార్చి మరియు రోడ్ ఎత్తును పెంచి నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : కరణం గారి బజార్ మొదటి క్రాస్ రోడ్డు నందు ఎడమ చేతి వైపు కొత్త UGD పైపు లైనులు వేయుటకు రూ.7.50 లక్షలకు అంచనా తయారు చేయబడినది.

255/255- 11వ డివిజన్ భాగయ్య బజారు మొదటి అడ్డ రోడ్ (ఎడమ చేతి వైపు) మాన్ హోల్స్ లేకపోవుట వలన డ్రైనేజి పొంగిపోర్లుచున్నది. ఈ సమస్యకు పరిష్కారంగా రెండు మాన్ హోల్స్ నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : భాగయ్య బజార్ మొదటి క్రాస్ రోడ్డు నందు ఎడమ చేతి వైపు కొత్త UGD పైపు లైనులు వేయుటకు రూ.0.90 లక్షలకు అంచనా తయారు చేయబడినది.

256/256- 11వ డివిజన్ వివేకానంద కాలనీ తంగెళ్లమూరి వారి వీధి, యలమంచిలి కుటుంబయ్య పార్క్ ప్రక్క వున్న ఖాళీ స్థలములో మల్టీ పర్పస్ లైబ్రరీ నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : మాస్టరు ప్లాను యందు సదరు స్థలం 33 అడుగుల రోడ్డు గా చూపబడినది.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

258/258- 63వ డివిజన్ లో వున్న ఆరు సచివాలయములలో కొన్ని చోట్ల వాలంటీర్లు మాని వేసినారు. వారి స్థానములో ఎవరినీ నియమించక పోవడం వలన ప్రజలు సరియైన సమాచారము లేక పనులు మానుకొని యిబ్బంది పడుచున్నారు. కావున వాలంటీర్ లను భర్తీ చేయవలసిందిగా ప్రతిపాదన చేయుచున్నాను.

అంతే గాక 276 సచివాలయములలో Wi-fi సౌకర్యం లేనందున సచివాలయ సిబ్బంది చాలా యిబ్బంది పడుచున్నారు. కావున Wi-fi సౌకర్యం ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : 97 ఖాళీలకు గాను 88 మంది వాలంటీర్లను నియమించుట జరిగినది. Wi-fi సౌకర్యం ఏర్పాటు చేయుట జరిగినది.

259/259- 63వ డివిజన్ లోని చాలా ప్రాంతాలలో డివైడర్లు లేనందు వలన యువకులు బైకులు అతి వేగంగా నడిపి యాక్సిడెంట్స్ చేయడం కాక, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున ముఖ్య కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : స్కూల్ జోన్లు మరియు ఇతర ప్రాంతాలలో 14 నెం. స్పీడు బ్రేకర్లు (144 R.Mts.,) ఏర్పాటు చేయుటకు రూ.4.89 లక్షలకు అంచనాలు తయారు చేయడమైనది.

260/260- 63వ డివిజన్ లో నీటి ఎద్దడి ఎక్కువ ఉన్నందున ఈ వేసవి కాలంలో అది మరింత ఇబ్బంది కాగలదు. కావున కొత్తగా బోర్లు వేయించవలసినదిగా కోరుచున్నాను. బోర్లు వేయడం వలన సమస్య పరిష్కారం కాగలదని ప్రతిపాదన చేయుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : మంచినీరు తగినంతగా వచ్చుచున్నది.

263/263- 63వ డివిజన్ లో శానిటరీ సిబ్బంది చాలనందున కాలువలు తీయుట, చెత్త సేకరించుట కేవలం వారానికి ఒక్కసారి మాత్రమే చేయుట వలన కాలువలో చెత్త పెరుకుపోవుచున్నది. సదరు మునిసిపాలిటీ రూల్ ప్రకారం 375 ఇళ్ళు ఒక మైక్రో పాయింట్ ఐనప్పటికీ ఇంటి ఇంటికీ LIG, MIG, ఉడా కాలనీలో గ్యాప్ ఎక్కువగా ఉన్నందున శానిటేషన్ సిబ్బందిని పెంచవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : 150 మంది అదనపు అవుట్ సోర్సింగ్ వర్కర్లను తీసుకొనుటకు ప్రభుత్వ అనుమతి కోరడమైనది. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే తదుపరి చర్య తీసుకొనబడును.

264/264- 63వ డివిజన్ లో కొత్తగా నివాసం ఏర్పాటు చేసుకుంటున్న LIG, MIG, EWS కాలనీలో వీధి లైట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను. అలాగే పాత వీధి లైట్ల స్తంభాలపై ప్రైవేటు వ్యాపారాల ప్రకటనలు వ్రాయడం వలన ఆ స్తంభాలపై ఉన్న స్తంభం నెంబర్లు పూర్తిగా పోయినందున వీధి లైట్స్ పోయినప్పుడు కంప్లైంట్ చేయుటకు వీలు కానందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున సంబంధిత యజమానులపై చర్యలు తీసుకొని పోల్ నెంబర్లను తిరిగి వ్రాయించవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : 63 వ డివిజన్ నందు 46 నెం. 18 వాట్ లైట్లు ఏర్పాటు చేయబడినవి. మిగిలిన లైట్లు వార్డు మెంబరు గారు కోరిన ప్రాంతములలో ఏర్పాటు చేయబడును.

## కౌన్సిల్ సమావేశపు తేది: 15-07-2021 :

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

23/300- రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని ప్రజలకు కేటాయించిన ఇళ్ళ స్థలాలలోని ఇళ్ళు నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తీసుకొని ఇళ్ళు నిర్మించి లబ్దిదారులందరికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణము AP స్టేటు హౌసింగ్ కార్పొరేషన్ వారు చేయవలసియున్నది మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు లబ్దిదారులకు రూ.1,80,000/-లు ఆర్థిక సహాయము అందజేయుచున్నారు. ప్రభుత్వము వారు లబ్దిదారులు కోరిన చోట్ల ఇళ్ళ నిర్మాణమునకు కాంట్రాక్టరును ఏర్పాటు చేయుచున్నారు.

35/312- నగరంలో వీధి వ్యాపారులు మెయిన్ రోడ్ల వెంట చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారి పైన విధించే యూజర్ ఛార్జీలను రద్దు చేయాలనీ, వారికి రక్షణ కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తరువుల ప్రకారము మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్ 2016 ప్రకారము క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (CLAP) పథకము క్రింద యూజర్ చార్జీలు వసూలు చేయుట జరుగుచున్నది. D&O Trade License కలిగియున్న చిరు వ్యాపారులు చెల్లించే యూజర్ చార్జీలు చాలా తక్కువ కావున యూజర్ చార్జీలు రద్దు చేయుట సాధ్యము కాదు.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

38/315- డివిజన్ లోని శివ శంకర్ నగర్ రోడ్డు పాడయిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నది. కావున ఆ రోడ్డును CC రోడ్డుగా నిర్మాణం చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : రూ. 19.60 లక్షలకు అంచనాలు తయారు చేయబడినది.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

57/334- రామచంద్రనగర్ లో మహేంద్ర షోరూమ్ Dr.No.48/6/11/16 వద్ద గల ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

సదరు ప్రాంతములో ఉన్న అభివృద్ధి కమిటీ వారు గౌ.కమీషనరు గారికి అనేక దఫాలుగా విన్నపాలు ద్వారా తెలిపినారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు** : టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారి రిమార్కులు పొందవలసియున్నది.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

61/338- డివిజన్ కి సమీపంలో పండ్ల హోల్ సేల్ మార్కెట్ ఉండటం వలన రిటైల్ వ్యాపారులు మా డివిజన్ లో తోపుడు బండ్ల మీద బుట్టలతో ఎక్కువగా ప్రతి కాలంలోనూ పండ్లు అమ్ముతుంటారు. అవి కొనడానికి నగరంలో చాలా మంది ఇక్కడకు వస్తుంటారు. ఉదయం నుంచి రాత్రి వరకు అమ్ముకుసే వారు ఇక్కడే ఉంటారు. వారికి మలమూత్ర విసర్జనకు కష్టంగా మారింది. కావున సులభ కాంప్లెక్స్, లేక రెడీ మేడ్ మరుగు దొడ్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

డార్మెటరీని ఏర్పాటు చేసినచో ప్రజల సౌకర్యాలు తీర్చడంతో పాటు నగరపాలక సంస్థకు ఆదాయం కూడా సమకూరును.

డార్మెటరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: సదరు ప్రతిపాదనలకు అనువుగా గల స్థలం లభ్యత లేదు. కాలువ గట్టు పై నిర్మాణములకు అనుమతి వచ్చుట లేదు.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

65/342- 32వ డివిజన్ లో ఉన్న కర్మల భవనం శిధిలావస్థకు చేరుతోంది. ఏ విధమైన సౌకర్యాలు లేకపోవడం వలన ఎవరూ వినియోగించుకోవడానికి ముందుకు రావడం లేదు. పూర్తిగా పాడవక ముందే మేల్కొని మరమ్మత్తులు చేయించి వాడుక లోనికి తెచ్చిన యెడల నగర పాలక సంస్థకు ఆదాయం సమకూరుతుంది. వెంటనే మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.12.00 లక్షలకు అంచనాలు తయారు చేయబడినది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

69/346- న్యూ ఆర్.టి.సి. కాలనీ లోని లుక్కా రామారావు వీధి పూర్తిగా పల్లంగా ఉండి, వర్షం నీరు నిలిచి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. కావున, ఆ రోడ్డు CC రోడ్డుగా ఏర్పాటు చెయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.7.55 లక్షలకు అంచనాలు తయారు చేయబడినది.

70/347- 13వ డివిజన్ లోని శివశంకర్ నగర్ రోడ్డు చాలా అధ్వాన్నంగా గోతులు పడి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ రోడ్డును CC రోడ్డుగా వేయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.19.60 లక్షలకు అంచనాలు తయారు చేయబడినది.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

78/355- 45వ డివిజన్ లో నివాసిత ప్రాంతాలు ఎక్కువగా ఉండుట మరియు కొత్తగా కాలనీలు నిర్మించుట వలన టిడ్కో గృహ సముదాయాలు నిర్మించుట వలన నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నది. నాలుగు స్తంభాల సెంటర్ వద్ద గల వాటర్ ట్యాంక్ నుండి సితార బూస్టర్ ద్వారా మా ప్రాంతమునకు మంచి నీరు వచ్చుచున్నవి. చివరి ప్రాంతములకు ఫోర్సుగా వాటర్ రావడం లేదు. మరియు వేసవి కాలంలో నీటి టాంకులు (ట్రాక్టర్ల ద్వారా) వాటర్ సప్లయి చేయడం జరుగుచున్నది. కనుక, అధికారులు సదరు సమస్యను పరిష్కరించుటకు కటేళా ప్రాంతములో వాటర్ ట్యాంక్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: స్థలము లభ్యముగా లేదు.

79/356- 45వ డివిజన్ రోటరీ నగర్ ప్రాంతములో పేదవారు ఎక్కువగా నివసించుచున్నారు. చుట్టుప్రక్కల గల ప్రాంతాలలో కనీసం కమ్యూనిటీ హాల్స్ కూడా లేవు.

అక్కడి ప్రాంతాలలో నివసించుచున్న బీద, బిక్కి వారు వారి నివాసిత ప్రాంతాలలో వివాహములకు వ్యయప్రయాసలకు గురి అవుతున్నారు.

కావున సదరు సమస్యను పరిష్కరించుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.61.00 లక్షలకు అంచనాలు తయారు చేయబడినది.

<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

82/359- 2వ డివిజన్ లో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుచున్నారు. వాటర్ సప్లై ఎక్కువగా అర్ధరాత్రి వేళ ఇస్తున్నారు. కనుక, కార్మికనగర్, దేవినేని నగర్ కొండ పైన వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు సరియైన సమయములో నీటి సరఫరా చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: కార్మిక నగర్ కొండ పైన ఒక వాటర్ ట్యాంకు కలదు. మరియొకటి నిర్మించుటకు స్థలము లభ్యత లేదు.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, టి.డి.పి. ఫ్లోర్ లీడర్ మరియు 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

92/369- 23వ డివిజన్ లోని గవర్నర్ పేట, సూర్యారావు పేట ఏరియాలలో సైడ్ డ్రైన్ లు అసంపూర్తిగా ఉండుట వలన వర్షాకాలం కాబట్టి రోడ్ల పైకి నీరు చేరి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాగే దోమలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ మురుగు నీటి వలన ప్రజలు అనారోగ్యానికి గురి అవుచున్నారు. కావున యుద్ధ ప్రాతిపదికన సైడ్ డ్రైన్ లు పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: సైడ్ డ్రైన్ లు నిర్మించుటకు అచటి నివాసితులు అభ్యంతరము పెట్టుచున్నారు.

**<u>శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

97/374- 26వ డివిజన్ కాకాని నగర్ 8వ రోడ్డు గౌస్ వీధిలో సైడు కాలువ కట్టటంతో రోడ్డు పల్లం అయి వర్షపు నీరు నిలిచి అసౌకర్యముగా ఉంటుంది. ఆ రోడ్డును బాగు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: రూ.8.60 లక్షలకు అంచనాలు తయారు చేయబడినది.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

104/381- 8వ డివిజన్ లో స్ట్రీట్ లైట్ రిపేర్ వర్క్స్ EESL ద్వారా జరుగుచున్నవి. EESL ద్వారా హై ఓల్టేజి లైట్స్ లేక డివిజన్ లో స్ట్రీట్ లైట్ వర్క్ పెండింగ్ లో ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి పూట సమయములో ఈ లైట్లు వెలగని కారణముగా దొంగతనాలు, బ్లేడు బ్యాచ్, అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నవి. వర్కర్స్ కి EESL ద్వారా శాలరీస్ ఇప్పించి డివిజన్ లో స్ట్రీట్ లైట్స్ రిపేర్స్ వెంటనే చేసే విధముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>**: ప్రస్తుతము హై-వోల్టేజి లైట్లు అందుబాటులో ఉన్నవి. వర్కర్లకు జీతములు EESL వారిచే ఇవ్వబడినవి. వెలగని వీధి లైట్లు రిపేరు చేయబడినవి.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

114/391- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పరిపాలనా సౌలభ్యం నిమిత్తం నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు అనేక మంది రిటైర్మెంట్ పొందుతున్నారు. నగర విస్తీర్ణం పెరిగి నగరపాలక సంస్థలో అనేక నూతన విభాగాలు ఏర్పడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అందులకు అనుగుణముగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోస్టుల సంఖ్య పెంచుట

లేదు. దీనివలన ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారిపై అధిక పని వత్తిడి, భారం ఎదుర్కొనుచున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న అన్ని క్యాటగిరీ పోస్టులలో వెంటనే తగిన ఉద్యోగ నియామకం చేపట్టాలని మరియు నగర విస్తీర్ణమునకు అనుగుణముగా కొత్త పోస్టుల మంజూరు కొరకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: విజయవాడ నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులు ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయుట జరుగుచున్నది. గేజిటెడ్ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము వారిని ఈ ఆఫీస్ లేఖ నెం.Rc.C1-100012/2021, Dt.29-01-2022 ద్వారా కోరుట జరిగింది.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

119/396- డివిజన్ లో ఇళ్ళ మధ్యలో ఉన్న మాంసం కొట్లను తొలగించి వారి కొరకు బాప్టిస్ట్ పాలెం స్కూల్ నందు షాపులు అలాగే ప్రజలకు అందుబాటులో ఒక కమ్యూనిటీ హాలు డివిజన్ లో చదువుకునే యువతీ యువకులకు ఉచిత గ్రంధాలయము మరియు చదువుకునే SC ST విద్యార్ధుల కొరకు ఒక హాస్టల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: VMC వెటరినరీ వింగు వారు నోటీసులు జారీ చేసి, కొన్ని మాంసం కోట్లను మూయించినారు. సదరు మాంసం కొట్ల వారు గౌరవ AP హై కోర్టు నందు రిట్ పిటిషన్ లు దాఖలు చేసినారు. గౌరవ AP హై కోర్టు వారి ఆదేశముల ప్రకారము ఫైన్స్ వేసిన తదుపరి మరియు పరిశుభ్రత పాటించవలసినదిగా ఆదేశిస్తూ సదరు మాంసం కొట్లు తెరువబడినవి.

**కౌన్సిల్ సమావేశపు తేది: 30-09-2021 :**

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

47/476- 13వ డివిజన్ లో అమృత్ పథకం క్రింద క్రొత్త వాటర్ లైన్లు వేయటం జరిగినది. దాని వల్ల ఉన్న సిమెంట్ రోడ్లను ఒక ప్రక్క కొంత భాగం కట్ చేసి మంచినీటి పైపులను వేశారు. లైన్లు వేశాక సిమెంట్ రోడ్డు ఆ కట్ చేసిన భాగం వరకు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కట్ చేసిన సిమెంట్ రోడ్డు భాగములో సి.సి. రోడ్డుకు సి.సి. ప్యాచ్ వర్క్ పని పూర్తి అయినది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

65/494- 23వ డివిజన్ సూర్యారావు పేట లోని "దాసరి" వారి వీధి గుంటలతో బాగా పాడయి పోయినది. స్థానికులు, వాహనదారులు, పాదచారులకు చాలా అసౌకర్యముగా ఉన్నది. కావున, కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ రోడ్డు కాళేశ్వరరావు రోడ్డు నుండి నరసింహ రావు నాయుడు వీధి వరకు కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాము.

**ఆఫీస్ రిమార్కులు**: "దాసరి" వారి వీధి బి.టి. రోడ్డు చాలా ప్రాంతములలో pot holes ఏర్పడినందున (L. 185 Mts.,) అంచనా రూ.23.50 లక్షలు మరియు కాళేశ్వరరావు రోడ్డు నుండి నరసింహ నాయుడు వీధి వరకు కొత్త CC రోడ్డు సి.సి. రోడ్డు వేయుటకు రూ.11.20 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

66/495- 23వ డివిజన్ లో గవర్నర్ పేట నందు గల వెంకటేశ్వర రావు వీధి బాగా పాడై పోయినది. గుంటలు పడి మరియు గుంటలో వర్షపు నీరు నిలిచి స్థానికులు మరియు వాహనదారులకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, వెంటనే CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: సిసి రోడ్డు వేయుటకు రూ.2.00 కోట్లకు అంచనా తయారు చేయడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

68/497- NTR సెంటర్ నుంచి పాత చెక్ పోస్టు వరకు ఉన్న బందరు రోడ్డు 100 అ. రోడ్డుగా వెడల్పు చేయుటకు గతంలో ప్రతిపాదించి Land Marking జరిగి కొంతమందికి నష్ట పరిహారం కింద Bonds కూడా ఇవ్వటం జరిగినది. ప్రస్తుతం దీని గురించి అధికారులు పూర్తి చర్యలు తీసుకొనుట లేదు. పటమటలో పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకొని బందరు రోడ్డును యుద్ధ ప్రాతిపదికన వెడల్పు చేయవలసిన అవసరం ఉన్నది. కావున, 100 అ. వెడల్పు చేసి నష్టపోయిన స్థల యజమానులకు నష్ట పరిహారాన్ని ఇచ్చి బందరు రోడ్డును వెడల్పు చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రోడ్డు డెవలప్ మెంట్ ప్లాను ప్రకారము తొలగింపునకు గురియగు 163 ప్రాపర్టీ లకు గాను 120 మందికి TDR బాండ్లు జారీ చేయబడినవి. మిగిలినవారికి structural compensation చెల్లించవలసియున్నది. కొందరు కోర్టులకు వెళ్లి రోడ్డు వైడనింగు పోర్షన్ ను అప్పగించి యుండలేదు.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

71/500- మన విజయవాడ నగరములో CC Cameras ఎక్కడా సరిగ్గా పని చేయడంలేదు. Night vision cameras install చెయ్యాలి. ప్రతి పాయింట్ లో లేదా సెంటర్స్ లో ఉన్న Camera command control వైపు వచ్చేటట్లు చూడాలి. ఈ CC Cameras సరిగ్గా పని చేసిన యెడల మన నగర ప్రజలకు ప్రాణాలకు, ఆస్తులకు మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుంది. కావున, CC Cameras పనిచేసే విధముగా అనగా సరిగ్గా maintain చేసే విధముగా ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.2.00 కోట్లకు అంచనాలు తయారు చేయడమైనది.

72/501- 8వ డివిజన్ లో వాసిరెడ్డి శివరామకృష్ణయ్య వీధికి CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ వీధి విక్రమ్ అపార్టుమెంట్స్ నుండి భాష్యం స్కూల్ వరకు కలదు.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు రూ.9.10 లక్షలకు తయారు చేయడమైనది.

73/502- 8వ డివిజన్ లో BSRK School వెనుక Road, Co-operative employees colony Road No.1, Canara Bank Road కు CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు రూ.8.94 లక్షలకు తయారు చేయడమైనది.

74/503- Co-operative employees colony Kanakamedala Seshagiri Rao వీధికి CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు రూ.9.10 లక్షలకు తయారు చేయడమైనది.

75/504- Co-operative employees colony Veenus collections Road నకు CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు రూ.8.77 లక్షలకు తయారు చేయడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు టి.డి.పి ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

76/505- 23వ డివిజన్ లోని "బాలాజీ వీధి" (సూర్యారావు పేట) రోడ్డు గుంటలు పడి పాడైపోయినది. అలాగే వర్షాకాలం వర్షపు నీటితో రోడ్డు మునిగిపోయి స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున CC రోడ్డు కొత్తగా వేయవలసినదిగా కోరుచున్నాను. ఈ రోడ్డు కోపెలమూడి వారి వీధి నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వరకు చాలా చిన్న రోడ్డు 60 మీటర్లు ఉంటుంది. కావున CC రోడ్డు వేయమని కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.4.20 లక్షలకు అంచనా తయారు చేయడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

86/515- 8వ డివిజన్ శ్యామ్ నగర్ లోని శేషసాయి కళ్యాణమండపం నుండి బాంబే జ్యూవెలరీ వరకు ఉన్న రోడ్డు చాలా పాడైపోయినది. కావున దానికి సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనా రూ.36.60 లక్షలకు తయారు చేయడమైనది.

87/516- 8వ డివిజన్ సిద్దార్థ నగర్ కలగర నాగబాబు వీధిలో L & T వారు సైడ్ డ్రైన్స్ నిర్మించి మధ్యలో ట్రాన్స్ ఫార్మ్స్ షిఫ్ట్ చేయకుండా సైడ్ డ్రైన్స్ గ్యాప్ అట్టిపెట్టారు. దానివలన నీటి పారుదల (వర్షపు) సరిగా లేక నీళ్ళు ఇళ్ళలోకి వస్తున్నాయి. కావున L & T వారు డ్రైన్ పూర్తి చేయవలసినదిగా మరియు ట్రాన్స్ ఫార్మ్స్ షిఫ్ట్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.11.10 లక్షలకు అంచనా తయారు చేయడమైనది.

90/519- 8వ డివిజన్ లో UGD ప్రాబ్లమ్ ఎక్కువగా ఉన్నది. రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డు, సాయి నగర్, సిద్ధార్థ నగర్, ఓల్డ్ 5 రూటు ఇంకా కొన్ని ప్రాంతములు నిత్యము పొంగుతూ ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనా రూ.98,000/-లు మంజూరు కాబడి పని పురోగతిలో వున్నవి.

92/521- 8వ డివిజన్ లో కలగర నాగబాబు వీధి, మోడరన్ సూపర్ మార్కెట్ ప్రక్క రోడ్డు పూర్తిగా పాడైపోయినది. కావున ఈ రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 14th Finance Commission Grant లో రూ.68.00 లక్షలు మంజూరు చేయబడినవి.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

94/523- 13వ డివిజన్ లో పాడైపోయిన వీధి లైట్ల స్థానములో కొత్త లైట్స్ వేయాలని, రిపేర్ చేయవలసిన వాటికి రిపేరు చేయించి వీధి లైట్ల సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: వెలగని వీధి దీపాలు రిపేరు చేయడమైనది.

97/526- నగరంలో ప్లాన్ లు పెట్టినపుడు నాన్ - లే అవుట్ అయితే Betterment charges కింద 14% కట్టవలసి ఉన్నది. చాలామంది నగరంలో ఈ ఛార్జీలు కట్టకుండా ప్లాన్ లు పెట్టి short falls కింద వున్నవి. చాలామంది RCC కాకుండా పెద్ద పెడ్డులు రూపంలో వేసుకుని ఈ Betterment charges కట్టకుండా ఉన్నారు. కావున pending ఉన్న వారందరి దగ్గర నుంచి ఈ ఛార్జీలను వసూలు చేయాలని ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: Shortfall ఫీజులను ప్లానులు తిరిగి సమర్పించినపుడు దరఖాస్తుదారుల నుండి వసూలు చేయబడును మరియు Shortfall పెండింగ్ మొత్తమును బిల్డింగు వోనర్ల నుండి వసూలు చేయుటకు చర్యలు తీసుకొనబడును.

**శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

98/527- 12వ డివిజన్ లో యున్న పండరీపురం “5”వ రోడ్డు మరియు “6”వ రోడ్డు లను సిమెంట్ రోడ్డులుగా వేయుటకు ప్రతిపాదించుచున్నాను. కావున ఆ పనులకు ఎస్టిమేట్లు తయారు చేయుటకు మరియు పనులు చేయుటకు ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారికి ప్రతిపాదన పంపవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రోడ్లు మంచి కండిషన్ లో ఉన్నవి.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

99/528- విజయవాడ నగరంలో కనకదుర్గా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణమునకు అడ్డుగా ఉన్నదని మన జాతిపిత మహాత్మాగాంధీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహమును తొలగించడం జరిగింది. అలాగే కృష్ణా పుష్కరాల నిర్వహణకు ఆటంకంగా ఉన్నదని స్వాతంత్ర్య సమర యోధుల స్మారక చిహ్నంగా నిర్మించిన మ్యూజియం భవనము కూడా రాజీవ్ గాంధీ పార్కు గేటు ఎదుట కృష్ణా నది పద్మావతి ఘాట్ స్థలం నుండి తొలగించబడినది. ప్రస్తుతం ఆ ప్రదేశములో CNG గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణం చేయబడినది.

కృష్ణా నది ప్రక్కన కనకదుర్గా ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి అయినందున నగరపాలక సంస్థ కార్యాలయం పడమర వైపు పాత పోలీస్ క్వార్టర్స్ బిల్డింగ్స్ తొలగించబడిన ప్రదేశములో స్వాతంత్ర్య ఉద్యమం నిర్వహించిన మన జాతిపిత మహాత్మాగాంధీజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహమును ఏర్పాటు చేసి చుట్టూ మిగిలిన ప్రదేశమును ఉద్యానవనముగా పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కౌన్సిల్ ద్వారా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** ప్రతిపాదిత స్థలము ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిది కావున, వారి అనుమతి పొందిన వెంటనే పనులు మొదలు పెట్టబడును.

105/534- విజయవాడ నగరంలోని కొండ ప్రాంత డివిజన్లలో అవసరమైన ప్రదేశాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టుటకు తగు చర్యలు చేపట్టగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** రూ.100 కోట్ల గ్రాంట్ల క్రింద వర్క్ శాంక్షను అయినది, కానీ టెండర్లు ఏమీ రాలేదు.

107/536- విజయవాడ నగరపాలక సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చేపట్టిన "అమృత్ పథకం" అమలులో భాగంగా 24x7 వాటర్ సప్లై పథకమును అమలు జరుపుటకు నగరంలోని 3 నియోజకవర్గ పరిధులలో కొన్ని డివిజన్లు చొప్పున నిర్ధేశించబడిన డివిజన్ లలో వాటర్ కుళాయిలకు నీటి మీటర్లు విధానం ద్వారా ప్రవేశపెట్టి పరిశీలన జరపాలని ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్ణయించుచూ కార్పోరేటర్లకు కమీషనరు గారు అవగాహన మీటింగ్ లో వివరించడం జరిగింది.

ఈ విధంగా నీటి మీటర్లు ద్వారా కుళాయి నీటికి పన్ను విధించు చర్యలను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** 24x7 వాటర్ సప్లై పథకము నందు అమలు జరుగుచున్న కుళాయి నీటి మీటర్లు అమర్చు విధానము ద్వారా నీటి పన్ను వసూలు విధానము కార్పోరేషన్ లోని నీటి పన్ను వసూలు బైలా ప్రకారము, ఇప్పుడు వున్న పద్ధతిలో చేయబడునని తెలియపర్చడమైనది.

112/541- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో గత 4 సంవత్సరాలుగా పని చేసిన వివిధ కార్మికులని వారి విధుల నుండి అర్ధాంతరంగా నిలుపుదల చేయడం జరిగింది. అలా నిలుపుదల చేయబడిన కార్మికులను నగరపాలక సంస్థ నందు నియమించబడు కార్మిక, ఖాళీ పోస్టు లందు ఆప్కాస్ కార్మికులుగా తిరిగి పునర్నియామకం చేపట్టుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: VMC లో 3274 సెం. అవుట్ సోర్సింగ్ వర్కర్లు పనిచేయుచున్నారు. వారందరూ APCOS నందు enroll చేయబడి ఉన్నారు. ప్రస్తుతము ఖాళీలు ఏమీ లేవు. వేకెన్సీలు వచ్చినపుడు APCOS వారు పేపరు పబ్లికేషను ఇచ్చి చర్యలు తెసుకొనెదరు.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

114/543- 4 వ డివిజన్ యందు శ్రీనగర్ కాలనీ లో కల వివేకానంద స్టాట్యూ రోడ్ ఏ మాత్రము వర్షము పడినా మోకాలిలోతు నీటి యందు ఉంటున్నది. ఆ రోడ్ ఎత్తు పెంచుతూ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: శ్రీనగర్ కాలనీ వివేకానంద విగ్రహం రోడ్డు నందు రెండువైపులా మిగిలిన డ్రైన్లు నిర్మించుటకు రూ.6.55 లక్షలతో అంచనాలు తయారు చేసి పరిపాలన ఆమోదము కొరకు సమర్పించబడినవి.

115/544- 4 వ డివిజన్ యందు గల అంబేద్కర్ కాలనీ, సామ్రాట్, చతుర, విపుల, భావన అపార్ట్మెంట్ లు గల ప్రాంతం శ్రీ నగర్ కాలనీ యందు రోడ్లు అన్నియూ దెబ్బతిన్నవి. ఆ ప్రాంతమందు రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రోడ్లు వేయుటకు రూ.35.60 లక్షలకు అంచనాలు తయారు చేయబడినవి.

116/545- ఆయుష్ హాస్పటల్ కరెన్సీ నగర్ వద్దనుండి గురునానక్ రోడ్ వరకు కలుపు హై-టెన్షన్ వైర్లు క్రింద రోడ్ APIIC కాలనీ వద్ద గల మసీదు వరకు వచ్చి ఆగిపోయినది. అక్కడ నుండి NAC కళ్యాణమండపం ప్రక్కగా ఉన్నటువంటి రోడ్డును గురునానక్ నగర్ రోడ్డు వరకు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రోడ్డు వేయుటకు రూ.106.56 లక్షలకు అంచనా కౌన్సిలు వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

117/546- గోరుముద్ద, నిరుపేదకు నిండు భోజనం, VMC మరియు అమృత హస్తం యందే సంయుక్తముగా ఏర్పాటు చేయబడి అట్టహాసంగా ప్రారంభించబడి కొద్ది రోజులు నడవకుండానే మూసివేసిన గోరుముద్ద అలంకార్ సెంటర్ వద్ద కల కేంద్రమును వెంటనే పునరుద్దరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: గాంధీ నగర్ అన్నా క్యాంటీన్ M/s.అమృత హస్తం ఛారిటబుల్ ట్రస్ట్ వారికి 25-12-2019 నుండి 24-12-2020 వరకు అలాట్ చేయబడినది. మరియు అది 28.08.2021 న అప్పటి కమిషనరు గారి ఆదేశముల ప్రకారము నగరపాలక సంస్థ వారిచే

స్వాధీనము చేసుకొనబడినది. ప్రస్తుతము అది యు.సి.డి. సెక్షను వారి వినియోగములో ఉన్నది.

**<u>శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

122/551- శాంతినగర్ 2వ లైను ఖాసిం గారి వీధిలో సైడు కాలువలు క్రొత్తవి నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

CK Reddy రోడ్డు నుండి రాజరాజేశ్వరిపేట వెళ్ళే కట్ట రోడ్డు ప్రక్కన నివసించే వారికి త్రాగునీరు పైపు లైన్లు ఎవరికివారు ప్రత్యేకముగా చాలా దూరం నుంచి మురుగుకాలువలో గుండా తీసుకోవలసి వస్తున్నది. పైపులు డామేజి అయినప్పుడు మురుగునీరు మంచినీటి పైపులలో కలుస్తున్నవి. కనుక వారికి Water Main Line ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** సమస్య పరిష్కరించబడినది.

**<u>శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

131/560- జాస్తి వారి వీధి చివర కాలవ కట్ట మీద ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్స్, వాటర్ పైపులైన్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందిగా ఉంది. వీటిని ప్రజలు ఎక్కువగా వినియోగించుచున్నారు. కావున, పైపులైన్లు త్వరితగతిన క్రొత్తవి వేసి ప్రజలకు అసౌకర్యము లేకుండా చూడవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** పని పూర్తి అయినది.

132/561- 9వ డివిజన్ లోని కోగంటి వారి వీధి, నేతాజీ వీధి, డ్రైన్లు పల్లంలో ఉండి నడవడం లేదు. క్రొత్తగా వేసిన మెయిన్ డ్రైన్ ఎత్తులో ఉండుట వలన నీరు నిలవ ఉండి, దోమలు విపరీతముగా పెరిగిపోతున్నాయి. కావున క్రొత్త డ్రైన్లు నిర్మించవలసినదిగా కోరుచున్నాను. ఈ నీరు మొత్తం జాస్తి వారి వీధి డ్రైన్ లోకి వస్తున్నది. సదరు డ్రైన్ శిధిలమై అధ్వాన్నంగా ఉన్నది. కావున జాస్తి వారి వీధి లో డ్రైన్ కొత్తది నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** రూ. 14.00 లక్షలకు అంచనాలు తయారు చేయబడినవి.

133/562- 9వ డివిజన్ ఈనాడు దగ్గర నుండి పెద్ద రామాలయం వరకు గల BT రోడ్డు వేసి చాలాకాలం అయినది. రోడ్డు బాగా శిధిలమై గోతులు పడి ప్రజలకు అసౌకర్యముగా ఉంది. కావున BT రోడ్డు వేయించవలసినదిగా కోరుచున్నాను. ఇదే రోడ్డుకు సైడ్ డ్రైన్లు లేవు. కావున కట్టవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** సిసి డ్రైన్లు, బి.టి. రోడ్డు వేయుటకు రూ.39.00 లక్షలకు అంచనా తయారుచేయబడినది.

**<u>శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

135/564- 9వ డివిజన్ కు శానిటరీ సిబ్బంది తక్కువగా ఉన్నారు. కాలువలు తీయడానికి సిబ్బంది లేరు. కనుక, 5 గురు మగవారిని కేటాయించవలసినదిగా కోరుచున్నాను. చెత్త ఎత్తుకెళ్ళడానికి బండి 2, 3 రోజులకు వస్తున్నది. చెట్టు కొమ్మలు కూడా ఎక్కువగా వస్తున్నవి. కావున పర్మినెంటుగా టిప్పర్ ఒకటి కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 150 మంది అదనపు శానిటరీ వర్కర్లను నియమించుటకు అనుమతి కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుట జరిగినది, కానీ ఇప్పటివరకు ఏ విధమైన ఉత్తరువులు వచ్చి ఉండలేదు. ప్రభుత్వము వారి ఉత్తర్వులు వచ్చిన తదుపరి, వర్కర్లను నియమించుటకు పేపర్ ప్రచురణ ద్వారా తగు చర్యలు తీసుకోనబడును. వర్కర్లను డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ వారు ఎంపిక చేసిన తరువాత నియమ నిబంధనల ప్రకారము, ఈ నియామకము అంతయు పారదర్సకమైన విధానములో జరుపబడును.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

137/566- 9వ డివిజన్ లో శానిటరీ వర్కర్స్ తక్కువగా ఉండుటవలన పారిశుధ్ధ్య సమస్య ఉంది. కనుక, శానిటరీ వర్కర్స్ ని ఒక పది మందిని పెంచి వెహికల్స్ కొంచెం ట్రిప్స్ ఎక్కువగా వేసే విధముగా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 150 మంది అదనపు శానిటరీ వర్కర్లను నియమించుటకు అనుమతి కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుట జరిగినది, కానీ ఇప్పటివరకు ఏ విధమైన ఉత్తరువులు వచ్చి ఉండలేదు. ప్రభుత్వము వారి ఉత్తర్వులు వచ్చిన తదుపరి, వర్కర్లను నియమించుటకు పేపర్ ప్రచురణ ద్వారా తగు చర్యలు తీసుకోనబడును. వర్కర్లను డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ వారు ఎంపిక చేసిన తరువాత నియమ నిబంధనల ప్రకారము, ఈ నియామకము అంతయు పారదర్సకమైన విధానములో జరుపబడును.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

142/571- డివిజన్ లో కొన్ని ప్రాంతములలో చీకటిగా ఉండి రాత్రి పూట సమయములో గంజాయి బ్యాచి, త్రాగుబోతు వారి వలన అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ ప్రాంతములలో క్రొత్తగా స్ట్రీట్ లైట్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. తెల్లవారురఝామున మార్నింగ్ వాకింగ్ కి వెళ్ళే మహిళలను ఇబ్బంది పెడుతున్నారు. కావున వెంటనే స్ట్రీట్ లైట్స్ క్రొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: వెలగని వీధి దీపాలు repair చేయుట జరిగినది.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

146/575- 49వ డివిజన్ కొండ ప్రాంతం పైన రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదన.

**ఆఫీస్ రిమార్కులు**: రిటైనింగ్ వాల్ నిర్మించుటకు రూ. 140.00 లక్షలకు అంచనాలు మంజురైనవి, టెండర్ స్టేజి లో వున్నది.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

151/580- వాంబే కాలనీ 60వ డివిజన్ లో శానిటరీ ఆఫీస్ స్కూల్ లో ఉండేది. ఈ ఆఫీసును డంపింగ్ యార్డులో ఉన్న కొత్త అపార్ట్మెంట్ల లోకి తరలించారు. దీనివలన పారిశుధ్ధ్య కార్మికులు ఇబ్బంది పడుచున్నారు. A బ్లాక్ లో K.K.4 వద్ద ఖాళీగా ఉన్న స్థలములో నూతన భవనము నిర్మించి శానిటరీ ఆఫీస్ అక్కడికి తరలించి శాశ్వత పరిష్కారాన్ని చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ. 4.63 లక్షలకు అంచనా తయారు చేయుట జరిగినది. పరిపాలనా ఆమోదము కొరకు సమర్పించబడును.

152/581- వాంబే కాలనీ 60వ డివిజన్ లో కొన్ని చోట్ల తూములు చేసి కల్వర్టులు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ. 14.43 లక్షలతో 17 కల్వర్టులు నిర్మించుటకు అంచనా తయారుచేసి పరిపాలన అనుమతి కొరకు సమర్పించుట జరుగును.

157/586- వాంబే కాలనీ 60వ డివిజన్ లో 'F','G' బ్లాకుల నందు ఖాళీ గ్రౌండ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి పార్కు కట్టవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనాలు తయారు చేయవలసియున్నది.

158/587- వాంబే కాలనీ 60వ డివిజన్ లో పేద ప్రజలు ఎక్కువగా ఉండటం వలన 'D' బ్లాకు నందు ఉన్న కళ్యాణమండపం ఉచితంగా ఇవ్వవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: స్టాండింగు కమిటీ తీర్మానము నెం.284 తేది: 15.07.2021 ప్రకారము సదరు కళ్యాణ మండపము ఎస్టేటు సెక్షన్ వారిచే నడుపబడుచున్నది. కౌన్సిల్ తీర్మానము నెం.878 తేది: 19.02.2022 ప్రకారము నామమాత్రపు నిర్వహణ రుసుము నిర్ణయించుటకు ఫైలు సమర్పించబడినది.

160/589- వాంబే కాలనీ 60వ డివిజన్ లో వాంబే స్కీమ్ ద్వారా లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించగా వీటి ప్రక్కన షుమారు 25 చ.గ. నుండి 40 చ.గ. విస్తీర్ణము కలిగిన స్థలాలు షుమారు 150 వరకు ఉన్నాయి. ఇవి ఇలా ఉండటం వలన ఆక్రమణలకు గురి అవుతున్నాయి. అందువలన ఈ ఖాళీ స్థలాలను ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుట వలన VMC వారికి ఆదాయం సమకూరుతుందని తెలియజేస్తూ ఓపెన్ ఆక్షన్ నిర్వహించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: EE (హౌసింగ్) మరియు టౌన్ ప్లానింగ్ విభాగముల నుండి వాంబే ఇళ్ళ వద్ద ఉన్న ఖాళీ స్థలాల వివరములు పొందిన తదుపరి వేలం వేయుటకు తదుపరి చర్యలు తీసుకొనబడును.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

164/593- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధిలో ఈ క్రింద పేర్కొన్న వీధులలో తెల్పిన డోర్ నెంబర్లు వద్ద కొత్తగా కరెంటు స్థంభాలు ఏర్పాటు చేసి వీధి లైట్లు బిగించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

1) గొల్లపాలెం గట్టు రాములు వారి గుడి వీధి డోర్ నెం.6-13/2-58 వద్ద కొత్త స్థంభం + లైటు.
2) గొల్లపాలెం గట్టు నూకాలమ్మ గుడి వీధి డోర్ నెం.6-13/2-66 వద్ద కొత్త స్థంభం + లైటు.
3) గొల్లపాలెం గట్టు క్వారీ భాగం డోర్ నెం.6-13/5-58 వద్ద కొత్త స్థంభం + లైటు.
4) గొల్లపాలెం గట్టు హేమరాజ్ వీధి పై భాగం డోర్ నెం.6-13/3-48 వద్ద కొత్త స్థంభం + లైటు.
5) గొల్లపాలెం గట్టు RCM స్కూల్ వెనుక భాగం డోర్ నెం.6-13/2-1 వద్ద కొత్త స్థంభం + లైటు.

6) మహంతీపురం మస్తాన్ వీధి డోర్ నెం.7-9-33 వద్ద కొత్త స్థంభం + లైటు.

7) మహంతీపురం దాసాంజనేయ వీధి డోర్ నెం.7-7-36 వద్ద కొత్త స్థంభం + లైటు.

పై తెల్పిన ప్రాంతాలలో కొత్త కరంటు స్థంభాలు వేసి కొత్తగా వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: 3 నెం.లు 18 వాట్ల వీధి లైట్లు తేది:16.11.2021, 30.12.2021, 01.02.2022 వ తేదీలలో, 2 నెం.లు 70 వాట్ల వీధి లైట్లు తేదీ: 18.09.2021; 25.01.2022 మరియు 11.3.2022 తేదీలలో ఏర్పాటు చేయబడినవి.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

170/599- 62వ డివిజన్ లో రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. అలాగే స్పీడు బ్రేకర్లు కూడా వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ. 9.88 లక్షల ఖర్చుతో స్పీడ్ బ్రేకర్లు మరియు ప్యాచ్ వర్క్ చేయు పని పురోగతిలో ఉన్నది.

172/601- 62వ డివిజన్ నందు 7 అపార్టుమెంట్లు, రాధానగర్ దగ్గర తాగునీటి సమస్య కలదు. ఈ ఏరియాలో కొంత భాగము వాటర్ పైపు లైను లేదు. మరియు 62వ డివిజన్ లో ప్రజలు ఎక్కువగా ఉండటము వలన మంచినీరు సరిపోవడం లేదు. కావున ఈ భాగమునకు పైపులైను కానీ అక్కడక్కడా 10 బోరింగ్ పంపులను కానీ వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రాధానగరు జి+3 హౌసింగ్ కాలనీ మరియు బర్మా నగర్ హౌసింగ్ కాలనీలలో 2 నెం.లు పవర్ బోర్లు వేయుటకు రూ.11.27 లక్షల ఖర్చుతో అంచనా తయారు చేయబడినది. ప్రస్తుతము మంచినీరు సరఫరా తగినంతగానే ఉన్నది.

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

177/606- 27వ డివిజన్ నందు చాలా ప్రాంతములలో వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు ఆవశ్యకత ఉన్నది. కనుక 27వ డివిజన్ నందు వివిధ ప్రదేశములలో 20 వీధి దీపాల ఏర్పాటు కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 12 నెం.లు 18 వాట్ల లైట్లు, 3 నెం.లు 35 వాట్ల లైట్లు, 4 నెం.లు 75 వాట్ల లైట్లు మరియు 4 నెం.లు 110 వాట్ల లైట్లు ఏర్పాటు చేయబడినవి.

178/607- 27వ డివిజన్ లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన వాహన చోదకుల వలన పాదచారులకు ప్రమాదములు జరుగుచున్నవి. వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.4.30 లక్షల ఖర్చుతో రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు వేయుటకు అంచనా వేయబడినవి, పరిపాలన అనుమతి కొరకు సమర్పించవలసియున్నది.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

181/610- CK రెడ్డి రోడ్డు అంబేద్కర్ బొమ్మ వద్ద గల పాత వంతెన మీద మూడు చక్రాల వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉండడం వలన రోడ్డు వైడనింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు:** G.S.రాజు రోడ్డు మరియు C.K.రెడ్డి రోడ్లను (ఈ రెండు రోడ్లు 80'.0" అడుగులకు వెడల్పు చేయబడినవి) కలుపు వంతెనను 80'.0" అడుగులకు వెడల్పు చేయవచ్చును. ఈ విధముగా వెడల్పు చేయుటకు అడ్డంకులు ఏమియును లేవు.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

190/619- 10వ డివిజన్ హై స్కూల్ రైతు బజార్ క్రాస్ రోడ్డు లో విజయనగర్ కాలనీకి వెళ్ళు క్రాస్ రోడ్డు నుండి పంట కాలువ రోడ్డుకి వెళ్ళు రోడ్డు (పాత 80 అడుగుల రోడ్డు) HT తీగల క్రింద రోడ్డు ఆఖరి భాగం షుమారు 200 మీటర్లు రోడ్డు వెయ్యకుండా మట్టిరోడ్డుగానే ఉంది. ఇది బాగా గుంటలు పడిపోయి వాహనదారులకు ఇబ్బందిగా ఉంటున్నది. కాబట్టి వెంటనే ఈ రోడ్డుకు BT వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు:** ప్రతిపాదిత రోడ్డు కోర్టు వారి ఆధీనములో ఉన్నది.

191/620- 10వ డివిజన్ విజయనగర్ కాలనీ నందు గల STP ప్లాంటు నందు well పై నున్న చెక్కలు అన్నీ ఊడిపోయినవి. ఇందు పనులు నిర్వహించే సిబ్బందికి ప్రమాదము కలిగే అవకాశము ఉన్నందువలన వెంటనే వీటిని తీయించివేసి కాంక్రీట్ స్లాబ్ వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు:** రూ.18.50 లక్షలతో అంచనా తయారు చేయబడి, పరిపాలనా ఆమోదము పొందవలసి యున్నది.

192/621- విజయనగర్ కాలనీ వర్మీ కంపోస్ట్ పార్కునకు గల ప్రహరీ గోడ కూలిపోయినది. దీనిని వెంటనే పునః నిర్మించవలసినదిగా కాలనీ వారు కోరుచున్నారు కావున ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు:** పని పూర్తి అయినది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

194/623- ఎయిడెడ్ పాఠశాలల లోని ఉపాధ్యాయులను ప్రభుత్వం తీసుకోవటం వల్ల నగరం లోని పలు విద్యా సంస్థలు అర్ధాంతరంగా మూసివేయాలని నిర్ణయం తీసుకోవటం వల్ల వేలాది మంది విద్యార్థులు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి విద్యా సంవత్సరం పాడవకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు:** 2021-22 విద్యా సంవత్సరపు అంతములో ఎయిడెడ్ స్కూలు టీచర్లు గవర్నమెంట్ సెక్టరు లో నియమించబడినారు. దీనివలన విద్యార్థులకు విద్యాబోధనకు ఆటంకము లేకుండా, అట్లు మార్చబడిన ఎయిడెడ్ స్కూలు టీచర్లు 2021-22 విద్యా సంవత్సరాంతము వరకు పాత స్కూలునందే విద్యా బోధన చేయవలసినదిగా ప్రభుత్వము వారు ఉత్తరువులు ఇచ్చియున్నారు.

195/624- గతంలో ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలలో ఇల్లు పొంది బకాయిలు ఉన్నటువంటి పేద ప్రజల వద్ద నుంచి OTS పేరుతో వసూలు చేసే కార్యక్రమాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకము క్రింద లబ్దిదారులకు వివిధ ప్రభుత్వ పథకాలద్వారా మంజురైన గృహములపై వారికి హక్కులు అందచేయుట జరుగును. ఈ పథకములో రూరల్ ప్రాంతములలో రూ.10,000/-లు; మునిసిపాలిటీలలో రూ.15,000/-లు మరియు మునిసిపల్ కార్పోరేషన్లలో రూ.20,000/-లు చెల్లించుట ద్వారా లబ్దిదారులు మరి ఏ ఇతర లోన్లు కానీ, వడ్డీలు కానీ చెల్లించకుండా వారికి కేటాయించబడిన గృహములపై సంపూర్ణ హక్కులు పొందవచ్చును. దీనితో పాటుగా ఏవిధమైన రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించనవసరము లేకుండా వారికి ఇంటికి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పత్రాలు అందచేయబడును.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

198/627- డివిజన్ లో ఒక క్రొత్త మంచినీరు పైపు లైను కావలెను. తాగటానికి నీరు లేక న్యూ రాజరాజేశ్వరీ పేట లో మొత్తం 11 రోడ్ల ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున ఈ రోడ్లకు మంచినీటి పైపు లైను వేయవలసినదిగా కోరుచున్నాను.

1) పేపరు కొట్టు రోడ్డు
2) బేతేలు ప్రార్ధనా మందిరం రోడ్డు
3) బేతేలు ప్రార్ధనా మందిరం పక్క రోడ్డు
4) చెకోడీ కంపెనీ రోడ్డు
5) సెల్ టవర్ రోడ్డు
6) 10 అడుగుల రోడ్డు
7) బీరువాల కంపెనీ రోడ్డు
8) నెయ్యి కంపెనీ రోడ్డు
9) సీతారామ కాలనీ 4వ రోడ్డు
10) సీతారామ కాలనీ 5వ రోడ్డు
11) సీతారామ కాలనీ 6వ రోడ్డు

ఈ వీధులకు కొత్త పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కొత్త పైపు లైను వేయుటకు రూ. 6.05 లక్షల ఖర్చుతో అంచనా తయారు చేయబడినది.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

200/629- డివిజన్ లో పోలీస్ స్టేషన్ ఎదురుగా 9 రోడ్లు, న్యూ రాజరాజేశ్వరీ పేట లో అపార్టుమెంట్స్ బ్యాక్ సైడ్ 8 రోడ్లు, సీతారామనగర్ ఆంజనేయస్వామి గుడి రోడ్డులలో **అండర్ గ్రౌండ్ డ్రైనేజీ** వేయవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అమృత్ పథకము క్రింద UGD పైపు లైనులు వేయు పని చేపట్టబడును.

7/638- విజయవాడ నగరపాలక సంస్థ కు చెందిన వివిధ కమర్షియల్ కాంప్లెక్సుల నందు గల షాపులను లీజకు కేటాయించునపుడు మరియు 3 సంవత్సరముల లీజు కాలము ముగిసిన తదుపరి లీజు రెన్యువల్ చేయునపుడు G.O.Ms.No.56, M.A & U.D. Department, Dt.05-02-2011 నందు నిర్దేశించిన ప్రకారము 1) భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువలో 10% ధర (రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు), 2) భవన సముదాయము పరిసర ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 3) ప్రస్తుతము కొనసాగుచున్న అద్దెపై 33 1/3% పెంపులలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును అద్దెగా నిర్ణయించుట జరుగుచున్నది.

ఇప్పటి వరకు షాపులను కేటాయింపు కొరకు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 ప్రకారము మరియు G.O.Ms.No.56, MA& UD Department, Dt.05-02-2011 నందు నిర్దేశించిన ప్రకారము 1) భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువలో 10% ధర (రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు), 2) భవన సముదాయము పరిసర ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 3) ప్రస్తుతము కొనసాగుచున్న అద్దెపై 33 1/3% పెంపును అద్దెగా నిర్ణయించుట జరుగుచున్నది.

కానీ, గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) కు G.O.Ms.No.56, MA& UD Department, Dt.05-02-2011 నందు జారీ చేసిన సవరణలు మునిసిపల్ కార్పోరేషన్స్ కి వర్తించవని ఉత్తర్వులు జారీచేసినారు. అందుపై విజయవాడ నగరపాలక సంస్థ నందు గల షాపులను లీజుకు కేటాయించునపుడు మరియు లీజులను రెన్యువల్ చేయు సందర్భములో లీజు అద్దెను నిర్ణయించుటకు పాటించవలసిన విధానము గురించి మార్గ దర్శకములు జారీ చేయవలసినదిగాను మరియు సదరు మార్గ దర్శకములు జారీ చేయు లోపుగా G.O.Ms.No.56, MA&UD Department, Dt.05-02- 2011 నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించుటకు అనుమతించవలసినదిగా ఈ కార్యాలయపు లేఖ Rc.N1-117843/2021, dt.21-10-2021 నందు ప్రభుత్వము వారిని కోరడమైనది. కానీ, ప్రభుత్వము వారి నుండి ఏ విధమైన ఉత్తర్వులు అందియుండలేదు.

అందుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి నుండి లీజు అద్దె నిర్ణయించు విషయములో మార్గ దర్శకములు / ఉత్తర్వులు అందువరకు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) ప్రకారము పూర్వము అనుసరించిన విధముగా అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించి లీజు అద్దె అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి లీజులకు కేటాయించుట మరియు లీజు రెన్యువల్ చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(N1-117843/2021 – E.No.909813)

**<u>ఆఫీస్ రిమార్కులు</u>:** G.O.Ms.No.56 MA&UD డిపార్టుమెంటు తేది: 05.02.2011 అమలుపై వివరణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుట జరిగినది. ప్రభుత్వము వారినుండి ఉత్తరువులు రానందున, మరియు గౌరవ కోర్టు వారు మునిసిపల్

కార్పొరేషన్లలో ఈ జి.ఓ. అమలు వర్తించదని ఆదేశించినందువలన, సదరు జి.ఓ. నందలి ఆదేశముల ప్రకారము 25 సంవత్సరములలోపు షాపులకు లీజు రెన్యువల్ కొరకు మరియు 25 సంవత్సరములు దాటిన షాపులకు రీ-టెండర్లు పిలుచుట విషయమై తగు ఉత్తరువుల కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచుట జరిగినది. దానిపై కౌన్సిలు వారు ఆఫీసు రిమార్కులు కోరినారు.

**కౌన్సిల్ సమావేశపు తేది: 18-12-2021 :**

**శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/659- 12వ డివిజన్ లో యున్న ట్రెజరీ ఎంప్లాయీస్ కాలనీ మెయిన్ రోడ్డుకు తూర్పున యున్న రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసియున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా ఎక్కువ లోతులో లేకపోవుట వలన వాహనములు తిరిగినచో మరల పైపులు పాడగును. కావున వీలైనంత త్వరగా రోడ్డు వేయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.12.50 లక్షల ఖర్చుతో అంచనా వేయబడినది, LOA ఇవ్వబడినది. అగ్రిమెంట్ పూర్తి కావలసియున్నది.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

31/662- సి.కె.రెడ్డి రోడ్డు ఏలూరు కాలువ కర్మల భవనం నుంచి బుడమేరు వంతెన వరకు గల ఖాళీ స్థలం ఆకతాయిలకు, బ్లేడ్ బ్యాచ్ లకు అడ్డాగా మారింది. అక్కడ కొన్ని అసాంఘిక సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అందువలన ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి చిన్న సైజు శిల్పారామంగా గాని, పార్కుగా గాని, డివిజన్ లో రోడ్డుని ఆక్రమించుకొని పండ్ల వ్యాపారం చేసే వారికి గాని కేటాయిస్తే నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుంది. వీటిలో ఏదో ఒక పనిని అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: స్థల లభ్యత మరియు టైప్ డిజైన్ టౌన్ ప్లానింగ్ విభాగము వద్ద నుండి పొందవలసియున్నది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

41/672- 52వ డివిజన్ లోని కొండ ప్రాంతంలో ఉప్పరవాగు నందు 1.60 లక్షలు రూపాయలతో కడుతున్నటువంటి వాటర్ ట్యాంక్ పనులు కొద్ది కాలంగా జరుగుట లేదు. కావున వాటిని పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: 455 KL. GLSR Reservoir బూస్టర్ నిర్మాణము పూర్తి అయినది. టెస్టింగ్ ప్రాసెస్ లో వున్నది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

55/686- నగరంలో చెత్తపన్ను వసూలు చేసేటపుడు కొన్నిచోట్ల జరుగుతున్న బలవంతపు వసూళ్ళను ఆపివేయాలని కోరుతూ తీర్మానం చేయవలెను.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రభుత్వ ఆదేశముల ప్రకారము గృహ వినియోగదారుల నుండి, వ్యాపార సంస్థల నుండి యూజర్ చార్జీలు వసూలు చేయుటకు వార్డు హెల్త్ సెక్రటరీలకు, ప్లానింగ్ సెక్రటరీలకు అధికార అనుమతి ఇచ్చుట జరిగినది. మరియు బలవంతముగా యూజర్ చార్జీలు వసూలు చేయకుండుటకు ఆదేశములిచ్చుట జరిగినది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

56/687- వెల్లంకి రామమోహన్ రావు గారి వీధికి సైడ్ డ్రైన్స్ వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. స్థానికులు స్పందన కార్యక్రమంలో కూడా అర్జీ పెట్టుకున్నారు. ఈ సైడ్ డ్రైన్స్ పనులు జాప్యము చేయుటకు కారణము ఏమిటో తెలియటం లేదు. కాంట్రాక్టర్ ని పిలచి వెంటనే మొదలు పెట్టే విధముగా చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కాంట్రాక్టరుకు వెంటనే పని మొదలు పెట్టుటకు నోటీసు యివ్వబడినది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

57/688- విజయవాడ నగరపాలక సంస్థ లోని వ్యాపార సంస్థల నుండి తడి-పొడి చెత్త సేకరించినందుకు చెత్త సేవా పన్ను వసూలు చేయుచున్నారు.

కానీ, నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం ప్రకారం గృహ వినియోగదారుల నుండి మాత్రమే చెత్త సేవా పన్ను వసూలుకు తీర్మానం ఆమోదించబడి ఉన్నది. వ్యాపార సంస్థల నుండి చెత్త సేవా పన్ను వసూలు ప్రతిపాదిత రేట్లు అంశమును కౌన్సిల్ తీర్మానం ఆమోదించబడలేదు. కానీ, వ్యాపార సంస్థల నుండి చెత్త సేవా పన్నులు బలవంతంగా వసూలు చేయుచున్నారు. కావున వ్యాపార సంస్థల నుండి చెత్త సేవా పన్ను వసూలును ఉపసంహరించి తగిన ఆదేశాలు ఇవ్వవలసినదిగా కౌన్సిల్ ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారము CLAP (క్లీన్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమము క్రింద మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారము గృహ వినియోగదారులు మరియు వ్యాపార సంస్థల నుండి యూజర్ చార్జీలు వసూలు చేయబడుచున్నవి. ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నముగా వసూళ్ళు చేయబడుట లేదు.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

62/693- 52వ డివిజన్ లోని కొండ ప్రాంతం మొత్తం పై నుండి వచ్చే కాల్వ లోని నీరు, చెత్త క్రింద ఉన్న వారి ఇళ్ళల్లోకి పోకుండా అక్కడక్కడ ఐరన్ గ్రిల్స్ ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. దీనివలన పై నుండి వచ్చే చెత్త ఈ గ్రిల్స్ దగ్గర నిలిచిపోయి వాటర్ ప్రవహించుటకు ఇబ్బంది లేకుండా వుంటుంది. కాబట్టి డివిజన్ లో మొత్తం కాలువలలో డ్రిల్స్ పెట్టవలసినదిగా కోరుతూ అలాగే విజయవాడలో మరికొన్ని కొండప్రాంతాలు ఉన్నాయి. అక్కడ కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనా తయారు చేయవలసి యున్నది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

92/723- గతంలో జక్కంపూడి కాలనీని నిర్మించి ఇప్పటివరకు కూడా వాటి యొక్క రిపేర్లు మరియు మెయింటెనెన్స్, శానిటేషన్ కూడా మన VMC వర్కర్లచే చేయిస్తున్నాము. కానీ, పంచాయితీ పరిధిలో ఉన్నదని మనము పన్నులు కూడా వేయుట లేదు. కావున, త్వరితగతిన తగు నిర్ణయము తీసుకోవలసినదిగాను పంచాయితీకి హ్యాండ్ ఓవర్ చేయడం గానీ లేదా VMC వారిచే పన్నులు వేయించే విధముగాను అధికారులు నిర్ణయము తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు:**

సదరు తీర్మానము ప్రకారము వి.యం.సి. వారు జక్కంపూడి కాలనీని నందు 209 ప్లాట్లకు ఆస్థి పన్ను విధించియున్నారు. మరియు మొత్తం ప్లాట్లకు సంబంధించిన మరియు జక్కంపూడి కాలనీ వి.యం.సి. పరిధిలోనికి వస్తుందా లేదా అను సమాచారము కొరకు, టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారికి, శానిటేషన్ కు సంబంధించిన సమాచారము కొరకు పబ్లిక్ హెల్త్ సెక్షన్ వారికి మరియు మెయింటెనెన్స్, రిపేర్లు సమాచారము కొరకు ఇంజనీరింగ్ సెక్షన్ వారికి యు.ఓ. నోటు పంపడమైనది. సదరు విభాగముల నుండి సమాచారము అందిన తదుపరి చర్యలు తీసుకొనబడును.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

105/736- 35వ డివిజన్ లో ఉన్నటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట ఉన్నటువంటి వంతెన బాగా పురాతనమై వున్నది. ఇట్టి పరిస్థితిలో ఉన్న వంతెనపై త్రిచక్ర మరియు చతు చతుశ్చక్ర వాహనముల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున ఈ వంతెనను నూతనముగా నిర్మాణము చేయించి ప్రజల విన్నపము మేరకు వారి ప్రయాణ రాకపోకలకు వెసులుబాటు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు:** అంచనా తయారు చేయవలసి యున్నది.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

109/740- నేను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి 64వ డివిజన్ లో 8,500 రేషన్ కార్డులు కలిగి 13,600 ఓటర్లు మరియు తలసరి సంఖ్య 20,000 మంది జనాభా నివసించు మా 64వ డివిజన్ నుండి నిత్యం పచారి సరుకుల నిమిత్తము మరియు ఆధునీకరణ వస్తువల నిమిత్తము సిటీ మధ్యలోకి ఐదారువేల మంది జనాభా వచ్చుచున్నారు. కావున, ఈ పరిస్థితి నా దృష్టికి వచ్చినందున విజయవాడ నగరంలోకి ప్రతి చిన్న వస్తువుకి జనం ఛార్జీలు పెట్టుకొని రాకుండా ఉండేందుకు నూజివీడు రోడ్డు మరియు ఇన్నర్ రింగ్ రోడ్డులో గల కండ్రిక సర్కిల్ నందు ఖాళీగా ఉన్న త్రికోణపు స్థలము అని పిలువబడే VMC ఖాళీ స్థలానికి నలువైపులా రోడ్డు ఉన్నందున మునిసిపల్ కాంప్లెక్స్ షాపులను లీజు, గుడ్ విల్ అమౌంట్ లో నిర్మించటం వలన నగరపాలక సంస్థ వారికి ఆదాయం రావటంతో పాటు, ఇప్పటికే ట్రాఫిక్ తో నిండిపోతున్న విజయవాడ నగరానికి 64వ డివిజన్ ప్రజలు ఆటో ఛార్జీలు పెట్టుకొని ప్రతి చిన్న వస్తువుకీ సిటీ మధ్యలోకి రాకుండా ప్రజాప్రతినిధులుగా సమాజ సేవకులుగా విజయవాడ మహా నగరానికి

కొంత ట్రాఫిక్ నియంత్రించిన వారమౌతామని డివిజన్ కార్పోరేటర్ గా, VMC స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కండ్రిక సర్కిలు నందలి ఖాళీ స్థలము (త్రికోణాకార స్థలము) లే-అవుట్ ఓపెన్ స్పేస్ అయినందువలన, G.O.Ms.No.72 MA.Dt. 20-2-2002 ప్రకారము ఏ విధమైన కట్టడములు అనుమతించుటకు అవకాశము లేదు.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

121/752- 24వ డివిజన్ లో హరిత అంగడి షాపులు 2 ఉన్నవి. కనుక అవి SC వారికి కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కౌన్సిలు తీర్మానము నెం.634 తేది: 18.12.2021 ప్రకారము SC క్యాటగిరీలకు షాపులు కేటాయించుటకు టెండర్లు పిలుచుట జరుగుచున్నది.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

130/761- బెత్లేహెం నగర్ క్వారీ ప్రాంతములో నిరుపయోగాములో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ తొలగించి వాటి స్థానంలో స్థానికుల సౌకర్యార్థము కమ్యూనిటీ హాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: కమ్యూనిటీ హాల్ బెత్లేహెం నగర్ క్వారీ ప్రాంతములో నిర్మాణమునకు అవకాశము లేదు.

131/762- శ్రీలంక కొండ మీదకు దేరంగుల వీధి నుండి మెట్ల మార్గం నిర్మించవలసినదిగా మరియు కొండ మీద క్రాస్ రోడ్లను డ్రైనేజీ, సైడ్ డ్రైన్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: రూ.32.00 లక్షలకు అంచనా తయారు చేయబడినది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

139/770- నగరంలో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టులు, మ్యాన్ హోల్స్, రోడ్లు బాగు చేయాలి అని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: 50వ డివిజన్ కల్వర్టుల రిపేర్ల కు రూ.4.92 లక్షల కు అంచనా మంజూరైనది. పని పురోగతిలో ఉన్నది.

**కౌన్సిల్ సమావేశపు తేది: 19-02-2022** :

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

72/866- పడవుల రేవు సెంటర్ కాలువ ప్రక్కన గల ఖాళీ స్థలం అన్యాక్రాంతం అవుతున్నది. సదరు ప్రాంతములో కర్మల భవనమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ రిమార్కులు**: అంచనా రూ.40.00 లక్షలకు తయారు చేయబడినది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

96/890- భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుచున్న సందర్భముగా 15 ఆగస్టు 2022 న ఆజాద్ కా అమృత్ మహోత్సవం పేరుతో స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించటం జరిగినది. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు జరిగిన ఆందోళనా కార్యక్రమాలలో ముఖ్య పాత్ర వహించిన మన జాతిపిత మహాత్మా గాంధీజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం పడమర దిశలో ఏర్పాటు చేయబడినది. ఆ విగ్రహమును కనకదుర్గా ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సమయంలో తొలగించడం జరిగింది.

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం నెం.143, తేది.30-06-2016 ప్రకారం "విజయవాడ కనకదుర్గా ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన పిదప తొలగించబడిన మహాత్మా గాంధీజీ గారి విగ్రహమును పునః ప్రతిష్టించవలసినదిగా" తీర్మానం చేయబడినది. సదరు తీర్మానమునకు కార్యరూపం కల్పిస్తూ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం పడమర వైపు ఫ్లై-ఓవర్ బ్రిడ్జీ ప్రక్కన గతంలో పాత పోలీస్ క్వార్టర్స్ భవనాలు తొలగించబడిన ప్రదేశము నందు మహాత్మా గాంధీజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహమును పునః ప్రతిష్టించవలెనని కోరుతూ మరియు ఆజాద్ కా అమృత్ మహోత్సవ దినోత్సవమును 15 ఆగష్టు 2022 రోజు విగ్రహావిష్కరణకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు**: ప్రతిపాదిత స్థలము ఇరిగేషన్ డిపార్టుమెంటు వారిది, వారి నుండి పర్మిషన్ వచ్చిన వెంటనే తదుపరి చర్యలు తీసుకొనబడును.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.